శనివారం
26 జనవరి
2019

పేజీలు 12
సంపుటి 1, సంచిక 307

www.vijayakranthinews.com

విజయక్రాంతి

సచిత్ర సకుటుంబ దినపత్రిక

హైదరాబాద్ | PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD, NIZAMABAD, KHAMMAM | VIJAYAKRANTHINEWS | రూ. 3.00



హై నెక్‌తో హైలుక్ 8

3 భారతరత్నాలు





- ప్రణబ్ ముఖర్జీ, నానాజీ దేశ్‌ముఖ్, భూపేన్ హజారికాలకు అత్యున్నత పురస్కారం
- నానాజీ దేశ్‌ముఖ్, భూపేన్‌లకు మరణానంతరం
- వాజ్‌పేయి తరువాత భారతరత్న అందుకున్న రాజనీతిజ్ఞుడు ప్రణబ్ దా

న్యూఢిల్లీ: ఈ సారి దేశ అత్యున్నత పురస్కారం ముగ్గురిని వరించింది. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి భారతరత్న పురస్కారం ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ అత్యున్నత పురస్కారం ప్రకటించింది. అలాగే ఆరెస్సెస్ నేత నానాజీ దేశ్‌ముఖ్, ఈశాన్య భారతానికి చెందిన ప్రముఖ గాయకుడు భూపెన్ హజారికాలకు మరణానంతరం భారతరత్న అవార్డును ప్రకటించింది. ఈ ముగ్గురు పేర్లను భారత రత్న పురస్కారానికి ఎంపికచేస్తూ రాష్ట్రపతి భవన్ నుంచి ప్రకటన విడుదలైంది.

ప్రణబ్ కుమార్ ముఖర్జీ

ప్రణబ్ కుమార్ ముఖర్జీ ఆరు దశాబ్దాల రాజకీయ జీవితంలో భారత జాతీయ కాంగ్రెస్‌లో సీనియర్ నాయకునిగా ఉన్నారు. కేంద్రప్రభుత్వంలో అనేక మంత్రిత్వ పదవులను నిర్వహించారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా 2009 నుండి 2012 వరకు తన సేవలనందించారు. 2012 నుండి 2017 వరకు 13వ రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వర్తించారు. పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయ వర్గాల్లో ప్రణబ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. మేధావిగా, సంక్షోభ పరిష్కర్తగా ఆయనకెవరూ సాటి రారని రాజకీయ పక్షాలు అంటూంటాయి.

జీవిత విశేషాలు

ప్రణబ్ ముఖర్జీ 1935 డిసెంబరు 11న పశ్చిమ బెంగాల్ లోని బిర్భుమ్ జిల్లా మిరాఠీ గ్రామంలో బెంగాలీ కులీన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తల్లి రాజ్యలక్ష్మీ ముఖర్జీ కాగా తండ్రి కమద కింకర ముఖర్జీ . కలకత్తా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న సూరి (బిర్భుమ్) లోని సూరి విద్యాసాగర్ కళాశాలలో ప్రణబ్ విద్య నభ్యసించారు. ఆ తర్వాత రాజనీతి శాస్త్రం, చరిత్రలో ఎంఏ చేశారు. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎల్.ఎల్.బి డిగ్రీని పొందారు. చదువు పూర్తయ్యాక ప్రణబ్ ముఖర్జీ తొలుత చిన్నపాటి ఉద్యోగాలు చేశారు. 1963 లో కోల్‌కతాలో తపాలా, టెలిగ్రాఫ్ కార్యాలయంలో అప్పర్ డివిజనల్ క్లర్క్ (యు. డి. సి) ఉద్యోగంలో చేరారు. తరువాత విద్యానగర్ కళాశాలలో రాజనీతి శాస్త్రం బోధించే అధ్యాపకునిగా విధులను నిర్వర్తించారు. రాజకీయాలలోనికి రాక ముందు దేషెర్ దక్ పత్రికకు జర్నలిస్టుగా వ్యవహరించారు. ప్రణబ్ ముఖర్జీ 1957 జూలై 13 న సువ్రా ముఖర్జీని వివాహమాడాడు. వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె. సువ్రా 2015 ఆగస్టు 18న తన 74వ యేట గుండెపోటుతో మరణించారు.

(తరువాయి 4లో)

పద్మ అవార్డుల వివరాలు 4

గణతంత్రానికి సర్వం సిద్ధం

- గౌరవ అతిథిగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా
- కన్నుల పండువగా జరగనున్న మార్చ్‌పాస్ట్, విన్యాసాలు
- ప్రత్యేక ఆకర్షణగా దేశంలోని వివిధ ప్రాంతాల గిరిజన అతిథులు



ఢిల్లీ: దేశ రాజధాని 70వ గణతంత్ర దినోత్సవానికి సిద్ధమవుతోంది. ప్రతీ ఏడాది లాగానే ఈసారి కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని న్యూ ఢిల్లీలోని రాజ్‌పథ్‌లో రాష్ట్రపతి సమక్షంలో జరగనున్నాయి. మరి 70వ రిపబ్లిక్ డే వేడుకల్లో ఈసారి హైలైట్స్ ఏమేం ఉంటాయి? అతిథులెవరు? ఆ వివరాలన్నీ తెలుసుకోండి.

రాష్ట్రపతి ప్రసంగం

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు ఇది రెండో గణతంత్ర దినోత్సవ వేడుకలు. భారత సైన్యంలోని వివిధ దళాలు మార్చ్ పాస్ట్ నిర్వహించనున్నాయి. భారత సాయుధ దళాలకు కమాండర్‌ఇన్‌చీఫ్ అయిన రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరిస్తారు.

విశిష్ట అతిథిగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా

దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్

(తరువాయి 4లో)

మహా పూర్ణాహుతితో

యాగం సమాప్తం




- కన్నుల పండువగా సాగిన ఐదురోజుల క్రతువులు
- మహారుద్ర సహిత సహస్ర చండీయాగానికి విచ్చేసిన ఋత్వికులు

విజయక్రాంతి, హైదరాబాద్: ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, వానలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలన్న మహాసంకల్పంతో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్రావు చేపట్టిన మహారుద్ర సహిత సహస్ర చండీయాగం మహాపూర్ణాహుతితో విజయవంతంగా ముగిసింది. చివరి రోజు శుక్రవారం నాడు (ఐదవ రోజు) ఇప్పటివరకు చేసిన పారాయణాలు, జపాలకు తద్దశాంశ హోమ తర్పణాలను నిర్వహించారు. ప్రధాన కలశం అధిష్ఠాన దేవత మంటపం వద్ద శారదా కల్పవృక్షం అనుసరించి అమ్మవారికి షోడశోపచార పూజ నిర్వహించారు. అనంతరం చతుష్షష్టి యోగినీ బలి, మంగళ నీరాజన సేవ నిర్వహించారు. తదుపరి అగ్నిమథనం ద్వారా అగ్నిప్రతిష్ఠ చేసి పది కుండాల వద్ద ఇదే అగ్నితో హోమం ఆరంభించారు. పది యజ్ఞ కుండాలలో ఒక్కో యజ్ఞకుండం వద్ద ఆచార్య బ్రహ్మతో కలిపి పదకొండు మంది వేద పండితులు పాయసం, తెల్లనువ్వులు, నెయ్యితో కలిపిన‘ ద్రవ్యాన్ని ఆహుతులిస్తూ హోమాన్ని నిర్వహించారు. అనంతరం అష్టదిక్పాలక బలి, ప్రాయశ్చిత్త హోమాలను నిర్వహించారు. 700 సప్తశతి (చండీ) శ్లోకాల స్వాహాకారాలకు పాయసం, తెల్లనువ్వులు, నెయ్యితో కలిపిన ద్రవ్యాన్ని యజ్ఞభగవానుడికి హవిస్సుగా సమర్పించారు. మహాపూర్ణాహుతిలో భాగంగా చండీయాగ మంటపంలోని అన్ని యజ్ఞకుండాల అగ్నిని ప్రధాన యజ్ఞ కుండంలోకి తీసుకువచ్చి మహాపూర్ణాహుతిని ఆరంభించారు. యజ్ఞ ఆచార్యుడు మంగళ ద్రవ్యాలైన పసుపు, కుంకుమ, ఖర్జూర, వక్కలు, లవంగాలు, జాజికాయ, జాపత్రి, జీడిపప్పు, పటికబెల్లం, బాదం, పచ్చకర్పూరం, గంధకచూరాలు, పూలు, పండ్లు, తమలపాకులు, పట్టుచీర, మారేడుకాయలు తదితరాలను పూర్ణాహుతిలో భాగంగా యజ్ఞభగవానుడికి సమర్పించారు. (తరువాత వసోర్ధార) అంటే నెయ్యిని ధారగా పూర్ణాహుతి అనంతరం యజ్ఞభగవానుడికి సమర్పించే పక్రియ సాగింది. ఇదేవిధంగా మహారుద్ర, రాజశ్యామల, బగళాముఖి, చతుర్వేద, నవగ్రహ యాగ మంటపాల్లో కూడా షోడశోపచార పూజలు చేసి, హోమాల అనంతరం పూర్ణాహుతిని నిర్వహించారు. సువాసిని పూజ, మహదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం నిర్వహించారు.

పాయస ద్రవ్య విశేషాలు : యాగంలో చివరి రోజు శుక్రవారం నాడు చండీమాత యాగశాలలో అగ్నిస్థాపన చేసి (మిగిలిన నాలుగు రోజులు కేవలం పారాయణం, జపం మాత్రమే చేశారు) హోమాన్ని నిర్వహించారు.

(తరువాయి 4లో)

దిమాక్ ఖరాబ్



పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు

తుది అటవీ అనుమతులు మంజూరు

- ప్రాజెక్టు పురోగతికి తోడ్పాటు
- మూడేళ్లల్లో పంటలకు సాగునీరు
- హర్షం వ్యక్తం చేసిన సీఎం
- కేంద్రమంత్రి హర్షవర్ధన్‌కు కేసీఆర్ ధన్యవాదాలు

విజయక్రాంతి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహబూబ్ నగర్– రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ తుది అటవీ అనుమతులను మంజూరు చేసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో 12.3 లక్షల ఎకరాలకు సాగు నీరు, వెయ్యి కి పైగా గ్రామాలకు తాగు నీరు అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పురోగతికి ముందడుగు పడింది. ఈ మేరకు రాష్ట్ర పర్యావరణ అటవీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీకి కేంద్ర అటవీ శాఖ డిప్యూటీ (తరువాయి 4లో)





సూక్తి సుధ

ఆయన ఎల్లప్పుడూ సత్యాన్ని మాట్లాడే మంచివాడు, జ్ఞానవంతుడు, ధర్మ కర్మల మీద ఆలోచిస్తాడు, ఇతరులను సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తాడు

-స్వామి దయానంద సరస్వతి

అసాధారణ పరిశోధకుడు ముంజాలుడు

వేద విజ్ఞానం

భాగం-85

కర్నాటక మొదటి బిందువు 90 భాగాల దూరంలో (3రాశులు) ఉంటుంది. దీనికి వ్యతిరేకంగా రెండవ బిందువు మకర ప్రారంభబిందువు వద్ద ఉంటుంది. వాటి పాతము విలువ అత్యధికంగా ఉంటుంది. ఆ విలువ 24 డిగ్రీలు ఉంటుంది.

"ఆయన బిందువులకు చలనం ఉంది. అవి కల్పంలో 199669 భగణాలు చేస్తాయి."

ఈ శ్లోకములు ఆర్యాచ్ఛందంలో ఉన్నాయి. ఈ శ్లోకాలు కల్పంలో అయన బిందువుల భగణాల సంఖ్యను పేర్కొన్నాయి. అయితే, ఇవి ఏ విధంగానూ కరణ గ్రంథంలో ఉండవలసిన అవసరము లేదు. గణక తరంగిణి గ్రంథకర్త ఈ శ్లోకములు అను ష్టుప్ ఛందస్సులో సంకలనం చేయబడిన లఘుమానస ప్రతిలో లేవని పేర్కొన్నాడు. లఘుమానసం ప్రారంభంలో ఈ క్రింద వాక్యములు ఉన్నాయి.

"సూర్యుని వలె ప్రకాశించగలిగిన బ్రాహ్మణులలో ఉత్తమమైన భరద్వాజుడు, సంకలనం చేస్తున్న ఈ లఘుమానసం ఖచ్చితమైన ఫలితాలను ఇస్తుంది."

ఇపుడు ఈ దిగువ తెలియచేయబోయే వివరాలు గణకతరంగిణిని అనుసరించి చెప్పబడినవి. గణకతరంగిణి లఘుమానస కాలం గురించి వివరిస్తూ శక. 854 అని కొన్ని చోట్ల, శక.584 అని ఉంది. ఇందులో శక.584 అనేది ఖచ్చితంగా తప్పు. "(శకేష్వబ్ధ (శర్–ఇ షు–ఇభ) (854) అని రెండు మూడు చోట్ల తెలియచేయడంతో శక.854 సరియైనదిగా భావించాలి.)

దీన్నిబట్టి ముంజాలుడు మానసకరణమనే ఇంకొక గ్రంథాన్ని సంకలనం చేసినట్లు తెలుస్తోంది. అయితే బెరూని ప్రకారం బృహన్మానసమును కూర్చింది మనువు. "లఘుమానసం పూర్వంన తర్వాత "లఘులఘుమానసం" అనే మరో గ్రంథాన్ని సంకలనం చేశాడా?" అనేది తెలియుట లేదు.

లఘుమానసంలో శక.854 చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం మధ్యాహ్నమునకు గ్రహస్థితులు గణనచేయబడ్డాయి. వీటిని అహర్గణ ఆధారంగా సాధించారు. ఈ గ్రంథంలో 8 అధ్యాయములు ఉన్నాయి. వాటిలో ఈ క్రింది అంశములు తెలిపాయి. మధ్యగ్రహములు, స్పష్టగ్రహములు, తిథి, త్రిప్రశ్నాధికారం, గ్రహయోగములు, సూర్యగ్రహణం, చంద్రగ్రహణం, చంద్ర శృంగోన్నతి మొదలైనవి. పైన ఉదహరించిన శ్లోకం ప్రకారం ముంజాలుడు భరద్వాజ గోత్రజ్ఞుడైన బ్రాహ్మణుడని తెలుస్తోంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయం – ముంజాలునికి పూర్వం ఆయనబిందువుకు గమనం ఉందని పేర్కొన్న పురుషకృత (మానవకృత) గ్రంథాలేమి లేవు. ముంగిలులో అయనగతి తెలియచేశారు. చంద్ర సృష్టిక్కి ప్రత్యేకమైన బీజ సంస్కారము చేయాలని ముంజాలుడు పేర్కొన్నాడు. ఈ విషయం ఇంక ఏ ఇతర గ్రంథములలోను కనిపించదు. దీన్నిబట్టి ముంజాలుడు తెలుస్తోంది.

వారణాసిలోని ప్రభుత్వ గ్రంథాలయములో లఘుమానసం అసంపూర్ణమైన ప్రతి ఉంది. అందులో సమాధానములతో కూడిన ఉదాహరణలు వివరించబడ్డాయి. ఈ ఉదాహరణలలో శక. 1494 గ్రహించబడింది. కాని, క్రమకములు శక.1400కు సూచించబడ్డాయి. దేశాంతర లగ్న భేదముల కారణంగాను మరియు మిగిలిన కారణముల మూలంగాను చేయవలసిన సంస్కారములను కాంపిల్యనగర ఆధారంగా చెప్పబడినవి. సుధాకరుని అభిప్రాయం ప్రకారం, దీని వ్యాఖ్యాన కర్త ఆర్యభటీయానికి వ్యాఖ్యానం చేసిన పరమేశ్వరుడని తెలుస్తోంది. ఈ అభిప్రాయానికి ఆధారం – "లఘు – బృహన్మానసములకు వ్యాఖ్యానం రాయబడింది" అని ఆర్యభటీయంలో ఒక వచనం లభిస్తోంది. కాని పరమేశ్వరుడు మలబారు ప్రాంతానికి చెందినవాడు, అని ఈ రచయిత (దీక్షిత్) భావించడం మూలంగా ఈ అభిప్రాయం సరియైనదేనా? అని అనుమానించవలసి వస్తోంది. ఎందుకంటే పై ఉదాహరణం బట్టి లఘుమానసకరణం శక.1500 వరకు కొన్ని ప్రాంతాలలో వాడుకలో ఉండేదని తెలుస్తోంది.

-డా|| రేమెళ్ల అవధానులు

ఆదర్శ పురుషుల లక్షణాలేవి?



చాణక్యం

శ్లో॥ స్వర్గ స్థితానా మిహ జీవలోకే చత్వారి చిహ్నాని వసన్తి దేహే।
దాన ప్రసంగో మధురా చ వాణీ దేవార్చనం బ్రాహ్మణ తర్పణంచ॥

ఈ ప్రపంచంలో సుఖంగా ఉన్నవారి శరీరమందు నాలుగు చిహ్నాలు (గుర్తులు) ఉన్నాయి. దానస్వభావం, మధుర భాషణం, పండితుల సత్కారం, దేవదివ్యాంసులు బ్రాహ్మణిప్రియులైన వారిని తృప్తి పరచుట అనే అంశాలు ఉన్నాయని ప్రఖ్యాత నీతి శాస్త్రజ్ఞుడు, అపర రాజనీతి కోవిదుడు ఆయిన చాణక్యుల వారు పేర్కొంటున్నారు. ఇంకా ఆయన చెప్పిన వివరణల ప్రకారం ఆదర్శ గృహస్థాశ్రమంలో ఉన్న ఆదర్శ గృహస్థుని జీవితంలో నాలుగు విషయాలున్నాయి. 1. వారు దానశీలురై ఉండాలి. వారు వందలకొలది చేతులతో సంపాదించి వేలకొలది చేతులతో దానం చేస్తుంటారు. 2. వారు మధురంగా మాట్లాడుతుంటారు. వారు మాట్లాడినప్పుడు వారి నోటి నుండి పూలురాలుతున్నట్లుండును. వారి నాలుక చివర హృదయము నందు తేనె ఉన్నట్లు ఉండును. 3. వారు దేవతలను అనగా తల్లిదండ్రులను, అతిథిని, ఆచార్యుని సాదరంగా సత్కరించి సంతుష్టులను చేస్తారు. వేదవిద్యాంసులను, బ్రాహ్మజ్ఞానం కల పండితులకు భోజనం, వస్త్రాదులతో తృప్తి పరుస్తారు. ఇంకా కింది శ్లోకంలో ఇలా తెలియచేస్తున్నారు.

శ్లో॥ అత్యన్తకోపః కటుకా చ వాణీ దరిద్రతా చ స్వజనేషు వైరమ్।
నీచ ప్రసంగః కులహీనా సేవా చిహ్నాని దేహే నారకస్థితానమ్॥

ఏ స్థితి పురుషలలో పైన చెప్పిన చిహ్నాలు ఉండవో వారు పతి తులై చెడిపోయిన గృహస్థాశ్రమంలో నుండి దుఃఖమనుభవిస్తున్నారని తెలుసుకోవాలి. సుఖంగా ఉన్న ఆదర్శ గృహస్థుల్లో ఎలాంటి చిహ్నాలు ఉంటాయో తెలుపుతున్నారు. వారు దానదర్మాలు చేసే వారై ఉంటారని, అంటే వారు సంపాదనలోనూ మిన్నగా ఉండి ఆ సంపాదనను దానం చేసేవారుగా ఉంటారని తెలుపుతున్నారు. ఇంకా వారు ఆవతలి వారితో ఏమాత్రం నొప్పి కలుగకుండా ఆంటే మనసు బాధించకుండాను, మాట్లాడుతున్నప్పుడు నోటి నుండి పూలు రాలుతున్నట్లు సున్నితంగా మాట్లాడుతారని, ఇంకా ఆ మాటలు తేనెలూరేటట్లుగా ఉంటాయని చాణక్యుల వారు తెలియచేస్తున్నారు. అలాగే వేదవిద్యాంసులను, బ్రాహ్మజ్ఞానం కల పండితులను భోజనం, వస్త్రాదులతో తృప్తి పరుస్తుంటారని, దేవతలు అంటే తల్లిదండ్రులను, అతిథులను సంతుష్టిపరచే వారుగా ఉంటారని ఆ నాలుగు రకాల చిహ్నాల విషయాలను తెలియచేస్తున్నారు.

- యామిజాల సుబ్రహ్మణ్యం



ధర్మ సందేహాలకు సమాధానాలు

శ్రీవిష్ణు, లలితా స్తోత్రాల విశిష్టత ఏమిటి? పారాయణ చేయడం వల్ల కలిగే ఫలితాలు ఏలా ఉంటాయి?

'వశిన్యాదిభ్యో వాగ్దేవతాభ్యో ఋషిభ్యోనమః
శ్రీ లలితా మహాత్రిపుర సుందరి దేవతాయైనమః'

విష్ణు సహస్రనామస్తోత్రం:– భారతయుద్ధం జరిగిన తర్వాత శ్రీకృష్ణునితో కలిసి అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యుని దగ్గరకు ధర్మరాజు వెళతాడు. భారత యుద్ధానికి దుర్యోధనుడెంత కారణమో, తానూ అంతే కారణమని, 'రాజ్యాంతే నరకం ధ్రువమ్' – రాజ్యపాలన చేసిన వాళ్లు ఎంతటి వాళ్లకైనా నరకం తప్పదన్న శాస్త్రవచనం, ధర్మజుని మనసులో మెదిలి, తాను ఆ సిద్ధాంతం నుండి తప్పించుకోవాలని, ధర్మతత్త్వాన్ని భీష్ముని ద్వారా తెలుసుకోవాలని తాతనాశ్రయిస్తాడు. మానవుడు ధరించడానికి గీతాశాస్త్రం, సహస్రనామం రెండే మార్గాలని బోధించాడు భీష్ముడు. ఈ మహా సంగ్రామము పాప పంకిలం నుండి తప్పించుకోవాలని భావించిన ధర్మరాజుకు భీష్యుడు ఎన్నో విషయాలను చెప్పాడు. అందులో 'విష్ణు సహస్రనామం' కూడా ఒకటి. ఇది ఆనుశాసనిక పర్వంలో పేర్కొన్నారు. భగవద్గీత, విష్ణు సహస్రనామం రెండూ భారతంలోని చివరి పర్వంలో చెప్పలేదు. దుర్యోధనుడు తొమ్మిదవ పర్వంలో మరణిస్తే, ఇంకా తొమ్మిది పర్వాలు మిగిలి ఉండటంలో గొప్ప అంతరార్థం ఉంది. కేవలం దుర్యోధనుని మరణంతో భారతం ముగిసిపోలేదు. యుద్ధం తర్వాత మానవుడు తరించడానికి చెప్పిన గొప్ప విషయాల్లో శ్రీవిష్ణుసహస్రనామం ఒకటి. బీజాక్షరాలతో కూడిన ఈ సహస్త్రనామం విశేష ఫలితాలివ్వడం సాధకులనెందరినో అడిగి తెలుసుకోవచ్చు.

లలితా సహస్రనామ స్తోత్రం:– అగస్త్యహయగ్రీవ సంవాదరూపంలో బ్రహ్మాండపురాణంలో లలితా సహస్రనామాలు పేర్కొన్నారు. దేవీతత్త్వం ఇందులో చక్కగా వర్ణించారు.

డా|| పి. భాస్కర యోగి



పితృదేవతలు ఆహారం స్వీకరించడం ఏమిటి?

దేహధారులకు ఆయా దేహానికి సంబంధించిన ఆకలిదప్పులు తప్పవు. ఇప్పుడు మనం ఉన్నది మాంసశరీరం. ఈ శరీరాన్ని విడిచిన తరువాత వారికి యాతనాశరీరం ఇవ్వబడుతుంది. దేవతలకు దివ్య శరీరం. ఒకొక్కరికి ఒకొక్క రీతిలో శరీరనిర్మాణం జరుగుతుంది. శరీరం ఉన్నవారికి యాతనలు తప్పవు. దేవతలు కూడా మనం ఇక్కడ చేసిన యజ్ఞ యాగాదులు హవిస్సులను గ్రహించి మనకు ఇక్కడ కావలసిన వరాలను ఇస్తున్నారు. ఈ విషయం భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినది ప్రామాణికం. ఇక్కడ శరీరం వదిలిన 13 రోజులలో యాతనాశరీరం తయారవుతుంది. వారికి ఆ యాతనాశరీరం సంపూర్ణంగా తయారయే విధంగా మనం 11 రోజులూ క్రతువులతో సంబంధించిన కాలంలో వారికి ఆ శరీరమిస్తున్నాం కలుగ చేస్తాం. ఇటీవలగా అంటే మనకు పుట్టబోయే బిడ్డ కోసం మనం డాక్టర్ వద్దకు వెళ్లి అరక, ఇతర పోషక పదార్థాలు కలిసిన మందులు తీసుకుంటూ, వారికి ఆరోగ్యంగా ఉండేట్టు ఇంజక్షన్లు తల్లి తీసుకున్నట్టు, శరీరం విడిచిన జీవునికి ఆ సంవత్సర యాత్రా సుఖంగా ఉండే టందుకు వారికి పటుత్వం ఉండేటందుకు ఈ ఉపకర్మలు చేస్తాము. అంతేకాక నెలనెలా మాసికాలు, 180 రోజులకు ఊనషణ్మాసికాలు, ఇతరత్రా వ్యవహారాలు వారికి ఆ శరీరం యందు సుఖం కలుగ చెయ్యడంకోసమే. ఏమి? అవి చేయకపోతే వారికి శరీరాలు రావా? అంటే వస్తాయి, ఏ జాగ్రత్తలూ తీసుకోని తల్లులకు కూడా పిల్లలు పుట్టినట్టు. కానీ తెలిసిన విధానంలో వారికి తగుపోషణ తీసుకుంటే ఏవిధంగా ఆరోగ్యవంతమైన శిశువు పుడతాడో, అదే రకంగా శాస్త్రం చెప్పిన



కర్మలు చేస్తే వారికి అంత సౌకర్యవంతమైన శరీరం అందుతుంది. దేవతలకు అగ్నిపూర్వకంగా హవిస్సులు స్వాహాకారంతో అర్పించగా హవ్యవాహనుడు అయిన అగ్నిభట్టారకుడు వారికి ఆ హవిస్సులను అందచేస్తున్నాడు. ఇదే విధంగా స్వధా కారంతో అర్పించిన పిండాలను యాతనాశరీరంలో ఉన్న పితృదేవతలకు వారికి అందచేస్తున్నాడు. అంతేకాక మనం నల్లనువ్వులతో కలిపి అర్పించిన అన్నపిండాలను పశుపక్ష్య జలచరాల రూపంలో, నువ్వులతో వదిలిన తర్పణాలను సూక్ష్మ రూపంలోనూ, బ్రాహ్మణులకు పెట్టిన భోజనాన్ని వసురుద్ర ఆదిత్య రూపంలో అతని ద్వారా గ్రహిస్తున్నారు. కాబట్టి పితృదేవతలు మనం ఇచ్చిన భక్ష్యభోజ్యాలను, పిండాలను, తర్పణాలను తగువిధంగా వారికి తగ్గరీతిలో గ్రహిస్తున్నారు, గ్రహించి మనల్ని అనుగ్రహిస్తున్నారు. ఇక్కడ పితృదేవతలు అంటే కేవలం శరీరం వదిలిన తల్లిదండ్రులు మాత్రమే కాదు, వసు, రుద్ర ఆదిత్య రూపంలో ఉన్న గణాలు, మనం వీరిద్వారా ఆ పితృగణాలను సంతృప్తిపరుస్తున్నాము.

మరి ఆయా పితృదేవతలకు చేసే క్రతువులలో ఎలా ఉండాలి యజమాని, ఆ గృహిణి అంటే శాస్త్రం ఎన్నో కట్టుబాట్లు చెప్పింది. కొంతమంది ఏమి మేము పంజాబీ డ్రస్సులు వేసుకుంటే వారు రారా? అన్న వితండ వాదం చేస్తుంటారు. వారికి సమాధానం కొన్నింటికి కొన్ని మర్యాదలు ఉంటాయి. ఇప్పుడు అదే చెఫ్‌గా ఉండమనండి, ఒక యాప్రాన్ (apron) వేసుకుని నెత్తిన ఒక టోపీ పెట్టుకుని తయారవుతారు, లేదా ఒకడిని ఇంటర్వ్యూకి వెళ్ళమంటే సూటు, బూటు వేసుకుని టై కట్టుకుని హుందాగా వెళ్తారు, ఏమి ఇవి లేకుండా వెళ్ళలేరా? అంటే అది సబబవ్వాదు. ఏ పని చేసేటప్పుడు ఆ విధంగా ఉండాలి. ఇక్కడ ఎంతో శ్రద్ధతో చేసే శ్రాద్ధానికి శాస్త్రం మడి బట్టను కచ్చపోసి కట్టుకోమంది. నువ్వు చేసే శ్రద్ధను గమనిస్తారు పెద్దలు. శ్రాద్ధాలలో నీ శ్రద్ధయే ప్రధాన పెట్టుబడి, మిగిలినవి అన్నీ శాస్త్రం చెప్పినట్టు చెయ్యడమే. నీ శ్రద్ధకు మురిసి నీ పితృదేవతలు మిగిలిన దేవతలతో పోట్లాడి ఆయినా సరే నీకు జరగవలసిన మంచిని జరిపిస్తారు. నీ పితృదేవతలు నీకు అతిదగ్గరగా ఉన్న దేవతలు, ఇతర దేవతలకన్నా నీమీద అనురాగం మరింతగా ఉన్నవారు. శాస్త్రం ముందు పితృదేవతలను చెప్పి అటుపై దేవతార్చన చెబుతుంది, అంటే వారి ప్రాముఖ్యత ఏమిటో గ్రహించండి. అటువంటి వారికి మనం చేసే క్రతువులలో మరెంత శ్రద్ధ కనబర్చాలో తెలుసుకోండి.

– బాలుశర్మ పన్నాల, వేదపండితులు

ఏది బండి?

ఇక్కడికి వచ్చిన మన పిల్లలు స్వర్ణ, విద్య, ఆది అన్నామల కోవెల, దుర్గాంబకోవెల మొదలైనవి చూడాలంటే మొన్న ఉదయం భగవాన్ సెలవు పొంది బయలుదేరాము. ఎండా కాలం, పది పన్నెండేండ్ల పిల్లలు, నడవలేరని బండి మాట్లా డాను. బండి చూచేసరికి ఆ ఈడువాళ్లూ, ఇంకా చిన్నవాళ్లూ కొంతమంది బయలుదేరారు. గిరికి ప్రదక్షిణంగా పయనమై, అన్నీ చూపి, మధ్యాహ్నం పదకొండున్నరకు తిరిగి వచ్చాం. మూడింటికి హాలుకు వచ్చి మేము నమస్కరించుటే తడవుగా "ఎన్ని గంటలకు వచ్చారు?" అని భగవాన్ నన్ను అడిగారు. పదకొండున్నర అయిందంటే, "వీరంతా నడవగలిగారా?" అన్నారు భగవాన్, బండీ ఎక్కి వెళ్లామని విన్నవించాను.

భగవాన్ పరిహాసంతో "ఓహో, సరిసరి బండినెక్కి పోతిరా? పుణ్యమెవరికి? బండికా, యెద్దుకా? వీరికా?" అన్నారు. బదులు చెప్పలేక మౌనం వహించాను. ప్రక్కనున్న వారిని చూచి భగవాన్ "ఈ శరీరమే ఒక బండి. దీనికింకొక బండి. ఆ బండిని లాగుటకొక యెద్దు. ఈ విధంగా జరిగిన పనికి మేము చేశామంటారు. అన్నీ ఇదేవిధంగా ఉంటాయి. మద్రాసు నుంచి రైలులో వస్తారు. మేం వచ్చామంటారు. ఇట్లాగే శరీరమున్నూ, తనకి శరీరమొక బండిగదా. దీన్ని ఆశ్రయించిన కాలు నడుస్తుంది. నేను నడిచాను, నేను వచ్చాను, అని చెబుతారు. తానెక్కడికి పోయేది? అవన్నీ తనయందారోపించుకోటమే తప్ప, తానేదీ చేయడు" అని చెప్పి, "వీరంతా కొంత దూరమైనా నడిచారా లేదా?" అని ప్రశ్నించారు. గౌతామాశ్రమం దాకా భజనచేస్తూ నడిచారుగాని ఆ వెనుక ఎండ తీవ్రత వల్ల నడవలేకపోయారని విన్నవించాను. "పోనీ, అంతవరకైనా నడిచారు గదా?" ఆ ప్రసంగం విరమించారు భగవాన్.

విద్య చిలిపి పిల్లగదూ? వచ్చింది మొదలు భగవానులను గురించి ఎన్నో ప్రశ్నలడుగుతున్నది. భగవాన్ తాతయ్య ఎక్కడికీ రారా? ఎందువల్ల? అనే ప్రశ్నలకు ఏం చెప్పినా సమాధానపడక 24వ తేదీ ఉదయం ఎక్కడికీ ఎందుకురారని శ్రీవారినే అడిగింది. చిన్నపిల్లల మాటలంటే వారికి అమిత ప్రీతిగదా! సాదరంగా దాన్ని చూచి "ఏమమ్మా, నన్ను మీ ఊరు తీసుకుపోతావా? అదేగదా నీ అభిప్రాయం. బాగుందిగాని నేను కదిలితే వీరంతా వస్తారు సరిగదా త్రోవలో ఎందరో పిలుస్తారు. వెళ్ళకపోతే ఊరుకుంటారా? పట్టుకపోతారు. అక్కడి నుండి ఇంకా కొంతమంది బయలుదేరుతారు. వీళ్ళందరినీ తీసుకుపోగలవా? వీరేగాదు. నేను కదిలితే అరుణాచలానికి అరుణాచలమే బయలుదేరుతుంది. ఎట్లా తీసుకుపోగలవు? నన్ను చూడు, ఈ జైలులో పెట్టారు. ఒకవేళ నీవు తీసుకపోయినా, మళ్ళీ త్రోవలోనే పట్టుకువచ్చి ఎవరో ఏదో జైలులో పడేస్తారు. ఏం చేసే దమ్మ, ఎట్లా రాను చెప్పు? వీళ్లందరూ నన్ను వదులుతారా? ఏం? ఏమంటావు" అన్నారు భగవాన్. విద్య జవాబు చెప్పలేకపోయింది. అప్పటి నుంచీ "ఈ బిడ్డ నన్ను తమ ఊరు రమ్మని పిలుస్తున్న"దని అందరితో చెప్పేవారు భగవాన్. నిన్న పిల్లలిద్దరు ఊరికి వెడతారని విని తొమ్మిది ముప్పావుకు భగవాన్ బయటికి వెడుతూ వాకిలిపక్కనే నిలుచున్న విద్యను చూచి, చెయ్యి పట్టుకొని "ఏమమ్మా, నన్ను కూడా తీసుకుపోతావా? గట్టిగా కట్టి బండిలో వేసి తీసుకొనిపో" అన్నారు. వెళ్ళేముందు శ్రీవారి ఫొటోలు తీసుకొని వెళ్ళి చూపింది విద్య. ఫొటోలు చూడగానే "ఓహో, నన్ను తీసుకుపోతన్నావే? బాగా కట్టి పడెయ్యమ్మా బండిలో" అన్నారు భగవాన్. అందరూ ఆనందపరవశులైనవ్వారు. "భగవాన్ తాతయ్యను తీసుకుపోతున్నానులే" అంటూ ఒకటే గంతులు విద్య.

ఎవరు? ఎక్కడికి వెళ్లేది? జైలేది? కొండలే కదిలితే వానిని ఆపేదెట్లా? అన్నీ సమస్యలే!

– సూరి నాగమ్మ (రమణాశ్రమ లేఖలు)

ప్రాణవాయు స్వరూపిణి

హృదయం శరీర పరమైంది కాదు, ఆత్మపరమైంది. పరమాత్మ స్వరూపాన్ని ఆవిష్కరించే ప్రయత్నం హృదయం చేస్తుంది. హృదయేశ్వరీ మంత్రరూపంలోనూ, శబ్ద రూపంలోనూ, ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారానూ విహరిస్తూ ఉంటుంది. హృదయంలో ఎడతెగని ధారవలె పరమేశ్వరిని స్మరించే రూపమే సర్వ స్వతంత్రంగా విహరించే ప్రాణవాయు స్వరూపిణి.

హృదయంలో ఇద్దరు శివశక్తులు రాజహంసల రూపంలో ఉంటారు. ఈ హంసద్వయం వల్లనే అష్టాదశ విద్యలు ఉద్భవించాయి. హృదయాన్ని సూర్యునికి ప్రతీకగానూ చెబుతారు.

హృదయానికి సుఖదుఃఖాలు, పాపపుణ్యాలు అంటకుండా జాగ్రత్త పడాలి. సహృదయులైన వారితో భేదభావం లేకుండా సఖ్యంగా ఉండాలి. హృదయానికి ఉన్న గొప్ప గుణాలు రెండు. 1. కరుణ 2. క్షమ. హృదయం పరమాత్మతో సంధించుకునే ప్రయత్నంలో భాగంగానే అనేక పరిస్థితులు, సంఘటనలు ఎదురౌతాయి. వాటిలోంచి అశాశ్వతమైన వాటిని విడిచిపెట్టి, శాశ్వతమైన వాటిని పట్టుకోవాలి. ఈ క్రమంలో గురువు బాధ్యత కొంత, మన సాధన మరింత ఎక్కువ. హృదయం అదృశ్యంగా ఉన్నది. కంటితో చూడలేని స్వరూపం, ప్రాపంచిక విషయాలకు కనిపించకపోయినా అనుభూతి పొందగలం. దీనినే 'హృదయానుభూతి' అంటారు.

యోగశాస్త్రం ప్రకారం జీవాత్మను పరమాత్మతో అనుసంధానించడమే యోగం. మనస్సును అదుపుచేస్తూ ఇంద్రియాలను అంతర్ముఖం చేయాలి. మనస్సును ఏకాగ్రతతో నిశ్చలం చేయగలిగితే గాని ఇది వీలుకాదు. జపంలో కూర్చున్నప్పుడు అనేక విషయాలు కళ్ళముందు తిరుగుతాయి. అంటే, మన మనస్సు పరిపరి విధాల ఆలోచిస్తుందన్నమాట. అప్పుడు ముందుగా మనస్సును నిరోధించి లక్ష్యాన్ని ఏకాగ్రతతో పెంపొందించాలి.



ఇంతటి లక్ష్యశుద్ధితో చేసిన జపం త్వరగా సిద్ధిస్తుంది. మనసా వాచా కర్మణ చేసే అర్చనకు ఫలితం ఎక్కువ. ఇటువంటి అర్చనకు రాకినీ దేవత, లాకినీ దేవత, కాకిని దేవత, గుప్తయోగిని, సంప్రదాయ యోగిని, నిగర్భయోగిని, రహస్యయోగిని, అతి రహస్యయోగిని, పరాపర రహస్య యోగినిల అనుగ్రహం కావాలి. వీరంతా శ్రీదేవితో సమానమైన శౌర్యం, పరాక్రమం, పాండిత్యం, చతురతకలవారు. ఈ యోగినుల గణాలు ముందుగా మనలను అనుగ్రహిస్తేగాని హృదయంలో పరమేశ్వరి ఆవాహన సాధ్యం కాదు. హృదయం దోషరహితంగా ఉండాలంటే ఆహార నియమ నిష్టలు చాలా ముఖ్యమైనవి. రాజస ఆహారం వల్ల మనో చాంచల్యం కలుగుతుంది. తామస ఆహారం వల్ల నిద్ర ఎక్కువ అవుతుంది. విజ్ఞుడైనవాడు సాత్విక శాఖాహారాన్ని తీసుకోవాలి. మనం తినే ఆహారం హృదయంపైన, దాని ప్రభావం ప్రవృత్తి పైన పడుతుంది.

హృదయంలోని భావనలను మనం కంటితో చూడలేం. చెవులతో వినలేం. ఆత్మను ఇంద్రియాల ద్వారా తెలుసుకోలేం. 'ఆత్మ

త్రిగుణాత్మక స్వరూపిణి

ఉన్నది, హృదయమున్నది' అని మాత్రం అర్థం అవుతున్నది. సకల శాస్త్రాల పరమార్థ స్వరూపమే 'హృదయం'. హృదయానికి అంతఃకరణలతో చేసే పూజంటేనే అమ్మవారికి ఇష్టం. బాహ్యంగా ఎదుటివారి ముఖస్తుతిగా చేసే ఏ పూజా ఆమెకు ఇష్టంకాదు, మనకు ఇష్టమయే పద్ధతిలో చేయడం ద్వారా సర్వ స్వతంత్రురాలైన పరమేశ్వరి మన హృదయంలో స్థిరంగా ఆసీనురాలవుతుంది. ప్రపంచంలోని అతి ఉన్నతస్థానం హృదయానికే ఉంది. అది అత్యంత పవిత్రమైంది కూడా. కనుకనే పరమపవిత్రమైన పరమేశ్వరిని హృదయపీఠం మీద కూర్చో పెట్టాలని ప్రయత్నిస్తాం. హృదయం కనబడదు కాబట్టి హృదయంలో స్థిరపడిన పరమాత్మ కూడా కనపడదు. ఆ పరమాత్మ స్వరూపాన్ని హృదయంలో అనుభూతిస్తూ గడపడమే మన జీవిత పరమావధి!



- సి. విజయలక్ష్మి రాజా

పురాణ క్విజ్

తెలిసినవేంటో తేల్చుకోండి!
తెలియనివన్నీ తెలుసుకోండి..

1. పరశురాముని తల్లిదండ్రులు?
2. దుర్యోధనుని శపించిన మహర్షి?
3. హయగ్రీవుని ఉచ్ఛ్వాస, నిశ్వాసల వల్ల పుట్టినవి?
4. బలరాముని తల్లిదండ్రులు?
5. ఏ రాజును విశ్వామిత్రుడు బొందితో స్వర్గానికి పంపడానికి ప్రయత్నించాడు?
6. కిమ్మీరుని సంహరించినవాడు?
7. ఆయుర్వేదానికి మూల పురుషుడు?
8. కూష్మాండాదేవిగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారు?
9. త్రితత్వాత్మిక దేవి ఎవరు?
10. లలితాదేవికి చేసే ఉపచారాలు ఎన్ని?

సమాధానాలు

1. రేణుక, జమదగ్ని
2. మైత్రేయి మహర్షి
3. వేదాలు
4. రోహిణి, వసుదేవుడు
5. త్రిశంకుడు
6. భీమసేనుడు
7. ధన్వంతరి
8. కామాక్షీదేవి
9. లలితాదేవి
10. 64 కళలు

కార్యకర్తలకు కాంగ్రెస్ గుర్తింపు

విజయక్రాంతి, సిద్దిపేట: కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్‌లో గుర్తింపు వుంటుంది అని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరసు ప్రభాకర్ వర్మ అన్నారు. రాష్ట్ర ఎన్‌స్‌యూఐ కోఆర్డినేటర్‌గా సిద్దిపేటకు చెందిన దాసరి రాజు నియామకం అయ్యారు. శుక్రవారం సిద్దిపేటలోని పార్టీ కార్యాలయంలో దాసరి రాజుకు ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ వర్మ మాట్లాడుతూ విద్యర్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వ్యక్తి అయిన దాసరి రాజుకు పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. ఎన్ఎస్‌యుఐ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన దాసరి రాజు మాట్లాడుతూ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించిన బల్మూర్ వెంకట్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా పూర్తి చేస్తానని తెలిపారు.

బాధిత కుటుంబానికి

శ్రీధర్‌బాబు పరామర్శ

విజయక్రాంతి, పెద్దపల్లి: సుల్తానాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన న్యాతరి హనుమమ్మ(90) అనే రిటైర్డు గ్రామపంచాయతీ ఉద్యోగి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరమార్శించారు. హనుమమ్మ కుమారులు న్యాతరి అంజయ్య, ప్రేమ్‌దాస్, జయరాజ్, జర్నలిస్టు న్యాతరి శ్రీనివాస్, రవీందర్, ప్రభాకర్, కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. హనుమమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు కూకట్ల గోపి, రాజయ్య, అనంద్, తదితరులున్నారు.

కలెక్టర్ ఆదేశించినా

తీరు మారదా?



- జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్య వైఖరి
- గగ్గోలు పెడుతున్న బాధితులు

విజయక్రాంతి, జోగుళాంబ గద్వాల: ప్రతి ఒక్కరూ వారి వారి దేవుళ్లకు పూజలు చేస్తుంటారు. కానీ అన్ని కులాలు, మతాల వారు చేతులెత్తి వేడుకునేది ఒక్క వైద్యుడిని మాత్రమే. అలాంటి వైద్యవృత్తికి కొందరు వైద్యులు కళంకంగా మారారు. వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఉన్న ఏకైక ఆసుపత్రి గద్వాలలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి. రోగులు ఇక్కడికి వైద్యం కోసం రావాలంటేనే భయ పడుతున్న పరిస్థితి నెలకొంది. ఆసుపత్రిలో పనిచేస్తున్న రోగులు సామాన్య ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రికి ఓపీకి వచ్చే రోగులను సైతం వారి సమస్యలు చెప్పుకోనివ్వకుండా వారికి కనీస మర్యాద ఇవ్వకుండా వారిని లైన్‌లో నిల్చోబెట్టి మందులు రాస్తున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు వారికి వచ్చిన జబ్బును సైతం చెప్పుకోలేక అరకొర మందులు తీసుకుంటూ వెళ్తున్నారు. దీంతో సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం సన్నగిల్లుతోంది. గత వారం రోజుల క్రితం ఆసుపత్రిలో ప్రసవానికి చేరిన గర్భిణీకి చివరి నిమిషంలో కర్నూలుకు తీసుకెళ్లాలని సూచించడంతో రోగి తరపు బంధులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగడంతో గద్వాల ఎమ్మెల్యే ఆసుపత్రికి చేరుకొని రోగి తరపు బంధువులకు నచ్చజెప్పడంతో ఆమెకు ఇక్కడే వైద్యసేవలు అందించారు. ఆసుపత్రి వైద్యులను నిలదీస్తే బాధితులపైకి ఎదురుదాడికి దిగిన సంఘటనలు సైతం లేకపోలేదు. ప్రభుత్వం నుంచి వేతనాలు తీసుకునే వైద్యులు ఆసుపత్రిలో తూతూ మంత్రంగా వైద్యసేవలందిస్తూ ప్రైవేటు క్లినిక్‌లను నిర్వహించుకుంటున్నారు. దీంతో వారి వ్యాపారం బాగానే సాగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన రోగులకు సైతం తమ ప్రైవేటు క్లినిక్‌లలో వైద్య సేవలందిస్తున్నారనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇటీవల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో సైతం వైద్యుల పనితీరు, ఆసుపత్రి పరిసరాల అపరిశుభ్రత, పారిశుధ్య కార్మికుల పనితీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులతో పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ సైతం 25మంది పారిశుధ్య సిబ్బందిని నియమించామని చెప్పినా కలెక్టర్ ముందు 11మందిని మాత్రమే హాజరుపర్చారు. దీంతో ఆయన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. ఆసుపత్రి కాంట్రాక్టర్, ఆసుపత్రి వైద్యులు కుమ్మక్కై పారిశుధ్య నిర్వహణ సరిగ్గా చేయడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయినా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులలో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

కరీంనగర్‌లో 27న తానా సమావేశం



విజయక్రాంతి, కరీంనగర్: సమాజానికి ఉత్తమశ్రేణి వైద్యాన్నందించ చడమే లక్ష్యంగా కృషి చేస్తున్న తానా (తెలంగాణ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ సమావేశాన్ని ఆదివారం (27వ తేదీ)న నిర్వహించతలపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా కరీంనగర్ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, తెలంగాణ ఆసుపత్రుల బోర్డు చైర్మన్ రవీందర్‌రావు పాల్గొననున్నట్లు తానా ఆధ్వర్యంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి వైద్యులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సమాజానికి మెరుగైనటువంటి అందించాలనే ఉద్దేశ్యంతో పలు నిర్ణయాలు తీసుకోనున్నట్లు, అంశాలపై చర్చించను న్నట్లు వెల్లడించారు.

ఓటు బలమైన ఆయుధం



విజయక్రాంతి, పెద్దపల్లి: ప్రజాస్వామ్యంలో ఓటు చాలా బలమైన ఆయుధం అని జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రపంచ దేశాల్లోనే భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఓక్కోసారి వార్డు నుండి మొదలుకొని పార్లమెంటు వరకు ఎన్నికల ద్వారా దేశాన్ని పాలించే దేశం భారతదేశం కీర్తి గడించిందని అన్నారు. ఇలాంటి ఎన్నికల్లో ఓటర్లు తమకు ఉన్న ఓటు హక్కును మంచి పాలన కోసం పారదర్శకంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జనవరి 1, 2019 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఫిబ్రవరి 4లోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో అత్యధికంగా సీ–విజల్ యాప్‌ను వినియోగించుకోవడం జరిగిందని అన్నారు. ముగ్గుల పోటిలను నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. జేసీ వనజాదేవి, డీపీ ఆర్వో వీరయ్య, ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, జిల్లా అధికారులు చంద్రప్రకాశ్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్‌లో: ఓటు హక్కును కల్గిన ప్రతి పౌరుడు ఎన్నికల్లో ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం ఓటరు నమోదు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హత కల్గిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుకై తమ పేర్లను దరఖాస్తు చేసుకొని ఓటు హక్కు పొందాలని సూచించారు. భారత పౌరునికి ఓటు హక్కు ఒక వజ్రాయుధం అని కాబట్టి ఖచ్చితంగా ఎన్నికల్లో పౌరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాజన్న సిరిసిల్లలో.. జిల్లాలోని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయం నుంచి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ఓటుహక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకునే బాధ్యత యువతపై ఎక్కువగా ఉందని అన్నారు. జనాభాలో అధిక భాగం కలిగిన యువత తలుచుకుంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు వినియోగించుకుంటారని ప్రజలు ఆశించే ప్రజా ప్రభుత్వాలను ఎన్నుకోవచ్చన్నారు. ప్రలోభలాకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలం చేకూర్చాలన్నారు.ఓటు హక్కు అనేది నిరంతర ప్రక్రియ కాబట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు విదిగా ఓటును నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి రాహుల్ హెగ్డే, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ శర్మ, డిఆర్వో ఖీమ్యా నాయక్, ఆర్డీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు



విజయక్రాంతి, రామగుండం: గోదావరిఖనిలోని సింగరేణి ఇల్లందు క్లబ్‌లో అధికారుల కుటుంబీకులు శుక్రవారం ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు పలువురిని ఆకట్టుకుంది. కుటుంబాల్లోని మహిళలు కలిసికట్టుగా ఈ బొమ్మల కొలువును ఏర్పాటు చేయగా, ఈ తరహా కార్యక్రమాలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ బొమ్మల కొలువులో అమర్చిన బొమ్మలు పలువురిని ఆకర్షించాయి. అలాగే మహిళలు రంగవల్లులను ఏర్పాటు చేశారు. చిన్నపెద్ద తేడా లేకుండా మహిళలందరు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శకుంతల విజయపాల్ రెడ్డి, సుచిత్రవిజయబాబు, వసంతసూర్యనారాయణ, శోభావీరారెడ్డి, జిమామ హబీబ్ హుస్సేన్, పద్మానారాయణ, సబితమనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ ర్యాలీ ప్రారంభం

విజయక్రాంతి, జోగుళాంబ గద్వాల: జాతీయ ఓటరు దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిరంజన్ జెండా ఊపి ఓటరు దినోత్సవ ర్యాలీని ప్రారంభించారు. కృష్ణవేణి చౌక్ నుంచి కొత్తబస్టాండ్, పాతబస్టాండ్‌ల మీదుగా ర్యాలీ సాగింది.

ప్రశాంతంగా ముగిసిన రెండో విడత పోలింగ్

విజయక్రాంతి, సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నాలుగు మండలాలైన ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో 84 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా 16 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో 68 స్థానాలకు రెండవ విడతలో ఎన్నికలు జరిగాయి. 68 సర్పంచ్ స్థానాలకు 372 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు.744 వార్డులకు 236 వార్డు మెంబర్లు ఏకగ్రీవం అయ్యారు. మిగిలిన 508 వార్డులకు ఎన్నికలు జరిగాయి.1653 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. 638 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎల్లారెడ్డిపేట మండలంలో 27375 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 81.15శాతంగా పోలింగ్ నమోదు అయ్యింది.వీర్నపల్లి మండలంలో 3613 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవగా 81.69 శాతం ఓటింగ్ పోల్ అయ్యింది.ముస్తాబాద్ మండలంలో 27715 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా 83.96శాతం పోలింగ్ నమోదైంది.గంభీరావుపేట మండలంలో 26878 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 81.65శాతంగా పోలింగ్ నమోదు అయ్యింది.

పెద్దపల్లిలో 89.28 శాతం పోలింగ్:



పెద్దపల్లి నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రెండోవిడతగా నియోజకవర్గంలోని పెద్దపల్లి, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో ఎన్నికలు జరిగాయి.

మూడు మండలాల్లోని 76 సర్పంచ్ పదవులకు, 718 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. పెద్దపల్లి మండలంలో 38,036 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మండలంలో అత్యధికంగా 90 శాతం పోలింగ్ జరిగింది. ఓదెల మండలంలో 26,658 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో తక్కువగా 87.86 శాతం ఓట్లు పోలు అయ్యాయి. కాల్వశ్రీరాంపూర్ మండలంలో 25,529 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా,



మండలంలో మొత్తం 89.74 శాతం పోలింగు జరిగింది. నియోజకవర్గంలో మొత్తంగా 89.28 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. చెదురు ముదురు సంఘటనలు మినహా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు.

నాగర్ కర్నూల్‌లో 90.17 శాతం: జిల్లాలో శుక్రవారం నిర్వహించిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి. జిల్లాలోని ఆరు మండలాలలోని 120 గ్రామ పంచాయియతీలకు నిర్వహించిన ఎన్నికల్లో 1,42,703 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 1,28,680 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకై తీసుకున్న చర్యల వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఆయన తెలిపారు.

కల్వకుర్తి కంట్రోల్ పాయింట్ నుంచి పరిశీలన: జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పి సాయి శేఖర్ కల్వకుర్తి కంట్రోల్ పాయింట్ నుండి జిల్లాలోని ఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకై, కౌటింగ్ దృశ్యాల పైనా దృష్టి సారించారు. స్వయంగా జిల్లా ఎస్‌పీ సమస్యాత్మక ప్రదేశాలను సంధర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

200 మంది సిబ్బందిపై చర్యలు

మొదటి, రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన సుమారు 200 మంది సిబ్బందిపై చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. మొదటి విడతలో 20 మంది అధికారులను సస్పెండ్ చేసినప్పటికినీ రెండవ విడత ఎన్నికల్లో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం దారుణమని మండిపడ్డారు.

సంగారెడ్డి ప్రశాంతం: పోలింగ్ ప్రక్రియ ముగిసి, ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు సూచించారు. రెండ వ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని నారాయణఖేడ్, సిర్గాపూర్ మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో విధు లు నిర్వహిస్తున్న పలువురు సిబ్బందితో వారికి కల్పించిన వసతి ఏర్పాట్లపై కలెక్టర్ ఆరాతీశారు. ఇదిలా ఉండగా ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు సంగారెడ్డి జిల్లాలో 190 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనుండగా అందులో 52 గ్రామపంచాయతీలకు ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నికలను నిర్వహించుకున్నారు. మిగతా 138 గ్రామ పంచాయ తీలకు ఎన్నికలు నిర్వహించారు. అదే విధంగా మెదక్ జిల్లాలో 170 గ్రామపంచాయతీలకు రెండవ విడత పంచాయితీ ఎన్నికలు జరుగనుండగా అందులో 40 గ్రామపంచాయతీలకు ఏకగ్రీవ ఎన్నికలు పూర్తయ్యాయి. మిగతా 130 పంచాయతీలకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట జిల్లాలో 191 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనుండగా అందులో 19 గ్రామపంచాయతీలకు ఏకగ్రీవం గా ఎన్నికలు జరుగగా మిగతా 172 పంచాయతీలకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలను ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులంతా సవాల్‌గా తీసుకొని ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు బందో బస్తు ఏర్పాట్లతో పాటు సమస్యాత్మకమైన గ్రామాలలో ఎన్నికలు సజావుగా, సాఫీగా జరిగేందుకు అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజలను చైతన్య పర్చడంతో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

అభివృద్ధి పనుల్లో కదలిక!

రామగుండంలో రూ.40 కోట్ల పనులకు భూమి పూజ

విజయక్రాంతి, రామగుండం: రామగుండం నగరపాలక సంస్థలో ఎట్టకేలకు అభివృద్ధి పనులకు కదలిక ఏర్పడింది. టీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధికి గాను ప్రతి యేడాది రూ.100 కోట్లు మంజూరీ చేయగా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు మూడేళ్ల కాలంలో రూ.300 కోట్లు కేటాయింపు జరిగింది. అయితే ఈ అభివృద్ధి పనుల నిధుల వినియోగంలో అధికార పార్టీలోని రెండు వర్గాల మధ్య నెలకొన్న విభేదాలు రచ్చకెక్కాయి. ఈ విభేదాల నేపథ్యంలో ఈ అభివృద్ధి నిధుల వినియోగానికి సంబంధించిన ప్రతిపాదనల పనులకు ఆటంకం ఏర్పడింది. ఈ పరంపరలో విశ్వాస, అవిశ్వాస కలహాలు నెలకొన్నాయి. దీనితో స్థానికంగా ముఖ్యంగా కొన్ని డివిజన్ల ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ఈ అభివృద్ధి పనుల అమలు ప్రశ్నార్థకంగా మారింది. అనుమానాస్పదంగా అభివృద్ధి రూపుదిద్దుకుంది. చివరకు రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రతిపాదిక రాజకీయ పరిస్థితులన్నీ స్థానికంగా తలకిందులయ్యాయి. రామగుండం సిట్టింగ్ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఓడిపోగా, స్వతంత్ర అభ్యర్థి కోరుకంటి చందర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. సత్యనారాయణ వర్గంలోని ప్రజాప్రతినిధులు మేయర్, డిప్యూటీ మేయర్‌గా అధికారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనుల్లో గందరగోళం నెలకొంది. ఎక్కడి పనులక్కడ అర్ధంతరంగా ఆగిపోయాయి. ఈ నిధుల ప్రతిపాదనలోని పనులు రూపం దాల్చాయి. కాగా, తాజాగా శుక్రవారం ఉన్నట్టుండి రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో సుమారు 30 డివిజన్లలో రూ.40కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజలు హుటాహుటిగా నిర్వహించారు. గోదావరిఖని, రామగుండం, జనగామ, ఎన్టీపీసీ–జ్యోతినగర్, యైటింక్లయిన్‌కాలనీల్లో ఈ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ జాలి రాజమణి, కమిషనర్ బి.శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు భూమి పూజలను పలు చోట్ల నిర్వహించారు. దీనితో ఈ అభివృద్ధి పనుల్లో కదలిక ఏర్పడటంతో పలువురు ప్రజాప్రతినిధుల్లో ఆనందోత్సవం వెల్లివిరిసింది.అయితే ఈ అభివృద్ధి పనులు భూమి పూజకే పరిమితకాకుండా యుద్ధప్రాతిపదికన ఈ ప్రాంతంలో అస్తవ్యస్తంగా వున్న రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని స్థానిక ప్రజానికం కోరుతోంది.



ఆడపిల్లకు అండగా ఉందాం

విజయక్రాంతి, అంబర్‌పేట్: బాలికలకు విద్యను మించిన ఆయుధం లేదని, ప్రతి ఆడపిల్ల పూర్తిస్థాయిలో చదువుపై దృష్టి పెట్టి జీవితంలో ఎదగాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిగిడాల సైదులు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (నిఫ్ట్) ఆధ్వర్యంలో విద్యార్థినీలు బర్కత్‌పుర చౌరస్తాలో ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం, ఆడపిల్ల దేశానికి గర్వకారణం.. అంటూ ప్లెకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సైదులు మాట్లాడుతూ బాలిక ఎదిగే క్రమంలో తల్లిదండ్రులు, గురువు, సమాజం అండగా ఉండాలన్నారు. వారికి ఇష్టమైన రంగాలను ఎంచుకునే స్వేచ్ఛ నిచ్చి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిఫ్ట్ డైరెక్టర్స్ కన్నెబోయిన రాము, యు.గీత, లెక్చరర్స్ స్వప్న, హిమబిందు, భిందుమాదురి తదితరులు పాల్గొన్నారు.



మోదీ.. అత్యంత నమ్మకమైన ప్రధాని

- నేషనల్ ట్రస్ట్ సర్వేలో వెల్లడి
- మోదీ వైపు 52.8 శాతం మొగ్గు
- రాహుల్‌కు 26.8 శాతం మద్దతు

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోటాపోటీగా సర్వేలు వెలువడుతున్నాయి. మోదీ అత్యంత నమ్మకమైన ప్రధాని అని నేషనల్ ట్రస్ట్ సర్వేలో వెల్లడైంది. ప్రధానిగా మోదీ వైపు 52.8 శాతం మంది మొగ్గుచూపారు. ఇక కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై 26.8 శాతం నమ్మకం వ్యక్తం చేశారు. దీంతో వచ్చే ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో ఎన్డీయే మరోసారి అధికారం చేపట్టవచ్చని తెలుస్తోంది. ఈ నేషనల్ ట్రస్ట్ సర్వేను ఫస్ట్‌పోస్ట్, ఐపీఎస్ఓఎస్ సంయుక్తంగా నిర్వహించాయి. దేశ వ్యాప్తంగా 60 శాతం పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 285 జిల్లాలు, 291 పట్టణ, 690 గ్రామీణ ప్రాంతాల్లో 34,470 మందిని సర్వే చేశారు. ప్రధాని మోదీ పని తీరు ఎలా ఉంది, తదుపరి ప్రధానిగా ఎవరు ఉండాలని కోరుకుంటున్నారు, సామర్థ్యం పరంగా ఏ నేతను బలంగా నమ్ముతారు, ఏ పార్టీ కీలక నిర్ణయాలు తీసుకుంటుందని భావిస్తున్నారు, ఏ కూటమికి ఓటు వేస్తారు, ఎలాంటి వ్యవస్థలను నమ్ముతారు, 2019 ఎన్నికల ఫలితాలను ఏఏ అంశాలు ప్రభావితం చేసే అవకాశముంది వంటి ప్రశ్నలను సంధించి సమాధానాలు రాబట్టారు. ఉత్తర భారతావనిలో బీజేపీ కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినా ఆ పార్టీకి ఇంకా గట్టి మద్దతు ఉందని ఈ సర్వే ద్వారా స్పష్టమైంది. మొత్తంగా ఈ సర్వేలో 58 శాతం మంది ఎన్డీయే వైపు మొగ్గు చూపగా 48 శాతం మంది యూపీఏ కూటమికి మద్దతు పలికారు.

గణతంత్రానికి సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి) రమఫోసా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా హాజరౌతారు. శుక్రవారమే ఆయన రెండు రోజుల పర్యటన ప్రారంభమైంది. రమఫోసాతో పాటు మొదటి మహిళ డాక్టర్ త్సెపో మోట్సెపి, తొమ్మిది మంది మంత్రులు, సీనియర్ అధికారులతో ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం, 50 మంది వ్యాపారవేత్తలు వేడుకల్లో పాల్గొంటారు. నెల్సన్ మండేలా తర్వాత రిపబ్లిక్ డేకు ముఖ్య అతిథిగా వస్తున్న రెండో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రమఫోసా. భారతదేశంలో ఆయన తొలి పర్యటన కూడా ఇదే. దేశంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన 58 మంది గిరిజన అతిథులు కూడా ఈ వేడుకల్లో పాల్గొంటారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, గిరిజన వ్యవహారాల మంత్రితో సమావేశమౌతారు. దేశ రాజధానిలో సైట్ సీయింగ్ టూర్లు కూడా ఉంటాయి.

గంటన్నర పాటు గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఇండియా గేట్ దగ్గర అమర జవాన్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుష్పగుచ్ఛాలు సమర్పించిన తర్వాత వేడుకలు ప్రారంభమౌతాయి. న్యూ ఢిల్లీలోని రాజ్పథ్లో రాష్ట్రపతి సమక్షంలో 70వ రిపబ్లిక్ డే వేడుకలు 90 నిమిషాల పాటు జరుగుతాయని కేంద్ర హోం శాఖ వెల్లడించింది. రిపబ్లిక్ డే పరేడ్లో రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, అస్సాం రైఫిల్స్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఢిల్లీ పోలీస్ బ్యాండ్ ప్రదర్శన, స్కూలు విద్యార్థుల ప్రదర్శనలు ఉంటాయి. పరేడ్ కమాండర్ ఎదుట నాలుగు హెలికాప్టర్లు విన్యాసాలు చేస్తాయి. ఒక హెలికాప్టర్ జాతీయ జెండాతో ముందు వెళ్తే, మిగతా మూడు హెలికాప్టర్లు సర్వీస్ ఫ్లాగ్స్‌తో అనుసరిస్తాయి. మరో ఎయిర్‌క్రాఫ్ట్‌లు పువ్వులు చల్లుకుంటా వెళ్తాయి.

అయోధ్య వివాదంపై కొత్త ధర్మాసనం

- చీఫ్ జస్టిస్ సహా ఐదుగురు న్యాయమూర్తులు
- బెంచ్‌లో మైనారిటీ జడ్జి అబ్దుల్ నజీర్

ఢిల్లీ: అయోధ్య రామజన్మభూమి వివాదంపై విచారణకు నూతన ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. ఈ రాజ్యాంగ ధర్మాసనంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ డీ వై చంద్రచూడ్, జస్టిస్ ఎస్ ఏ బాబ్డే, జస్టిస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ అశోక్ భూషణ్ ఉంటారని ప్రకటించింది. ఈ నెల 29న ఈ ధర్మాసనం విచారణ జరుపుతుంది. ఆ రోజు విచారణ ఏ విధంగా జరగాలో నిర్ణయిస్తారని తెలుస్తోంది. ఈ వివాదానికి సంబంధించిన పత్రాలు ఉర్దూ, పారశీ వంటి భాషలలో ఉండటంతో, వాటిని అనువదించవలసి ఉందని కూడా చెప్తున్నారు. కొన్ని ముస్లిం సంఘాల డిమాండ్ మేరకు ఈ ధర్మాసనంలో ముస్లిం న్యాయమూర్తిని నియమించారు. ఆయన గతంలో కూడా ఈ కేసుపై విచారణ జరిపిన ధర్మాసనంలో ఉన్నారు.



ఈబీసీ రిజర్వేషన్లపై స్టేకు సుప్రీం కోర్టు నిరాకరణ

- మూడు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని కేంద్రానికి ఆదేశం

న్యూఢిల్లీ: అగ్రవర్ణాల్లో పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. శుక్రవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి నేతృత్వంలోని ధర్మాసనం వీటిపై విచారణ జరిపింది. ఈబీసీ రిజర్వేషన్ల చట్టంపై స్టేకు నిరాకరించింది. అయితే దీనిపై మూడు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అగ్రవర్ణాల పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఈనెల 8, 9 తేదీల్లో పార్లమెంట్ ఆమోదించిన బిల్లుపై రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ సంతకం చేయడంతో ఇది చట్ట రూపం దాల్చిన సంగతి తెలిసిందే. అయితే దీన్ని సవాల్ చేస్తూ యూత్ ఫర్ ఈక్వాలిటీ అనే సంస్థతో పాటు వ్యాపారవేత్త తెహసిన్ పూనావాలా మరో ఇద్దరు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల కోసం వెనుకబాటుతనాన్ని కేవలం ఆర్థిక ప్రాతిపదికనే పరిగణనలోకి తీసుకోలేమని చెబుతూ ఈ బిల్లును కొట్టివేయాల్సిందిగా పిటిషనర్లు న్యాయస్థానాన్ని కోరారు. జనరల్ కేటగిరిలో అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించడం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కల్పించిన 50 శాతం రిజర్వేషన్లను మించిపోయిందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు, ఈబీసీ రిజర్వేషన్ల చట్టంపై స్టేకు నిరాకరించింది. అయితే ఈ చట్టంపై మూడు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

మూడు భారతరత్నాలు



(మొదటిపేజీ తరువాయి) భార్య మరణంతో ప్రణబ్ ఎంతో కుంగిపోయారు.

రాజకీయ జీవితం

ప్రణబ్ ది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. ఆయన తండ్రి కమద కింకర ముఖర్జీ భారత స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీల సభ్యుడిగా వ్యవహరించారు. 1952 నుండి 1964 వరకు పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ లో భారత జాతీయ కాంగ్రెస్ సభ్యునిగా, ఏఐసీసీ సభ్యునిగా ఉన్నారు. దీంతో ప్రణబ్‌కు చిన్ననాటి నుంచే రాజకీయాలు ఒంటబట్టాయి. 1969 లో మిడ్నాపూర్ ఉప ఎన్నికకు సంబంధించిన రాజకీయ ప్రచారంలో భాగంగా స్వతంత్ర అభ్యర్థి వి. కె. కృష్ణ మేననక్‌కు ప్రచార బాధ్యతలు చేపట్టడం ద్వారా ఆయన రాజకీయ జీవితం ప్రారంభమయింది. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ప్రణబ్ ప్రతిభను గుర్తించి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించారు. దీంతో 1969లో తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనంతరం 1975, 1981, 1993, 1999 లలో కూడా రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1973లో తొలిసారిగా ఇందిరా గాంధీ కేబినెట్ లో పరిశ్రమల అభివృద్ధి శాఖకు కేంద్ర ఉప మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా ప్రణబ్ రాజకీయ జీవితం వేగంగా ఎదిగింది. 1975–77 లలో దేశంలో అత్యవసర పరిస్థితి వచ్చినపుడు కూడా కేబినెట్ లో క్రియాశీలకంగా ఉన్న ఆయన అనంతర కాలంలో దీనిపై ఆరోపణలు కూడా ఎదుర్కొన్నారు. 1977 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోగా కొత్తగా ఏర్పడిన జనతా ప్రభుత్వం ముఖర్జీపై నేరారోపణ చేస్తూ షా కమిషన్ ను నియమించింది. అయితే 1979లో ఆ కమిషనే తన 'అధికార పరిధిని అతిక్రమించిందని' ఆరోపణలు ఎదుర్కొంది. దీంతో తనపై వచ్చిన ఆరోపణల నుంచి ముఖర్జీ సురక్షితంగా బయటపడ్డారు. 1978 జనవరి 27 న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యునిగా ఉన్నారు. అదే సంవత్సరం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఎ. ఐ. సి. సి) సెంట్రల్ పార్లమెంటరీ బోర్డులో సభ్యునిగా చేరారు. 1978 లో ఎ.ఐ.సి.సి, కాంగ్రెస్ లలో కోశాధికారిగా పనిచేసారు. 1979లో రాజ్యసభలో కాంగ్రెస్ డిప్యూటీ నాయకునిగా ఉన్న ఆయన 1980లో సభా నాయకుడిగా ఎన్నికయ్యారు. 1984, 1996, 1998 సార్వత్రిక ఎన్నికలలో ఎ. ఐ. సి. సి ప్రచార కమిటీకి చైర్మన్ గా వ్యవహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1982– 84 వరకు ఆర్థిక మంత్రిగా కీలక పాత్ర పోషించారు. దేశ ఆర్థికవ్యవస్థను మెరుగుపర్చడంలో మంచి గుర్తింపు పొందారు. భారత దేశానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ.ఎం.ఎఫ్) మొదటి ఋణం చివరి వాయిదా సొమ్ము రావడానికి ఇది ఎంతో దోహదపడింది. దీంతో ప్రణబ్ ముఖర్జీ అగ్ర శ్రేణి క్యాబినెట్ మంత్రిగా పరిగణింపబడ్డారు. ప్రధాన మంత్రి లేని సమయంలో కేబినెట్ సమావేశాలకు అధ్యక్షత వహించే స్థాయికి ఎదిగారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నరుగా మన్మోహన్ సింగ్‌ను నియమించింది కూడా ప్రణబ్ ముఖర్జీనే కావడం విశేషం. 1997 లో ముఖర్జీ 'అత్యుత్తమ పార్లమెంటేరియన్'గా గుర్తింపు పొందారు.

కాంగ్రెస్‌కు దూరం.. ఆపై సొంత పార్టీ విలీనం

గాంధీ కుటుంబ విధేయునిగా పేరు పొందిన ప్రణబ్ ముఖర్జీ ఇందిరా గాంధీ హత్య తరువాత కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. రాజకీయాల్లో ఆయనకు ఎక్కువ అనుభవం ఉన్నప్పటికీ రాజీవ్ గాంధీ పార్టీపై పట్టు సాధించారు. దీంతో క్యాబినెట్లో ప్రణబ్ తన స్థానాన్ని కోల్పోయారు. పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని నిర్వహించడానికి వెళ్లిన ఆయన తనను తాను ఇందిరాగాంధీ వారసుడిగా భావించారు. దీంతో పార్టీ లోని రాజీవ్ గాంధీ వ్యతిరేకులతో జట్టు కట్టినందున పార్టీ నుండి ప్రణబ్ బహిష్కృతుడయ్యారు. దీంతో 1986లో పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రీయ సమాజవాదీ కాంగ్రెస్ (ఆర్. ఎస్. సి) ప్రణబ్ ముఖర్జీ స్థాపించారు. 1987 ఎన్నికలలో ఆ పార్టీ తన సత్తా చాటింది. మూడు సంవత్సరాల తరువాత రాజీవ్ గాంధీతో జరిపిన చర్చల్లో ఒక ఒప్పందం కుదిరింది. దీంతో ఆర్.ఎస్.సి పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసారు. 1991లో రాజీవ్ గాంధీ హత్య తరువాత ప్రణబ్ రాజకీయ జీవితం మరో మలుపు తిరిగింది. నాటి ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు ఆయనను ప్లానింగ్ కమిషన్ కు డిప్యూటీ చైర్మన్‌గా నియమించారు. ఆ తరువాత పి. వి. కేబినెట్ లో 1995 నుండి 1996 వరకు విదేశీ వ్యవహారాల శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1998–99 లో ఎ.ఐ.సి.సికి జనరల్ సెక్రటరీగా ఉన్నారు. ముఖర్జీ 2004లో లోక్‌సభ నాయకునిగా ఉన్నాడు. పశ్చిమ బెంగాల్ లోని జంగిపూర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచి 2009 వరకు పార్లమెంటు సభ్యునిగా కొనసాగారు.

సోనియా రాజకీయ ప్రవేశానికి ప్రధాన పాత్ర

సోనియా గాంధీ రాజకీయాల్లో చేరడానికి అయిష్టంగా అంగీకరించిన తరువాత, ముఖర్జీ ఆమె సలహాదారులలో ఒకరిగా మారారు. ఇందిరాగాంధీ ఏయే సమస్యను ఎలా పరిష్కరించేవారో, ఏ సంక్షోభంలో ఎలా వ్యవహరించేవారో ప్రణబే సోనియాకు చెప్పేవారు. అలా సోనియాకు మొట్టమొదటి రాజకీయ గురువుగా ఆయన వ్యవహరించారు. అదే సమయంలో పార్టీకీ, సోనియాకూ విధేయంగానూ ఉంటూ వచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకునిగా 1998 లో సోనియా గాంధీ పార్టీ అధ్యక్షురాలిగా కావడానికి ప్రధాన పాత్ర పోషించారు. 2005 ప్రారంభంలో పేటెంట్ సవరణ బిల్లు కోసం జరిగిన చర్చల సమయంలో తన ప్రతిభను ప్రదర్శించారు ప్రణబ్ ముఖర్జీ. 2008 ముంబయి దాడుల తరువాత పాకిస్తాన్ పై ప్రపంచ అభిప్రాయాన్ని సమీకరించడంలో కీలక పాత్ర పోషించారు.

కలగా మిగిలిన ప్రధాని పదవి

2004 లో సోనియా గాంధీ అనూహ్యంగా ప్రధానమంత్రి స్థాయిని తిరస్కరించిన తర్వాత ముఖర్జీని ప్రధానమంత్రిగా చేస్తారని ఊహాగానాలొచ్చాయి. అయితే సోనియా గాంధీ చివరికి మన్మోహన్ సింగ్‌ను ప్రధానమంత్రిగా నియమించారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలోనూ ప్రణబ్ ముఖర్జీ అనే ముఖ్య పదవులను చేపట్టారు. రక్షణ, ఆర్థిక, విదేశాంగం వంటి కీలక శాఖలను నిర్వహించారు. కాగా ఒకానొక సందర్భంలో ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారా? అని ప్రణబ్‌ను అడిగిన ప్రశ్నకు '7 రేస్ కోర్సు రోడ్ ఎప్పుడూ నా గమ్యం కాదు' అని ఆయన సమాధానమిచ్చారు. కాగా ముఖర్జీకి జనాకర్షణ లేదని అందువలన అతను గొప్ప నాయకుడిగా రాజకీయ ఆకాంక్షలను నెరవేర్చలేరని అనేకమంది విశ్లేషకులు ఆరోపించారు. ఇక 2007 రాష్ట్రపతి ఎన్నికలలో ముఖర్జీ పేరును కాంగ్రెస్ పార్టీ పరిశీలించింది. అయితే కేంద్ర కేబినెట్లో ఆచరణాత్మకంగా ఆయన అవసరం ఎంతో ఉన్నందున చివరకు ప్రణబ్ పేరును ప్రతిపాదించలేదు. రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక కావడంతో రాజకీయాలకు దూరంగా ఉండేందుకు క్రియాశీల రాజకీయాల నుండి ఆయన తప్పుకొన్నారు. 2010లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే వరకు ఆయన పశ్చిమ బెంగాల్ కు అధ్యక్షునిగా ఉన్నారు. 1985 లో కూడా ఇదే పదవిని నిర్వహించారు. అధికారపార్టీ తరపున దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పదవికి పోటీచేసి ఘన విజయం సాధించారు. 2012 జూలై 25న 13వ రాష్ట్రపతిగా పదవిని అలంకరించారు.

ముఖర్జీ అనేక ప్రశంసలు, దేశ, విదేశ గౌరవ పురస్కారాలు అందుకున్నారు

2008లో పద్మ విభూషణ్ పురస్కారం
2013లో బంగ్లాదేశ్ లిబరేషన్ వార్ హానర్
2016లో గ్రాండ్ క్రాస్ ఆఫ్ నేషనల్ ఆర్డర్ ఆఫ్ ద ఐవరీ కోస్ట్

రచనలు

మిడ్ టెర్మ్ పోల్.
బియాండ్ సర్వైవల్: ఎమర్జింగ్ డైమన్షన్స్ ఆఫ్ ఇండియన్ ఎకానమీ 1984.
ఆఫ్ ద ట్రాక్ 1987.
సగా ఆఫ్ స్ట్రగుల్ అండ్ సాక్రిఫైస్ 1992.
ఛాలెంజెస్ బిఫోర్ ద నేషన్ 1992.
'ఎ సెంటనరీ హిస్టరీ ఆఫ్ ద ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ వాల్యూం V: 1964–1984' 2011.
'కాంగ్రెస్ అండ్ ద మేకింగ్ ఆఫ్ ద ఇండియన్ నేషన్' 2 011.
'థాట్స్ అండ్ రిఫ్లక్షన్స్' 2014.
ద డ్రామాటిక్ డికేడ్: ద ఇందిరా గాంధీ యియర్స్ 2014.
'సెలెక్టెడ్ స్పీచెస్ ప్రణబ్ ముఖర్జీ' 2015.
'ద టర్బులెంట్ యియర్స్: 1980–1996' 2016.
'ద కోలీషన్ యియర్స్'.

నానాజీ దేశ్‌ముఖ్..

విద్య, ఆరోగ్య, సామాజిక రంగాల్లో ఎనలేని సేవలందించిన చండికాదాస్ అమృత్‌రావు (నానాజీ) దేశ్‌ముఖ్ తొలుత జన సంఘ్ కార్యకర్తగా రాజకీయ, సామాజిక జీవితాన్ని ప్రారంభించారు.

గ్రామీణ స్వావలంబనకు పేదల అభ్యున్నతికి నానాజీ చేసిన సేవలు ఎనలేనివి. మహారాష్ట్ర పర్భనీ జిల్లా కడోలిలో 1916 అక్టోబర్ 11 న జన్మించిన నానాజీ తన బాల్యంలో చదువుకునే ఆర్థిక స్థోమత లేక కాయగూరలు అమ్మి ఆ డబ్బుతో విద్యనభ్యసించారు. చిన్నతనంలోనే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పరివార్‌లో చేరిన ఆయన చదువులో రాణించి బిర్లా ఇన్‌స్టిట్యూట్ నుంచి పట్టా పొందారు. జనసంఘ్‌లో చేరి రాజకీయ జీవితం ప్రారంభించిన నానాజీ రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో పరివార్ వ్యాప్తికి విశేష కృషి చేశారు. బాలగంగాధర తిలక్ నుంచి స్ఫూర్తి పొందిన ఆయన ఆ తరువాత కాలంలో డాక్టర్ రామ్ మనోహర్ లోహియాతోనూ, అటల్ బిహారీ వాజ్‌పేయితోనూ కలిసి పనిచేశారు.

ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా రాజకీయ ప్రముఖులు ఏర్పాటు చేసిన జనతా పార్టీ రూపకల్పనకు నానాజీ విశేష కృషి చేశారు. యూపీలోని బలరాంపూర్ నుంచి నానాజీ లోక్‌సభకు ఎంపిక అయ్యారు. ఆ తరువాతఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం రాజ్యసభకు నామినేట్ చేసింది. భారత ప్రభుత్వం నానాజీకి పద్మవిభూషణ్ ఇచ్చి సత్కరించింది. 2010లో నానాజీ మరణించారు.

సకల కళా వల్లభుడు

భూపేన్ హజారికా

భూపేన్ హజారికా ప్రముఖ సంగీత విద్వాంసుడు. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, పద్మ భూషణ్ అవార్డులు సొంతం చేసుకున్నారు. కవి, సంగీత కూర్పరి, నటుడు, గాయకుడు, జర్నలిస్ట్, రచయిత, చిత్ర దర్శకుడిగా హజారికా ఉన్నత శిఖరాలను అధిరోహించారు.1926 సెప్టెంబర్ 8వ తేదీన అస్సాంలోని సాదియాలో జన్మించిన భూపేన్ హజారికా హిందీ, బెంగాలీ, అస్సామీ సినిమాలకు పని చేశారు. సంగీత నాటక అకాడమీ రత్న అవార్డు, అస్సాం రత్న అవార్డులను కూడా కైవసం చేసుకున్నారు.

భూపేన్ హజారికా అస్సాం వాగ్గేయకారుడు. హజారికా రచించిన పాటలు అన్ని భారతీయ భాషల్లో అనువదించారు. పద్మభూషణ్, పద్మ విభూషణ్, దాదాసాహెబ్ పాల్కే అవార్డులు ఆయనకు దక్కాయి. 2012లో ఆయన మరణించిన తర్వాత పద్మ విభూషణ్ అవార్డు దక్కింది.

అస్సామీ జానపదాలను పునరుద్ధరించి, వాటికి తన అజరామర గళంతో జీవం పోసిన హజారికా వాటికి కొత్త రూపమివ్వడమే కాకుండా తన గొంతులోని ఆర్ధతతో కళాప్రియుల హృదయాలను అలరించారు. అస్సామీలోనే కాక ఆరోప్, ఏకపల్, రుడాలి, పపిహా, ఏక్‌పల్, సాజ్, గజగామిని లాంటి హిందీ సినిమాలో తన గానామృతాన్ని వినిపించిన భూపేన్ ఈశాన్య భారత ఆణిముత్యం.

మోహన్‌లాల్, బచేంద్రిపాల్, గౌతం గంభీర్‌లకు
పద్మ పురస్కారాలు

ఢిల్లీ: వివిధ రంగాల్లో లబ్ధప్రతిష్టులైన వారికి కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించింది. నలుగురికి పద్మవిభూషణ్ పురస్కారాలు, 14 మందికి పద్మ భూషణ్, 94 మంది ప్రముఖులకు పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. టీజెన్ బాయ్, ఇస్మాయిల్ ఒమర్ గులే, అనిల్‌కుమార్ మణీబాయ్ నాయక్, బల్వంత్ మోరేశ్వర్ పురంధరేకు పద్మవిభూషణ్ ప్రకటించారు.

సుఖ్‌దేవ్ సింగ్ దిందా, మహాశయ దారమ్ పాల్, దర్శన్లాల్ జైన్, అశోక్ లక్ష్మణ్ రావు, కరియా ముండా, బుద్ధాదిత్య ముఖర్జీ, మలయాళ సూపర్‌స్టార్ మోహనలాల్, నంబినారాయణ్, కుల్దీప్ నయ్యర్, మిసెస్ బచేంద్రపాల్, వీకే షుంగ్లా, హుకుందేవ్ నారాయణ్, జాన్ చాంబర్స్ (అమెరికా), ప్రవీణ్ గోర్ధాన్ (సౌతాఫ్రికా)కు పద్మభూషణ్ ప్రకటించారు.

తెలుగు రాష్ట్రాలకు కేంద్ర సర్కార్ నాలుగు పద్మశ్రీలను ప్రకటించింది. వ్యవసాయరంగానికి చెందిన యడ్లపల్లి వెంకట్రావ్ (ఏపీ) క్రీడల్లో ద్రోణవల్లి హారిక (చెస్) సిరివెన్నెల సీతారామ శాస్త్రి (పాటల రచయిత) క్రీడల్లో ద్రోణవల్లి హారిక (చెస్) సునీల్ ఛత్రి (ఫుట్ బాల్) లకు పద్మ అవార్డులకు ఎంపిక చేసింది. డాన్స్ మాస్టర్ ప్రభుదేవాను కూడా పద్మశ్రీకి ఎంపిక చేసింది.

ఇక జాతీయ స్థాయిలో పద్మ అవార్డులు పొందిన వారు. కులదీప్ నయ్యర్, గౌతం గంభీర్,

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు..
తుది అటవీ అనుమతులు మంజూరు

(మొదటిపేజీ తరువాయి) ఇన్స్పెక్టర్ జనరల్ శ్రవణ్‌కుమార్ వర్మ శుక్రవారం లేఖ రాశారు. ప్రాజెక్టు నిర్మాణానికి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట అటవీ డివిజన్ లో ఉన్న 205.4811 హెక్టార్ల అటవీ భూమిని సాగు నీటి శాఖకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి 2017 మే నెలలో లేఖ రాసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వ చేసిన విజ్ఞప్తిని ఫారెస్ట్ అడ్వైజరీ కమిటీ పరిశీలించి 2018 ఏప్రిల్ నెలలో మొదటి దశ అటవీ అనుమతిని మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వం విధించిన అన్నీ విధి విధానాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేసిన కారణంగా కేంద్ర పర్యావరణ అటవీ శాఖ ప్రాజెక్టు కు తుది అటవీ అనుమతిని మంజూరు చేసింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో నిర్మాణం అవుతున్న మొదటి స్టేజి పంప్ హౌస్, నార్లపూర్ వద్ద అంజనగిరి జలాశయం నిర్మాణం, నార్లపూర్ అంజనగిరి ఏదుల వీరాంజనేయ జలాశయం మధ్య టన్నెల్ తవ్వకానికి ఈ అటవీ భూముల బదిలీ అవసరమైంది. ఈ అనుమతి తో 204.48 హెక్టార్ల అటవీ భూమి పాలమూరు ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు ఆధీనం లోకి రానున్నది. ప్రాజెక్టు పనుల పురోగతికి ఈ అనుమతి దోహదం చేయనున్నది.

తాగునీటి అవసరాల కోసం మొదట అనుమతులు కోరిన రాష్ట్రం

పర్యావరణ అనుమతికి సంబంధించి ఇప్పటికే స్టేజ్ అనుమతి పొందిన సంగతి తెలిసిందే. తుది పర్యావరణ అనుమతి కోసం పర్యావరణ ప్రభావ నివేదికను సాగు నీటి శాఖ తయారు చేస్తున్నది. త్వరలోనే ఈ నివేదికను కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ కు సమర్పించనున్నది. అటవీ పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టు పనులను కొనసాగిస్తున్నారని కాబట్టి ఈ పనులను వెంటనే ఆపాలని కోరుతూ ఎన్‌జీటీలో కేసులు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర ప్రభుత్వం కేవలం తాగునీటి సరఫరా కోసం మాత్రమే పనులను చేపట్టిందని, పర్యావరణ, అటవీ అనుమతులు పొందిన తర్వాతనే సాగు నీటి పనులను చేపడుతుందని ఎన్‌జీటీకి తెలిపింది. ఈ టర్మ్ లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ను ప్రాధాన్యత ప్రాజెక్టుగా పరిగణించి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 7 వ తేదీన సాగు నీటి శాఖ అధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించిన సంగతి తెలిసిందే. అనుమతులను జారీ చేసినందుకు కేంద్ర అటవీ శాఖ మంత్రి శ్రీ హర్షవర్ధన్‌కి సీఎం కేసీఆర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కృషి లో పాలు పంచుకున్న నీటి పారుదల అధికారులను కూడా అభినందించినారు.

10 లక్షల ఎకరాలకు నీరందించే ప్రాజెక్టు వివరాలు

పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. అప్పుడు జూరాల ప్రాజెక్టు నుండి నీటిని ఎత్తిపోసి మూడు జలాశయాల్లో నిల్వ చేయాలని నిర్దేశించినారు. 10 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా ప్రాజెక్టు రూప కల్పన జరిగింది. అయితే జూరాల జలాశయం పై ఇప్పటికే అధిక భారం ఉండటం వలన, ఈ చిన్న జలాశయం నుంచి రోజుకు 1.5 టిఎంసి ల నీటిని ఎత్తిపోయడం సాంకేతికంగా సాధ్యం కాదని తెలంగాణ ప్రభుత్వం భావించింది. దానికి తోడు ప్రతిపాదించిన కోయిలకొండ (76 టీఎంసీ), గండ్వీడు (35 టీఎంసీ), కేపి లక్ష్మీ దేవిపల్లి (10 టీఎంసీ) మూడు జలాశయాల్లో మొత్తం 47 గ్రామాలు, 85 వేల మంది జనాభా, 16,340 ఆవాసాలు ముంపు భారీన పడనున్నాయి. ఈ భారీ ముంపును తగ్గించాలని కూడా ప్రభుత్వం భావించింది. ఈ రెండు కారణాల రీత్యా ప్రభుత్వం ప్రాజెక్టును రీ డిజైన్ చేసింది. రీ డిజైన్ చేసిన తర్వాత ప్రాజెక్టు ప్రతిపాదనల్లో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. అన్ని అడ్డంకులని అధిగమించి ప్రాజెక్టు పనులు ముందుకు సాగేందుకు అటవీ అనుమతులు తోడ్పాటు కానున్నది. మరో మూడేళ్లల్లో ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లా ల ప్రజల చిరకాల ఆకాంక్ష సాకారం కాబోతున్నది.



మహా పూర్ణాహుతితో.. యాగం సమాప్తం

(మొదటిపేజీ తరువాయి) చండీ సప్తశతి(700)లోని ప్రతి శ్లోకానికీ ("ప్రతి శ్లోకం జుహుయాత్ పాయసం, తిల సర్పిషా") నువ్వులు, నెయ్యితో పాటు పాయసాన్ని కలిపి ఆహుతులు ఇచ్చారు. సుమారు వెయ్యి కిలోల పాయస ద్రవ్యాన్ని దీని కోసం వినియోగించారు. ఈ పాయసాన్ని బియ్యం, నెయ్యి, పాలు, బెల్లం, తేనె, యాలుకలు, జీడిపప్పు, కిస్మస్ తదితర సుగంధ ద్రవ్యాలతో తయారుచేశారు.

చండీయాగంప్రత్యేకత

'కలే చండీ విశిష్యతే ' కలియుగంలో త్వరగా ఫలితాన్ని ఇచ్చేది చండీ దేవత . ఆమెను ఉపాసించి ఎంతోమంది సత్ఫలితాలను పొందారు . అమ్మవారితోనే ఈ సప్తశతిలో ఒక మాటను అన్నది . ఎక్కడైతే ఈ సప్తశతి పటించబడుతుందో అక్కడ నేనుంటాను . కేవలం ఉండటమే కాకుండగా సదామత ద్వివోక్షామి ఎప్పుడూ ఆ ప్రాంతాన్ని విడిచి ఉండను అన్నది .ఆమె ఎక్కడ ఉంటే అది మణి ద్వీపము , సుభిక్షము , సస్యశ్యామలము అయి ఉంటుంది . అందువల్ల చండీ అందువల్ల చండీ ఉపాసన ప్రశస్త్యమై యున్నది . కల్వకుంట్ల చంద్రశేఖర రావు దంపతులు చండీ సంబంధమైన అన్ని రకాల ఉపాసనలు చేశారు . దేశ క్షేమము , లోక సంరక్షణమే ప్రధాన ద్యేయంగా సంకల్పించి రాజశ్యామల , బగలాముఖి , నవగ్రహ , చతుర్వేద , మహారుద్ర సహిత సహస్ర చండీ మహా యాగాన్ని చేయతలపెట్టి శృంగేరీ జగద్గురులు భారతీ తీర్థ మహాస్వామి , విధుశేఖర భారతీ మహా స్వాములవారి ఆశీస్సులను అందుకొని గత నాలుగు రోజుల నుండి గణపతి సహస్ర మోదక హోమము , రాజశ్యామలా మహా మంత్రానుష్టానము , లక్ష బగలాముఖీ మహా మంత్రానుష్టానము , వెయ్యి చండీ పారాయణములు , మహారుద్ర మంత్రముల అనుష్టానములను చేసి , దశాంశ హోమ పక్షమును ఆశ్రయించి , శుక్రవారం 25 వ తేదీనాడు ఉదయం 11 గంటల నుండి మహాద్భుతంగా అన్ని యాగముల పూర్ణాహుతులు చేసి సహస్ర చండీ మహా యాగ పూర్ణాహుతి ని అత్యంత వైభవముగా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దంపతులు నిర్వహించారు . ఇట్టి కార్యక్రమంలో విశాఖ పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి ప్రత్యక్షంగా పాల్గొని అనుగ్రహించారు . శృంగేరీ , జీయర్ , ఉడిపి పీఠాల నుండి ప్రసాదాలు వచ్చాయి . కార్యక్రమానంతరం ముఖ్యమంత్రి ఋత్వికులను ఘనంగా సన్మానించారు . కార్యక్రమాలన్నీ శృంగేరి పీఠాధిపతులు , శారదా పీఠాధిపతుల దివ్య ఆశీస్సులతో విద్వదాహితాగ్ని బ్రహ్మశ్రీ మాడ్గుల మాణిక్య సోమయాజులు గురువు గారి పర్యవేక్షణలో జరుగుచున్నవి. పూజా కార్యక్రమాలు వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ , మంగళంపల్లి వేణుగోపాల శర్మ , శాస్త్రుల వెంకటేశ్వర శర్మ , ఫణి శశాంక శర్మ , గంగవరం నారాయణ శర్మ, జి.కామేశ్వర శర్మ , కాసుల చంద్ర శేఖర శర్మ ల నిర్వహణలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

టిఎన్‌జీఓ హైద్రాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం

విజయక్రాంతి, మెహిదిపట్నం: టిఎన్‌జీఓ రాష్ట్ర కార్య వర్గ సమావేశం శుక్రవారం టిఎన్‌జీఓ హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎం హుస్సేన్(ముజీబ్) అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు.సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి ఆదేశాను సారం ఫిబ్రవరి21న జరిగే ఛలో పార్లమెంట్ కార్యాక్రమాన్నీ విజయవంతం చేయాలనీ ఫిబ్రవరి 18,19,20 తేదిలలో కరీంనగర్ లో జరిగే స్టేట్ స్పోర్ట్స్ మీట్ కు హైద్రాబాద్ జిల్లా యునియన్ భాగస్వామ్యం కావాలనీ నిర్ణయించారు.ఇటీవల జరిగిన క్యాలెండర్,డైరీ ఆవిష్కరణకార్యక్రమాలకు విజయ వంతం అయినందకు పాల్గొన్న ముఖ్యఅతిథిలకు ధన్యవాదాలు తెలిపారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం



విజయక్రాంతి, మెహిదిపట్నం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిహెచ్‌ఎంసి ఎ.ఎమ్.సి వి.గోపి పిలుపునిచ్చారు.కార్వాన్‌లోని కుల్సుంపుర, సరస్వతి శిశుమందిర్ లతో పాటు పలు పాఠశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి టాక్స్ ఇన్‌స్పెక్టర్ జగన్ ,బిఎల్‌ఓ లతో కలిసి పాల్గొనీ, ఫిబ్రవరి4 తేది వరకు ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్దులతో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు.

ఎన్‌ఎస్‌ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విజయక్రాంతి, మంచిర్యాల: నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్‌ఎస్‌ఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ని శుక్రవారం రోజున రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై.సురేందర్‌రావు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై.సురేందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థి సంఘం నిస్వార్థంగా విద్యార్థుల బాగుకోసం పనిచేయానలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అలా చేస్తే విద్యార్థులు ఎప్పటికి నాయకులను గుర్తుచుంకుంటారని, ఎన్‌ఎస్‌ఎఫ్ కూడా అలాగే అందరి బాగుకోసం పనిచేయాలని సూచించారు. ఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎఫ్ అనునిత్యం విద్యార్థి, యువకుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలను చేస్తుందని, ఏలాంటి విద్యారంగ సమస్య గురించి అయిన ఎవరినైనా ప్రశ్నించే గొంతుకగా ఎన్‌ఎస్‌ఎఫ్ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎఫ్ టెక్నికల్ వింగ్ రాష్ట్ర కన్వీనర్ కమిండ్ల వినయ్, కె.మనోజ్, సుమంత్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



విజయక్రాంతి, మంచిర్యాల:18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తాహసల్దార్ పి.మాధవి అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా భీమిని మండల జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ప్రజలు నాయకులతో ప్రతిజ్ఞ చేశారు. 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటు చేశారు. ఇదే రోజున ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, 18 సం॥లు నిండిన యువతి, యువకులు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులో ఓటు హక్కు అతి అమ్యూలమైనదని, ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిందని, ఏలాంటి ప్రలోబాలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్ వ్యక్తులను సన్మానించారు. సంగర్స్ శ్రీనివాస్‌రావు, దయాకర్‌రావు, జంగెపల్లి, భీమయ్యలను పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొన్న బూత్‌లెవల్ అధికారులకు ప్రశాంశ పత్రాలను తాహసీల్దార్, ఎఐపిడివో చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్, టిడి భీమ్లా, విఆర్‌వో చిన్నిబాయి. సంగర్స్ సుదర్శన్ రావు, రవీందర్‌రావు, ఎఎస్ఐ రాజన్న ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత ఎన్నికలు

విజయక్రాంతి, నల్లగొండ: నల్లగొండ జిల్లాలో జరిగిన రెండవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించడం పోలీస్‌శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంచనీ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు జరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుండే తమ ఓటు హక్కును వినయోగించుకునేందుకు ఎన్నికల పోలింగ్ స్టేషన్ దగ్గర బారులు తీరారు. ఉదయం 10 గంటల వరకు ఓటర్లు భారీగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 10 గంటల తర్వాత ఓటింగ్ మందకొడిగా సాగింది. మధ్యాహ్నం ఒంటి గంటకు పోలింగ్ పూర్తి కావడంతో మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమం కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం ఆరు గంటల వరకు కౌంటింగ్ జరిగినా ఎలాంటి ర్యాలీలకు అనుమతి ఇవ్వకపోవడంతో అధికారులు ఎలాంటి సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా విదులు నిర్వహించడంతో ఎన్నికలు సజావుగా జరిగిందని చెప్పవచ్చు.

ప్రభుత్వ భూమి కబ్జా..



విజయక్రాంతి, రాజేంద్రనగర్: కాటేదాన్ టీఎన్‌జీఓస్ కాలనీలో సుమారు కోటి రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాచేస్తున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదలు, సామాన్య ప్రజలు ఎక్కడైన తలదాచుకొందామని గుడిసేలు వేస్తే అధికారులు, పోలీసులు క్షణాల్లో వచ్చి పేదలపై ప్రతాపం చూపుతారని, మరీ కబ్జాదారులు కోట్ల భూమిని కబ్జాలు చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. రాజేంద్రనగర్ మండల కాటేదాన్ టీఎన్‌జీఓస్ కాలనీ గల సర్వే నెంబర్ 156/1లో ప్రభుత్వ భూమిలో కొంత పేదల ఇళ్లను నిర్మించగా మిగిలిన సుమారు ఎకరాకు పైగా ఖాళీగా ఉన్న స్థలంపై కబ్జాదారుల కన్ను పడింది. ఇంకే కొన్ని నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి కబ్జాదారులు సుమారు 600 గజాల(సుమారు కోటి) స్థలాన్ని చదును చేసి తాత్కలిక గదులను నిర్మించారు. ఈ కబ్జాపై కబ్జా జరుగుతున్న సమయంలోనే రెవిన్యూ అధికారులకు స్థానికులు ఫిర్యాదులు చేశారు. అయితే అధికారులు తూతు మంత్రంగా వచ్చి హడావిడి చేసి వెళ్లారే తప్పా, కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావీస్తుందనే విమర్శలు వినిపిస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాచేసినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కబ్జాదారులు అధికారుల చేతులు తడపడం వల్ల చూసిచేడనట్లు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన రంగారెడ్డిజిల్లా కలెక్టర్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, హైదర్‌గూడ, తదితర ప్రాంతాల్లో జరిగే భూ కబ్జాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తహసీల్దార్ వివరణ..

కాటేదాన్ టీఎన్‌జీఓస్ కాలనీలో జరిగే భూ కబ్జాపై గతంలో నిలిపివేశాం. మళ్లీ కబ్జా విషయం తనకు తెలియదని రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు తెలిపారు. వెంటనే ఈ కబ్జాపై తగిన చర్యలు తీసుకొంటామని హామి ఇచ్చారు.

సర్పంచ్ ఎన్నికల్లో తెరాస అభ్యర్థులే అత్యధిక స్థానాలు గెలవాలి: కంచర్ల

విజయక్రాంతి, నల్లగొండ: నల్లగొండ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా దత్తత తీసుకున్న సిఎం కేసీఆర్‌కు బహుమానంగా నియోజకవర్గంలో అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్‌లను తెరాస మద్దతు దారులు కైవసం చేసుకోవాలని నల్లగొండ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో నల్లగొండ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి విడత, రెండవ విడత ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక స్థానాల్లో తెరాస మద్దతు దారులు విజయం సాధించడం అభినందనీయం అని ఈ రోజు జరిగిన తిప్పర్తి మండలంలోని అధిక స్థానాల్లో తెరాస మద్దతు దారులు గెలుచుకోవడం అభినందనీయం అని ఇదే స్ఫూర్తితో మూడవ విడత ఎన్నికల్లో మన నల్లగొండ నియోజకవర్గం సిఎం దత్తత నియోజకవర్గం కావడంతో నియోజకవర్గంలోని మెజార్టీ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను తెరాస మద్దతు దారులు కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహుమానంగా అందించాలని ఆయన అన్నారు.అనంతరం నల్లగొండ మండలం అప్పాజిపేట గ్రామానికి చెందిన అద్దెల వెంకట్‌రెడ్డి, వడ్డె నవీన్‌రెడ్డి, వడ్డె శ్రీనివాస్‌రెడ్డి, వడ్డె శివారెడ్డితో పాటు సుమారు 100 మంది కార్యకర్తలు కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో తెరాస తీర్థం పుచుకున్నారు. తిప్పర్తి గ్రామ పంచాయతికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు, శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, జీవన్‌రెడ్డి, మరో 100 మంది కార్యకర్తలు భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తెరాస పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వల్లపురెడ్డి కోటిరెడ్డి, లొడంగి గోవర్ధన్, రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం తగదు– కార్పొరేటర్లు



విజయక్రాంతి, రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రధాన, అంతర్గత రహదారుల్లో విదీ దీపాలు వెలుగడం లేదని, విదీ దీపాల సమస్యలపై అధికారుల్లో స్పంధన కరువైందని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ కోరని శ్రీలత, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ రావుల విజయ, శాస్త్రీపురం డివిజన్ కార్పొరేటర్ మిస్బాఉద్దీన్, సులేమాన్‌నగర్ కార్పొరేటర్ నవాజ్ ఉద్దీన్‌లు జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో రాజేంద్రనగర్ సర్కిల్లోని ఐదుగురు కార్పొరేటర్లు, వార్డు కమిటీ సభ్యులు అధికారులతో సమావేశమయ్యారు. విద్యుత్ దీపాలతో పాటు పారిశుధ్యం కూడా అస్తవ్యస్థంగా ఉందని ఫిర్యాదు చేశారు. ఇక మీదట ఆలా కాకుండా అధికారులందరితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకొంటానని హామి ఇచ్చారు.

రాజేంద్రనగర్‌లో భారీ ప్రాజెక్టు పనులను పరిశీలించిన ఎంపీ



విజయక్రాంతి, రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గంతో పాటు పాతబస్తీలోని పలు అభివద్ధి పనులను హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, మున్సిపల్‌శాఖ కార్యదర్శి అరవింద్, జీహెచ్ఎంసీ కమిషనర్ దానకిశోర్ తదితరులు పరిశీలించారు. శుక్రవారం ఉదయం జూపార్క్ సమీపంలోని మీరాలం ట్యాంక్ అభివద్ధి కోసం రూ. 80 కోట్లు మంజూరు చేయటం జరిగిందని, ఈ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అదే విధంగా మీరాలం చెరువులో డ్రైనేజీ, ఇతర కలుషిత జలాలు కలువకుండా చూడాలన్నారు. అదే విధంగా మీరాలం డ్యామ్‌కు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఉద్యానవన పనులను పూర్తి చేసేలా అధికారులు శ్రద్ద వహించాలన్నారు. ఇక బహుదూర్‌పూర నుంచి జూపార్క్, తాడ్‌బంద్ మీదుగా ఆరాంఘర్ చౌరస్తా వరకు రూ.636 కోట్లతో చేపట్టే ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలన్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం జరిగితే ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు. అదే విధంగా రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఈ మార్గంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఇక బహుదూర పూర చౌరస్తాలో రూ.132 కోట్లతో చేపట్టే ఫ్లైఓవర్ పనులను చేపట్టామని, ఇంకా కొన్ని ప్రైవేటు ఆస్తులను సేకరించాల్సి ఉందని కమిషనర్,ఇతర అధికారులు ఎంపీకి వివరించారు. మీరాలం ట్యాంక్ జాతీయ రహదారిలోని అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ముఖ్యకార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులకు ఆదేశించారు. మైలార్‌దేవ్‌పల్లి, శాస్త్రీపురం, వట్టెపల్లి రోడ్డు విస్తరణ పనులను చేపట్టేందుకు అధికారులు తగిన ప్రణాళిక రూపొందించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ దానకిశోర్ అధికారులకు సూచించారు. ఎస్ఆర్‌డిపీ పనులకు ఆటంకంగా ఉన్న వాటర్ పైపులైన్ల షిఫ్ట్ చేయడానికి హెచ్‌ఆర్‌డీఎల్ అనుమతి ఉంటుందని అధికారులు తెలుపగా, ఇందుకు సంబంధించిన అనుమతులను తాను ఇవ్వనున్నట్లు కార్యదర్శి అరవింద్ హామి ఇచ్చాడు. అదే విధంగా శాస్త్రీపురం నుంచి మైలార్‌దేవ్‌పల్లి కి వెళ్లే రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీ పనులను కూడా వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఇంకా పురానపూల్ నుంచి ముసారాంబాగ్ వరకు, పురానపూల్ నుంచి అఫ్జల్‌గంజ్, చాదర్ ఘట్, ముసారాంబాగ్ లింకులను కలిపే స్కైవే నిర్మాణానికి ఎక్కువ నిధులు అవపరమున్నందున ఈ ప్రాజేక్టు నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి నిధుల సహాయం పొందేందుకు ఎంపీ సమక్షంలో అధికారులు నిర్ణయించారు.

9వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉప్పల్‌లో విద్యార్థుల ర్యాలీ



విజయక్రాంతి, ఉప్పల్: తొమ్మిదవ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని జిహెచ్‌ఎమ్‌సీ ఉప్పల్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమీషనర్‌లు కృష్ణశేఖర్, దశరద్‌లు, ఉప్పల్ తహసీల్దార్ రమేష్‌కుమార్,ఉప్పల్ ఎంఈఓ.మధనాచారి ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రాధమిక , ఉన్నత పాఠశాల, ప్రవేటు పాఠశాలల వందలాది మంది విద్యార్థులతో ఉప్పల్ సర్కిల్ నుండి ర్యాలీ ప్రారంభమై మోండే మార్కెట్ నుండి ఉప్పల్ జడ్‌పీ హెచ్‌ఎస్ స్కూలు వరకు ర్యాలీ తీశారు. అనంతరం స్కూల్‌లో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు యొక్క విలువ,దానియొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు.18 సవంత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకోనే భాద్యత యువత పై ఆదారపడి ఉందని, నేటి బాలలే రేపటి భావి పౌరులని, ప్రజాస్వామ్యంలో ఓటే గొప్ప ఆయుధమని వారు పేర్కొన్నారు. కార్యక్రమం రోజా ఉదయం 9 గం,, నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు నమోదు చేసుకోవచ్చుని , ఇట్టి నమోదుకు ఫిబ్రవరి 5 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ హైస్కూల్ హెడ్‌మాస్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం



విజయక్రాంతి, ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ రేషన్ డీలర్లు ఏసూరి యాదగిరి ,ఆగం రెడ్డిల ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలు త్వరలోనే తనవంతు కృషిచేసి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో సిహెచ్ లక్ష్మినారాయణ,సూరం శంకర్,అశోక్,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

గ్యార్వి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కుషాయిగూడ బస్ డిపో వద్ద ముస్లిం మైనార్టీలు నిర్వహించిన గ్యార్వి ఉత్సవంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి , స్థానిక కార్పొరేటరు పావనీ మణిపాల్‌రెడ్డి పాల్గొని చాదర్ దట్టీలను సమర్పించారు. కార్యక్రమంలో మణిపాల్‌రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి,గరిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ డీజిల్ తయారీ పరిశ్రమపై విజిలెన్స్ దాడి



విజయక్రాంతి, పటాన్‌చెరు: పటాన్‌చెరు మండల పరిధిలోని పాశమైలారం పారిశ్రామికవాడలో కల్తీ డీజిల్ తయారు చేస్తున్న అస్టో ప్లాస్టిక్ పరిశ్రమపై శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేశారు.

ఈ పరిశ్రమలో బ్లూ కిరోసిన్‌ను వైట్‌గా మార్చి దానిని డీజిల్‌గా మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. పరిశ్రమ నుండి వెళ్లిన ట్యాంకర్‌ను కడప పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కడప పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వినాయకరెడ్డి, సివిల్ సప్లై అధికారి శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో పరిశ్రమపై దాడి చేసి రెండు ట్యాంక్‌లతో పాటు ఫుల్లర్స్ ఎర్త్ పౌడర్, కెమికల్ డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నారు. పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నా రు. యాజమాన్యం ప్రతినిధులు పరారీలో ఉన్నందున వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సీఐ తెలిపారు.

రెండో విడతలోనూ టీఆర్ఎస్ జోరు

- ప్రశాంతంగా పోలింగు
- 86.02శాతం నమోదు
- శాంతిభద్రతలను నియంత్రించిన పోలీసులు

విజయక్రాంతి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాదాపు 86.6 శాతానికి పైగా పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం ఏడు గంటలకే ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంటకు ముగిసింది. అయితే నిర్ణీత సమయంలోపు లైన్లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. రాష్ట్రంలో రెండో విడతలో మొత్తం 4,137 పంచాయతీలలో ఎన్నికల కోసం నోటిఫికేషన్లు వెలువడగా, వాటిలో 788 సర్పంచి స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మరో ఏడు సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. మిగతా 3,342 సర్పంచి స్థానాలకు ఈరోజు పోలింగ్ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 29,964 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేసింది. 673 వెబ్ కెమెరాలను అమర్చించింది. పోలింగు ఒంటిగంటకు ముగియడంతో 2గంటల నుంచి ప్రారంభమైంది. మూడు విడతల్లో జరగనున్న ఈ ఎన్నికల్లో గత సోమవారం తొలి విడత పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నేడు రెండు విడతల పోలింగ్ జరగగా ఈనెల 30వ తేదీన తుది విడత పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగు ప్రశాంతంగా జరిగిందని అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. వెబ్ కాస్టింగ్ ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియను అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

మంచిర్యాల జిల్లా జైనూర్ మండలం సర్వ గ్రామంలో ఓట్ల లెక్కింపు సందర్భంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కౌంటింగ్ సిబ్బందిపై స్థానికులు దాడికి యత్నించారు. ఎన్నికల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి పాలైన అభ్యర్థి మద్దతుదారులు పోలింగ్ కేంద్రంలో సామగ్రిని ధ్వంసం చేశారు. సర్వ గ్రామంలో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అక్కడక్కడా చెదురుముదురు సంఘటనలు జరిగినప్పటికీ ఎక్కడిక్కడా భద్రతా సిబ్బంది అదుపు చేసింది. ఎట్టకేలకు రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

రెండో విడతలోనూ టీఆర్ఎస్ జోరు

రెండో విడత పంచాయతీ ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ మద్ధతుదారులు జోరు కొనసాగించారు. పార్టీ రహిత ఎన్నికలైనప్పటికీ అయా పార్టీల మద్ధతుదారులు పోటీ చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలోనూ టీఆర్ఎస్ మద్ధతుదారులు భారీగా విజయం సాధించారు. ఈ విడతలోనూ సాయంత్రం 6గంటలకు అందిన ఫలితాల ప్రకారం టీఆర్ఎస్ మద్ధతుదారులు 1953, కాంగ్రెస్ – 535, టీడీపీ– 31, బీజేపీ–23, సీపీఎం–14, సీపీఐ–5 గ్రామ పంచాయతీలను కైవసం చేసుకున్నట్లు సమాచారం అందింది.

జిల్లాల వారిగా నమోదైన పోలింగ్ శాతం

1. ఖమ్మం	73.35 శాతం	16. ఆదిలాబాద్	83.06
2. నల్లగొండ	65 శాతం	17. కొత్తగూడెం	83.55
3. సూర్యపేట	77 శాతం	18. జగిత్యాల	80.22
4. పెద్దపల్లి	67.30 శాతం	19. ఆసిఫాబాద్	87.45
5. రంగారెడ్డి	65.3 శాతం	20. మహబూబాబాద్	91.91
6. కరీంనగర్	64 శాతం	21. మంచిర్యాల్	89.05
7. యాదాద్రి	63 శాతం	22. మెదక్	86.50
8. కామారెడ్డి	81.78 శాతం	23. మల్కజీగిరి	92.51
9. వికారాబాద్	83.20 శాతం	24. నిర్మల్	85.17
10.వనపర్తి	80 శాతం	25. నిజామాబాద్	81.91
11.నాగర్ కర్నూల్	76 శాతం	26. సిరిసిల్ల	82.37
12.జోగులాంబ గద్వాల	89.12 శాతం	27. సంగారెడ్డి	88.72
13.వరంగల్ అర్బన్ జిల్లా	87 శాతం	28 సిద్దిపేట	89.64
14.జనగామ	90.52 శాతం	29. వరంగల్ అర్బన్	86.95
15. భూపాల్ పల్లి	87.21 శాతం	30 మహబూబ్‌నగర్	89.02



శబరిమలలోకి ప్రవేశించింది..

51 కాదు, 17 మంది మహిళలే

తిరువనంతపురం: శబరి గిరుల్లో కొలువైన శబరిమల ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ సుప్రీం కోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. ఈ క్రమంలో జనవరి 2వ తేదీన బిందు, కనక దుర్గ అనే ఇద్దరు 50 ఏళ్లలోపు మహిళలు ఆలయంలోకి ప్రవేశించారు. దీంతో కేరళలోని హిందూ నిరసనకారులు తీవ్ర ఆందోళనలు చేపట్టారు. ఆ తర్వాత ప్రభుత్వం శబరిమల ఆలయంలోకి దాదాపు 51 మంది మహిళలు ప్రవేశించారని తెలిపింది. కాగా ఆ సంఖ్య తప్పు అని తాజాగా మరో నివేదిక విడుదల చేశారు. కేవలం 17 మంది మహిళలు మాత్రమే అయ్యప్పను దర్శించుకున్నారని నివేదిక వెల్లడించింది.

ఇంతకు ముందు సమర్పించిన నివేదికలో నలుగురు పురుషులు ఉన్నట్లు గుర్తించారు. వారితో పాటు 30 మంది మహిళలు 50 ఏళ్ల వయసు పైబడిన వారిగా గుర్తించి ఆ పేర్లను నివేదిక నుంచి తొలగించినట్లు అధికారులు తెలిపారు. శబరిమలలో ఎన్ని ఆందోళనలు జరుగుతున్నప్పటికీ కొందరు మహిళలు ఆలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నారు. వారిని ఆందోళనకారులు పంబ వద్దే అడ్డుకొని వెనక్కి పంపిస్తున్నారు.



క్లిష్టమైన పనులకూ రోబోలు...

కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పుణ్యమా అన్ని పనులు రోబోలు చక్కబెడుతున్నాయి. అతి క్లిష్టమైన పనులను కూడ సమర్థవంతంగా అవి నిర్వహిస్తుండటంతో అన్ని రంగాల్లోను అవి ప్రవేశిస్తున్నాయి.ఇకనుంచి అమెజాన్ ప్రైమ్ డెలివరీలు మనుషులు కాకుండా రోబోలు చేయనున్నాయి. ఇందుకోసం అమెజాన్ తన పరిశోధన కేంద్రంలో ప్రత్యేకమైన సెల్ఫ్ డ్రైవింగ్ డెలివరీ రోబోలను తయారు చేసింది. త్వరలో 6 స్మార్ట్ రోబోలు వాషింగ్టన్‌లోని స్నహమిష్ కౌంటీలో డెలివరీలు కూడా ప్రారంభిస్తాయని ప్రకటించింది. బ్యాటరీ సాయంతో పనిచేసే ఈ రోబోలు తమంతట తామే అడ్రసుకు వెళ్లి సరుకులు ఇచ్చి వస్తాయి. ఎవరైనా ఎదురుగా వస్తే సైడిచ్చి మరీ ముందుకెళ్తాయి. సదరు వినియోగదారులు అసలైనవారో కాదో అన్న విషయం రోబో ఎలా నిర్ధరించుకుంటుందన్న వివరాలను మాత్రం అమెజాన్ వెల్లడించలేదు. తొలి దశలో తమ సిబ్బంది వీటిని పర్యవేక్షిస్తారని, అనంతరం ఇవి తమంతట తాము వెళ్లి డెలివరీ చేస్తాయని అమెజాన్ తెలిపింది. రోబోలే కాదు, డెలివరీ డ్రోన్లను కూడా తాము తయారుచేస్తున్నామని, తర్వాత దశలో వాటిని ఉపయోగిస్తామని పేర్కొంది.

ఎయిర్‌పోర్టులో పార్కింగ్ పనిని కూడా చేయడానికి స్టాన్ అనే రోబోలు వచ్చేస్తున్నాయి. ఈ ఆగస్టులో బ్రిటన్‌లోని గాట్విక్ ఎయిర్‌పోర్టులో ఈ రోబో వ్యాలెట్లు రంగంలోకి దిగనున్నాయి. వీటిని ఫ్రాన్స్‌కు చెందిన స్టాన్లీ రోబోటిక్స్ కంపెనీ తయారుచేసింది. ఆగస్టు నుంచి 3 నెలలపాటు వీటిని ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నారు. మీరు మీ కారును డ్రాపింగ్ జోన్‌లో వదిలేస్తే ఇది దాన్ని తీసుకెళ్లి జాగ్రత్తగా పార్క్ చేస్తుంది. కారు వద్దకు వెళ్లేందుకు, ఆ కారును పార్కింగ్ ప్రదేశానికి తీసుకెళ్లేందుకు స్టాన్ సైన్యంలో వాడే అత్యున్నత స్థాయి జీపీఎస్ టెక్నాలజీని వినియోగించుకుంటుంది. కారు ఆకృతి, సైజును ఇవి స్కాన్ చేసుకుని దానికి తగ్గట్లుగా ఖాళీ చూసుకుని పార్క్ చేస్తాయి. దీని వల్ల ప్రయాణికులకు సౌలభ్యంతో పాటు సాధారణంగా 170 కార్లు పార్క్ చేసే స్థలంలో ఇవి 270 కార్లను ఉంచుతాయట.

దాడుల సంస్కృతికి స్వస్తి చెప్పాలి

మధ్యప్రదేశ్ నుంచి వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం అయిదారు సీట్ల ఆధిక్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అక్కడ గత పది రోజుల్లో పలువురు ఆర్ ఎస్ ఎస్, బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. రాజకీయ హింస, హత్యారాజకీయాల చరిత్ర లేని మధ్యప్రదేశ్‌లో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం.

జనవరి 20న బర్వానీలో బీజేపీ నేత మనోజ్ థాకరే పంట పొలాల్లో శవమై తేలారు. ఆయనను దుండగులు కిరాతకంగా హత్య చేశారు. స్థానికంగా మంచి జనాదరణ పొందిన థాకరే కాంగ్రెస్ ప్రభుత్వపు హోం మంత్రి నివాసానికి దగ్గర్లోనే హత్యకు గురవడం సంచలనం సృష్టించింది. అంతకు ముందు మందసౌర్ మున్సిపల్ చైర్మన్, బీజేపీ నేత ప్రహ్లాద్ బంధ్ వార్ ను నడిరోడ్డున పట్టపగలే చంపేశారు. బుధవారం నాడు మధ్యప్రదేశ్ లోని రత్లామ్‌లో హిమ్మత్ పాటీదార్ అనే 34 ఏళ్ల ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త హత్యకు గురయ్యాడు. శివపూర్ మండల కార్యవాహ్ గా పనిచేస్తున్న పాటీదార్‌ను చంపడమే కాదు, ఆయనను గుర్తపట్టడానికి వీలు లేకుండా ముఖానికి నిప్పంటించారు. పాటీదార్ రాత్రి తన పొలంలో మోటర్‌ను ఆన్ చేసేందుకు ఒంటిగంటన్నర ప్రాంతంలో బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇలా ఈ వారం పది రోజుల్లోనే నలుగురు బీజేపీ, ఆరెస్సెస్ కార్యకర్తలు హత్యకు గురికావడం ఆందోళనకరమైన విషయం.

కాంగ్రెస్ పార్టీ ఈ హత్యలలో రాజకీయాలను చూడొద్దని, రాజకీయం చేయొద్దని వాదిస్తోంది. మధ్యప్రదేశ్ హోం మంత్రి బాలా బచ్చన్ కూడా ఇదే వాదన వినిపిస్తున్నారు. అయితే ఈ విషయంలో మధ్యప్రదేశ్ పోలీసుల వ్యవహార శైలి పైన కూడా సందేహాలు వ్యక్తమౌతున్నాయి. కానీ స్థానిక బీజేపీ నాయకుల కథనాలను బట్టి, స్థానిక ప్రజలు ఇస్తున్న వివరణలను బట్టి పరిస్థితి భిన్నంగా ఉన్నట్టు కనిపిస్తోంది. భిన్న రాజకీయ పంథా, రాజకీయ దృక్పథం ఉన్నంత మాత్రాన ప్రత్యర్థులను మట్టుపెట్టాలనుకోవడం కిరాతకం. పదిహేనేళ్ల పాలన తరువాత కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇలాంటి సంఘటనలు జరగడం వల్ల కాంగ్రెస్ పాలనపై ప్రశ్నచిహ్నాలు తలెత్తడం సహజం. గత పదిహేనేళ్లలో మధ్యప్రదేశ్ లో రాజకీయ హత్యల చరిత్ర లేదు. కానీ ఇప్పుడు హఠాత్తుగా ఈ హత్యా సంస్కృతి పడగ విప్పడం విషాదకరం. అదే విధంగా పొరుగున్న ఉన్న ఉత్తర ప్రదేశ్ లో కూడా పలువురు ఆరెస్సెస్, బీజేపీ కార్యకర్తలు హత్యకు గురవడం ఆందోళనకరం.

కేరళలోనూ, కర్నాటకలోని మంగుళూరు ప్రాంతంలోనూ పలువురు ఆరెస్సెస్, బీజేపీ, తదితర జాతీయ వాద సంస్థలకు చెందిన కార్యకర్తలు హత్యలకు గురయ్యారు. కేరళలో ఘర్షణలు తారాస్థాయిలో జరుగుతున్నాయి. ఇటీవల అయ్యప్ప ఉద్యమ సమయంలోనూ కమ్యూనిస్టులు ఆరెస్సెస్ కార్యకర్తలు, నేతల ఇళ్లపై దాడులు చేశారు. కొందరు సీనియర్ కార్యకర్తలు గాయాల పాలయ్యారు. కేరళలో ఆరెస్సెస్ కార్యకర్తలు సైతం ప్రతిదాడులు చేస్తున్నారు. దీనితో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇక పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టారాజ్యం చలాయిస్తున్నారన్నది బహిరంగ రహస్యం. అక్కడ కూడా ఆరెస్సెస్, బీజేపీ, ఏబీవీపీ కార్యకర్తలు హత్యకు గురవుతున్నారు. తృణమూల్ పాలన చాలా విషయాల్లో సీపీఎం పాలననే పోలి ఉందన్నది పలువురు బెంగాలీల మాట. ఇటీవల అమిత్ షా బెంగాల్ పర్యటనకు ప్రభుత్వం కల్పించిన అడ్డంకులు, ఆఖరికి ఆయన హెలీకాప్టర్ దిగడానికి కూడా అనుమతులు ఇవ్వడంలో ఇబ్బంది పెట్టడం చూస్తే రాజకీయాలు ఏ స్థాయికి దిగజారాయో అర్థం అవుతుంది.

రాజకీయాల్లో అభిప్రాయ భేదాలు ఉండటం సహజం. ముఖ్యంగా సైద్ధాంతిక పోరు ఉన్న చోట ఆగ్రహావేశాలు పెల్లుబకడమూ సహజం. కానీ ఇవి దొమ్మీలకు, దాడులకు, హత్యలకు దారి తీయకూడదు. పరిణితి చెందిన రాజకీయ నాయకులు రాజకీయంగా అభిప్రాయ బేదాలున్నా స్నేహపూరిత వాతావరణంలో పని చేసిన అనేక ఉదాహరణలున్నాయి. అటల్ బిహారీ వాజ్ పేయి కి అత్యంత సన్నిహిత మిత్రుడు కరడుగట్టిన వామపక్ష వాది అయిన హీరేన్ ముఖర్జీ. అదే విధంగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూపై నిప్పులు కురిపించే ప్రసంగం చేసిన వాజ్ పేయిని సాయంత్రం ఇంకొక సమావేశంలో కలుసుకున్నప్పుడు పండిత్ జీ ఆత్మీయంగా పలకరించడమే కాదు, ప్రసంగించిన తీరును ముక్త కంఠంతో ప్రశంసించారు కూడా. పండిత్ జవహర్లాల్ నెహ్రూ తనను విమర్శిస్తూ కార్టూన్లు వేసిన సుప్రసిద్ధ కార్టూనిస్టు శంకర్ ను ఇలాగే రోజూ నా పై వ్యంగ్య బాణాలు గుప్పించవోయ్ అని మెచ్చుకున్నారన్నదీ తెలిసినదే.

కాబట్టి రాజకీయ హత్యల సంస్కృతికి పార్టీలు స్వస్తి చెప్పాలి. భిన్నాభిప్రాయాలను గౌరవించాలి. అసహనానికి తావుండరాదు. ఈ విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలూ గుర్తించాల్సిన అవసరం ఉంది.


గణతంత్ర మహాయజ్ఞం



గణతంత్ర మహాయజ్ఞం
జయతంత్ర కేతనం
ఎగురుచున్నది ఎగురుచున్నది
కాంతి స్వప్న వెలుగులతో
శాంతి పూలు విరియంగా...
ఉద్యమమే ఊపిరిగా
ఉద్వేగం ఉషస్సుగా
అరుణారుణ కిరణంలా
ధ్వజమెత్తిన ధీరపుత్రులు
అమరవీరులు త్యాగధనులు
ఆత్మార్పణ ఫలితంగా
అవతరించిన గణతంత్ర
రణవీరుల పుణ్యధాత్రి
శ్రమజీవుల రత్నగర్భ
సిరులు పండిన జీవగడ్డ
మన భారత మధుర చరిత
నవ్య భవ్య జననీ
నమో దివ్య ధరణీ
నమో నమో దివ్య ధరణీ

–కె. హరనాథ్
9703542598

అవగాహనతో స్పష్టత, ఆనందం



అవగాహన స్పష్టతను, ఆనందాన్ని కలిగిస్తుంది. దురవగాహన అయోమయాన్ని కలిగిస్తుంది. సగం అవగాహన దోషపూరిత స్ఫురణలను కలిగిస్తుంది. అవగాహన లోపం జ్ఞానాన్ని, దుఃఖాన్ని కలిగిస్తుంది. అవగాహన పొందు, ఆనందించు.

అర్థం చేసుకోవడానికి తల వంచు. నీకు అన్ని విషయాలూ తెలియవనీ, అన్ని విషయాలు అర్థం కాలేదనీ అంగీకరిస్తూ వినయంతో ఉండు. అప్పుడు నీవు నూతనార్థాలను వినడానికీ, స్వీకరించడానికీ, అంగీకరించడానికీ, అర్థం చేసుకోవడానికీ సిద్ధంగా ఉంటావు.

సంపూర్ణ అవగాహనకు గురువుల, పుస్తకాల, అధ్యాపకుల సహాయంతో, నీ స్వయం అధ్యయనంతో, పరిశీలనతో సంపూర్ణ జ్ఞానాన్ని, స్ఫూర్తులను, సమాచారాన్ని పొందు. విషయాన్ని ముందునుంచీ, వెనుక నుంచీ, ప్రక్కల నుంచీ, పై నుంచీ, క్రింద నుంచీ, లోపల నుంచీ, బయటినుంచీ విషయగతంగా ఆలోచించు. వివిధ కోణాల నుండీ దర్శిస్తూ సంపూర్ణ స్ఫూర్తిని పొందు.

నీ అవగాహనా విస్తరణకు, అతిశయితకు ఇతరులతో చర్చలు, సంభాషణల సహాయంతో అభిప్రాయాలను, సలహాలను, దర్శనాలను, స్ఫురణలను పొందు.

వేగవంతమైన సంపూర్ణ అవగాహనకు ఇంటర్నెట్‌తో అనుసంధానించు. స్పష్టమైన అవగాహనకు ఆలోచనతో శ్రద్ధగా విను. మాధుర్యభరితమైన అవగాహనకు సంబంధాలు అత్యావశ్యకం.

ఒప్పందాలు పూర్తిచేయటానికి సిద్ధంగా ఉండు. నిన్ను ఇతరులు నీవేం చెప్తున్నావో కాక ఎలా చెప్తున్నావో, నీవేం చేస్తున్నావో కాక ఎలా చేస్తున్నావో చక్కగా అర్థం చేసుకుంటారు.

నీ ఆచరణలు, నీ పని, శ్రేష్ఠత, పంచుకునే తీరు మాట్లాడనీ! ఆచరణపూర్వకమైన భాష సమగ్రతను పొందితే నీవు మాట్లాడే భాష మరింతగా అవగాహనకు వస్తుంది.

ప్రియమైన సుప్రియా! అవగాహన పొందడం కంటే దురవగాహన పొందడం సులభం. నీ ఆలోచనలను ఉద్వేగాల మేఘాలు కమ్మివేయకుండా చూడు. నీ ఆలోచనాత్మక ధోరణిని తేజోవంతం చేసి ఆ మేఘాలను అదృశ్యం చేయి.

మనస్సు పెట్టకుండా చదవకు, లోతుగా అధ్యయనం చేయి. పైచూపు కాదు, అంతర్దర్శనం అవసరం. కేవలం స్పర్శ కాదు, సంపర్కంతో సంగమించు. వాసన చూడకు, పరిమళాన్ని ఆస్వాదించు.

ఆ రకంగా నీ అవగాహన ముందుకు సాగుతుంది. నీ అవగాహనపై నిలువెత్తుగా నిలచి స్వచ్ఛమైన ఆనందకర వ్యక్తివి కా! అవగాహనకు తలవంచు.

అవగాహనకు ప్రయోజనకర మార్గాలు

1. వ్యక్తులు అవగాహన పొందడానికి నీ వ్యక్తీకరణను సూక్ష్మంగా, స్పష్టంగా ఉంచు.
2. సరళంగా ఉంచు. జటిలం చేయకు, సరళత్వం వేగగ్రహణత్వం.
3. నీవు అవగాహనకు రాలేకపోతే, ఆ విషయాన్ని తెలిపి స్పష్టపరచమని అడుగు.
4. నీ స్వయం ఊహల మీద దృఢంగా ఉండకు, నీ ఊహలను ఇతరుల ఊహలతో సర్దుకో!
5. చర్చించు, వాదించు. కానీ వాదవివాదాలతో గడపకు. వివాదాలతో దురవగాహన పెరుగుతుంది.
6. నీవు ముందుగా ఆనందకర వ్యక్తివని అర్థం చేసుకో! ఆనందంగా ఉండటం చాలా సులభం. దిగులుగా ఉండటానికి నీవు ఏదో ఇబ్బంది పడాలి. నీ గురించి ప్రజలు ఏమంటున్నారో ముఖ్యం, నువ్వేంటో అనేది మరింత ముఖ్యం.
7. ఎవరైనా నీకు ఏదైనా చెపితే అవసరమైతే దానిని తిరిగి చెప్పి, నీకు అర్థమైనది సరియైనదేనా గమనించు. నీకు అర్థమైనట్లు వారికి అర్థం కానీ!
8. ముఖ్యమైన సందర్భాలను, వ్యక్తులను, నిర్ణయాలను వ్రాయి. వ్రాయటం అనేది చక్కటి అవగాహనను ఇస్తుంది.


గట్టు నారాయణ (గురూజీ)

1971లో రూపొందిన 'పంచసూత్ర పథకం'

(నిన్నటి తరువాయి)

ఢిల్లీలో గూఢచార సంస్థలో కొందరు అధికారులు కూడ తమ అభిప్రాయాలనే ప్రధాని ముందు పునరావృతం చేసేట్టు ఆంధ్రనాయకులు గట్టి ఏర్పాటు చేసుకున్నారు. అయితే, అప్పట్లో హైదరాబాద్‌లో ఉన్న కేంద్ర గూఢచార సంస్థ ప్రతినిధి శ్రీ పి.యస్. రామామోహన్‌రావు గారు (ఐ.పి.యస్. తరువాత ఆయన డి.జి.పిగా పదవీ విరమణ చేశారు.) ఆంధ్ర ప్రాంతీయుడైనా, చాలా నిజాయితీగా, పక్షపాత రహితంగా నిర్మాణాత్మక దృక్పథంతో, వాస్తవిక వైఖరి అవలంభించారు.

తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించేందుకు డా॥ చెన్నారెడ్డిగారు తుదికంట పోరాడారనీ, ఆయన ఎక్కడ లాలూచీపడలేదని రాజీ బేరానికి దిగలేదని ధృవీకరించారు. సంఘటన జరిగిన మూడున్నర దశాబ్దాల అనంతరం, తను రాష్ట్ర డి.జి.పి.గా రిటైరైన పుష్కర కాలం అనంతరం శ్రీ రామమోహన్‌రావుగారి నుండి ఈ ధృవీకరణ లభించింది.

2003 సంవత్సరంలో తమిళనాడు గవర్నర్ బాధ్యతలు నిర్వహిస్తున్న రామమోహన్‌రావుగారిని, చెన్నై నగరంలో ఈ రచయిత మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. పిచ్చాపాటి మాటలలో, తెలంగాణ రాష్ట్రసమితి ఉద్యమం గురించి, 35 సంవత్సరాల పూర్వపు ప్రజాసమితి ఉద్యమం గురించి ప్రస్తావన వచ్చినప్పుడు చెన్నారెడ్డి అనుభవించిన నిందలలో వాస్తవికత గురించి ఈ రచయిత ప్రస్తావించడం జరిగింది. మా సంభాషణలు లోతుకు వెళ్ళాయి. ఈ సాయంత్రం ఈ రచయిత హైదరాబాదు బయల్దేరవలసి ఉండగా తన ప్రయాణాన్ని రద్దు చేసుకుంటున్నట్టు గవర్నర్‌కు తెలపడం జరిగింది. శ్రీ రామమోహన్‌రావుగారు కూడ, ఆ సాయంత్రం తనను కలుసుకునేందుకు వచ్చిన ప్రముఖ నటి శ్రీమతి అంజలీదేవిగారికి ఇచ్చిన అపాయింట్‌మెంట్ రద్దుచేసి, దానిని మర్నాడు ఉదయానికి మారుస్తున్నట్టు ఆమె గారికి తెలుపవలసినదిగా తన ఏడిసిని పిలిచి ఆదేశించారు.

మా సంభాషణ చాలాసేపు కొనసాగింది. ఈ రచయితకు ఆ సమావేశంలో తెలిసిన వివరాలు క్లుప్తంగా ఇవి: 1971 ఒప్పందం జరగడానికి కొన్ని రోజులు ముందు తన కూతురు వివాహం జరిపేందుకు శ్రీ రావుగారు సెలవుపై వెళ్ళారు. అకస్మాత్తుగా ఒకరాత్రి ఆయనగారికి ఢిల్లీలో ఐ.బి. డైరెక్టర్ నుండి టెలిఫోన్ అందింది. సెలవు రద్దు చేసుకొని తక్షణం విజయవాడ నుండి హైదరాబాదుకి రావలసినదిగా డైరెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక రాష్ట్రం మినహా ఇంకేదైనా పరిష్కారానికి డా॥ చెన్నారెడ్డి అంగీకరిస్తాడో లేదో జాగ్రత్తగా ఆయన మనసులో మాట తెలుసుకొని, ఢిల్లీకి తక్షణం కబురు చేయాలని ఆదేశించారు.

ప్రత్యేక రాష్ట్రానికి తన సొంత కారణాల వలన, ప్రధానమంత్రి ఎట్టి పరిస్థితులలో అంగీకరించరు. అది తప్ప, డా॥ రెడ్డి మొండిపట్టు బడితే ప్రధానమంత్రి ఇతర నాయకులతో సంప్రదించి ఒప్పందం కుదుర్చితే, ప్రజాసమితి అధ్యక్షుడిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తే, రాజకీయంగా ఆయన దెబ్బతింటారు. ఆ విషయం కూడ సూచనప్రాయంగా పరోక్షంగా చెన్నారెడ్డిగారికి తెలియ చెప్పాల్సి ఉంటుంది అని కూడ ఐ.బి. డైరెక్టర్ రామమోహన్‌రావుగారికి విశదీకరించారు. అందువలన 1971 ఒప్పందంలో, వీలైనంత మేర, ముల్కీ నియమాల కొనసాగుదల మొదలైన సౌలభ్యాలు సాధించిన ఘనత డా॥ రెడ్డిగారిదే. లేకుంటే ఆ ఊసే ఈనాడు ఎవరూ లేవనెత్తే అవకాశమే ఉండెడిది కాదు, అని గవర్నర్‌గారు ఈ రచయితకు స్పష్టం చేశారు. ఈ వివరాలు రాసేందుకు ఈ రచయిత గవర్నర్ అనుమతి పొందలేదు. అయితే, ఇది మూడున్నర దశాబ్దాల చరిత్ర కనుక, ఆయనకు కూడ అభ్యంతరం ఉండదేమోనని ఈ రచయిత భావన. ఈ పూర్వ రంగంలో ఆంధ్ర, తెలంగాణ నాయకులతో ప్రధానమంత్రి, ఆమె మంత్రి వర్గ సహచరులు, కొందరు ఉన్నత అధికారులు, గూఢచారశాఖ అధిపతి పదే పదే జరిపిన చర్చలలో 'పంచసూత్ర పథకం' ఒకటి రూపొందింది. డా॥ చెన్నారెడ్డి వ్యక్తిత్వం, శ్రీమతి గాంధీని ప్రభావితం చేయగల ఆయన శక్తి యుక్తులు, వ్యవహారదక్షత, వీటి అన్నింటిని మించి ప్రత్యేక రాష్ట్రవాదులకు వి.బి. రాజు కల్పించిన అండ, గుడ్డికంటే మెల్లనయం అన్న సామెతవలె తెలంగాణకు కొంతలో కొంత మేలు చేశాయి. తెలంగాణకు ఈ మాత్రమైనా మేలు జరగడానికి నాటి హోంశాఖ సహాయమంత్రి కె.సి. పంత్ కూడ సహాయం చేశారు. డాక్టర్ చెన్నారెడ్డి ఆయనను కలుసుకొని 1955లో కేంద్ర దేశీయాంగమంత్రిగా ఉన్న మీ తండ్రి గోవింద వల్లభపంత్ వత్తిడి వలననే, ఆయన వ్యక్తిత్వానికి ప్రభావితులమై మేము ఆంధ్రతో కలిసేందుకు అయిష్టంగానే అంగీకరించాము. మోసపోయాము. కనుక మాకు సహాయం చేయడం నీ ధర్మం, కర్తవ్యం అంటూ ఆయనను ప్రభావితం చేశారు.

ఆ అయిదు సూత్రాలు ఇవే..


- ముల్కీ నియమాలు తెలంగాణ ప్రాంతంలో నాన్ గెజిటెడ్ ఉద్యోగాలకు, తహసిల్దారు, అసిస్టెంట్ సర్జన్, జూనియర్ ఇంజనీర్ పదవులకు వర్తిస్తాయి. సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, మిగతా ఉమ్మడి కార్యాలయాలలో ప్రతిమూడు ఉద్యోగాలలో ఒక ఉద్యోగానికి కూడా వర్తిస్తాయి.
- ఈ రక్షణలు రాజధానియైన హైదరాబాదు నగరంలో 1977 సంవత్సరాంతం వరకు మిగతా తెలంగాణ జిల్లాలలో 1980 సంవత్సరాంతం వరకు అమలు జరుగుతాయి.
- ఉభయ ప్రాంతాల్లో ఉద్యోగులకు తగిన ప్రమోషన్ అవకాశాలు కల్పించేందుకు వివిధ ఉద్యోగాలను మొదటి లేక రెండవ గెజిటెడ్ స్థాయి వరకు ప్రాంతీయకరణ చేయటం జరుగుతుంది. ఈ సూత్రాలు ఏవీ ఆలిండియా సర్వీసెస్‌కు కానీ, ఆ సర్వీసెస్‌కు ప్రమోషన్ దొరికే తక్షణ క్రింది పదవులకు కానీ వర్తించవు.
- సాంకేతిక, వృత్తిపరమైన విద్యాలయాలతో సహా నగరంలోని అన్ని విద్యాలయాలలో ప్రస్తుతం తెలంగాణ ప్రాంత విద్యార్థులకు లభించే స్థానాలకంటే అదనంగా కొన్ని స్థానాలు సృష్టించడం జరుగుతుంది. కొత్తగా సృష్టించిన స్థానాలు బేషరతుగా ఏ ప్రాంతం వారైనా పొందవచ్చును.
- జంటనగరాలలో ఆంధ్ర, తెలంగాణ రెండు ప్రాంతాలకు చెందిన ఉమ్మడి పోలీసు బలగాలు ఉంటాయి. దీనికి సంబంధించిన వివరాలు రూపొందించిన తరువాత అందుకు అవసరమైన శాసనం రూపొందుతుంది.

(సశేషం)

– ఆదిరాజు వెంకటేశ్వర రావు

పసలేని ఆరోపణలకు విపరీత ప్రచారం

అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్టుంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల (ఇవిఎం) లను ట్యాంపర్ చేశారనే ఆరోపణ. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న దశలో బీజేపీయేతర పార్టీలన్నీదీన్నో పెద్ద రాజకీయాంశంగా చేయాలనుకుంటున్నాయి. ఇవిఎంల సాంకేతికను తమకు అనుకూలంగా మార్చుకుని 2014 ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని ఎవరో సయ్యద్ షుజా అనే అనామకుడు చేసిన నిరాధార ఆరోపణలు అస్త్రంలా దొరికినట్టు సంబర పడుతున్నాయి. లండన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షుజా అమెరికా నుంచి స్కైప్ ద్వారా మాట్లాడాడు. తానొక హ్యాకింగ్ నిపుణుడని చెప్పుకున్న అతను 2009–2014 మధ్య హైదరాబాద్ ఇసిఐఎల్ లో ఇవిఎంల తయారీ విభాగంలో పనిచేసినట్టు వెల్లడించాడు. భారత పౌరుడైన షుజా ప్రస్తుతం అమెరికాలో శరణార్థి హోదా కోసం దరఖాస్తు చేసుకుని తాత్కాలిక వీసాపై ఉండటం ఇక్కడ గమనించాలి. ట్యాంపరింగ్ సమాచారం తెలిసినందునే కేంద్ర మంత్రి గోపీనాథ్ ముండేను రోడ్డు ప్రమాదం రూపంలో హతమార్చారని ఇతను వింత ఆరోపణ చేశాడు. తన మిత్రుల ప్రాణాలు తీసి మతకలహాల్లో చనిపోయినట్టు చిత్రీకరించారని చెప్పుకొచ్చాడు. ఈ వ్యవహారంలో తానూ భాగస్వామినైనందున భారత ప్రభుత్వం వల్ల హాని ఉంది కాబట్టి అమెరికా ఆశ్రయం కల్పించాలని అతను కోరుతున్నట్టు సమాచారం.ఇమిగ్రేషన్ కోసమే సయ్యద్ షుజా ఈ డ్రామాకు పాల్పడినట్టు వేరే చెప్పనవసం లేదు. బీజేపీపై బురద చల్లే వారంతా తమ మిత్రులనుకునే కాంగ్రెస్ ఇటువంటి సంచలనం కోసమే ఎదురు చూస్తోంది. కాంగ్రెస్ ఎంపీ కపిల్ సిబాల్ మీడియా సమావేశానికి హాజరవడం షుజా ఆరోపణలకు ప్రాధాన్యత పెంచినట్టయింది. షుజా అనే వ్యక్తి ఎవరో తెలియదు. అతను చెబుతున్నది సాంకేతికంగా నిలబడుతుందో లేదో తెలియకున్నా మరుసటి రోజు మీడియా దీనికి విపరీత ప్రచారం కల్పించింది. అప్రమత్తమైన ప్రభుత్వరంగంలోని ఇసిఐఎల్ సంస్థ ప్రత్యక్షంగా గాని కన్సల్టెంటుగా కానీ షుజా అనే వ్యక్తి ఎవరూ తమ వద్ద పనిచేయలేదని ప్రకటించింది. ఢిల్లీలో పోలీసు ఫిర్యాదు చేసింది. ఇవిఎంల ట్యాంపరింగ్ అవకాశాలపై గతంలో కూడా అనేక ఆరోపణలొచ్చాయి. ఢిల్లీలో తను గెలవక ముందు అరవింద్ కేజ్రీవాల్ కూడా మెషిన్లను లొంగదీసుకోవచ్చని కొందరు ఇంజనీర్లతో ప్రదర్శన చేసి చూపించారు. ఎన్నికల సంఘం ఆయన ఆరోపణలను ఖండించి తమ సమక్షంలో నిరూపించాలని ఆహ్వానించింది. ఆ తర్వాత ఇసి బహిరంగ సవాలు విసిరి బహుమతిని కూడా ప్రకటించినా ఎవరూ ముందుకు రాలేదు. మరో పక్క కొత్త టెక్నాలజి అందుబాటు లోకి వస్తున్న కొద్దీ ఇసిఐల్ కూడా వాటిని ఆధునీకరిస్తూ వస్తోంది. ఇవిఎంల ప్రధాన ఉపయోగం ఏమిటంటే చెల్లని ఓట్లు అనేవి ఉండవు. బ్యాలెట్లతో జరిగిన ఎన్నికల్లో 23శాతం ఓట్లు చెల్లకుండా పోయేవి. కొన్ని వందల ఓట్లతో అభ్యర్థులు గెల్చిన సందర్భాల్లో చెల్లని ఓట్లు అంతకంటే ఎక్కువుండి ఫలితం తారుమారయిన ఉదంతాలెన్నో ఉన్నాయి. ఇవిఎంలలో అలాకాదు. ఓటర్ తన ఓటు వేసిన తర్వాత మెషిన్ దానికదే ఫ్రీజ్ అవుతుంది. ఇవిఎంల వల్ల కౌంటింగ్ కూడా వేగంగా పూర్తవుతుంది. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలకు బ్యాలెట్లతో ఓటింగ్ నిర్వహించాలంటే దాదాపు 10,000 టన్నుల పేపర్ అవసరమవుతుంది. పేపర్ తయారీకి చెట్లను నరకాల్సి ఉంటుంది.



- ఇవిఎంలలోని సర్క్యూట్ బోర్డు లెక్కలు చేయడానికి ఉపయోగించే సాధారణ క్యాలిక్యులేటర్ స్థాయిలో ఉంటుంది. ఓటర్ బటన్ నొక్కినప్పుడు అతను ఎంచుకున్న గుర్తు ఖాతాలో ఓటు నమోదవుతుంది. చివరకు ప్రతి గుర్తుపై ఎన్ని ఓట్లు పడ్డాయో మొత్తాన్ని చూపిస్తాయి. బస్సుల్లో కండక్టర్లు, కరెంట్ బిల్లు కలెక్టర్లు ఉపయోగించే చేతిలో ఇమిడే మెషీన్ల లాంటివే ఇవిఎంలు. టికెట్ ఇస్యూయింగ్ మెషిన్ల లోకి ఇంకొకరు బయటి సిగ్నల్స్ ద్వారా ప్రవేశించడం సాధ్యమా?
- గతంలో ఏ గుర్తుకు ఓటేసినా గెలిచిన పార్టీకి పడ్డాయిని ఆరోపించిన వాళ్లు నిరూపించలేక పోయారు.
- బయటి నుంచి ఇవిఎంలోకి వైఫై, లేదా రేడియా సిగ్నల్స్ ద్వారా ప్రవేశించాలంటే అందులో టూవే ట్రాన్స్ మీటర్ ఉంటేనే దానితో సంధానం సాధ్యమవుతుంది. ప్రతి ఇవిఎంకు ఇంటర్నెట్ కనెక్షన్ కూడా ఉండాలి. వాటికి నెట్ కనెక్టివిటీ ఇచ్చే అవకాశమే లేదు.
- మొబైల్ ఫోన్‌లోకి మన అనుమతి లేకుండా ఎవరూ కనెక్టు కాలేరు. అటువంటిది ఇవిఎంల లోకి వెళ్లి నియంత్రించడం ఎలా కుదురుతుంది?
- హ్యాకర్లు, ఫిషింగ్ మోసగాళ్లు మనకో మెసేజ్ పంపిస్తారు. దానిని ఓపెన్ చేస్తే తప్ప మన వివరాలు తెలుసుకోలేరు. ఫోన్ యాక్టివ్ మోడ్‌లో లేకున్నా, మనం స్పందించకున్నా హ్యాకింగుకు చాన్సే ఉండదు.
- ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న కంప్యూటర్‌ను బయటి నుంచి రిమోట్ మార్గంలో మరొకరు అదుపులోకి తీసుకోవచ్చు. అయితే దానికి మనం అంగీకరించాలి. మన కంప్యూటర్ స్లీప్ మోడ్‌లో ఉన్నా, షట్ డౌన్ చేసినా, మనం ఓకే చేయకున్నా రిమోట్లోకి మరొకరు తీసుకోలేరు.
- ఇవిఎం యంత్రాలు కంప్యూటర్లు కావు. వాటిలో విండోస్ లాంటి ఆపరేటింగ్ సిస్టం ఉండదు. మన కమాండ్స్‌ను కంప్యూటర్ స్వీకరించాలంటే ఆపరేటింగ్ సిస్టం తప్పని సరి.
- ఇంటర్నెట్ ప్రోటోకాల్ అడ్రస్ లేకుండా సిగ్నల్స్ రాకపోకలు చేయలేవు.
- బీజేపీ అనే కాదు ఏ రాజకీయ పార్టీ అయినా, ఏ గూఢచార సంస్థ అయినా ఇవిఎంలను బయటి నుంచి ట్యాంపర్ చేయలేవు. అలా చేసే అవకాశం ఉంటే చైనా హ్యాకర్లు, పాకిస్థాన్ ఐఎస్ఐ గూఢచార సంస్థ బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోగలిగేవి. ఎద్దుల బండికి గేర్లు, యాక్సిలరేటర్లు ఎలా ఉండవో ఇవిఎంలకు కూడా అంతే .
- ఇవిఎంల పనితీరును వ్యతిరేకిస్తున్నాయి కాబట్టి 2014లో రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించాలి. అప్పుడు ఇవిఎంలు వద్దని వాదించుకోవచ్చు.
- పోలింగు బూత్‌లోని ఎన్నికల సిబ్బంది తలుచుకుంటే ఇవిఎంలైనా పేపర్ బ్యాలెట్లున్నా రిగ్గింగ్ చేయగలుగుతారు. అందుకే యంత్రాలు సీల్ చేసే దాకా అభ్యర్థుల ఏజెంట్లు గమనిస్తూ ఉంటారు. వాళ్ల సంతకాలు కూడా తీసుకుంటారు.



–బి.టి.గోవిందరెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్, 9052472424

విజయపథం

‘సెట్స్’ తేదీల్లో మార్పులు

తెలంగాణలో వివిధ వృత్తివిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించనున్న పరీక్షల తేదీలను ఉన్నత విద్యామండలి మార్చింది. లాసెట్, పీఈసెట్, పీజీఈసెట్, ఎడ్‌సెట్ తేదీల్లో మార్పు చేసింది. ఎంసెట్, ఈసెట్, ఐసెట్లు మాత్రం గతంలో ప్రకటించిన తేదీల్లోనే జరుగుతాయని చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి తెలిపారు. సెట్స్ నిర్వహణ సంస్థ అయిన టీసీఎస్ సూచన మేరకు ఈ మార్పులు చేసినట్లు చెప్పారు. లాసెట్, పీజీ లాసెట్ మే 26కి బదులు మే 20నే నిర్వహిస్తామని తెలిపారు. పీఈ సెట్‌ను మే 20 నుంచి నిర్వహించాల్సి ఉండగా దాన్ని మే 15 నుంచి నిర్వహిస్తామని పేర్కొన్నారు. పీజీ ఈసెట్‌ను మే 27, 28, 29 తేదీల్లో నిర్వహించాల్సి ఉండగా, మే 28 నుంచి 31 వరకు నిర్వహిస్తామని వివరించారు. ఎడ్‌సెట్‌ను మే 30, 31 తేదీల్లో నిర్వహించేలా ముందుగా షెడ్యూల్ జారీ చేసినప్పటికీ మే 31నే పూర్తి చేసేలా మార్పులు చేసినట్లు వివరించారు. ఇటీవల ఆయా సెట్స్‌కు కన్వీనర్లను నియమించిన ఉన్నత విద్యామండలి జనవరి 24న వారితో పాటు ఆయా సెట్స్‌కు చైర్మన్లుగా వ్యవహరించే సంబంధిత యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్లతో సమావేశం నిర్వహించింది.


అన్ని పోటీ పరీక్షల కోసం..

అర్థమెటిక్ ప్రశ్నలు

1) ఒక పనిని 12 మంది మనషులు 20 రోజుల్లో పూర్తి చేయగలరు. అదే పనిని 15 మంది మనుషులు ఎన్ని రోజుల్లో పూర్తిచేయగలరు.
1) 12 2) 14 3) 16 4) 20

2) A ఒక పనిని 10 రోజుల్లో పూర్తిచేయగలడు. B అదే పనిని 12 రోజుల్లో పూర్తిచేయగలడు. ఇద్దరూ కలసి ఆ పనిని ఎన్ని రోజుల్లో పూర్తిచేయగలరు.
1) 5 రోజులు 2) 10 రోజులు
3) 5 (5)/11 రోజులు 4) 6 రోజులు

3) 10 మంది మనుషులు 20 బొమ్మలను రోజుకు 12 గంటల చొప్పున 12 రోజుల్లో తయారు చేస్తే అవే బొమ్మలను 24 మంది మనుషులు 32 బొమ్మలను రోజుకు 16 గంటల చొప్పున ఎన్ని రోజుల్లో తయారుచేస్తారు.
1) 2 రోజులు 2) 3 రోజులు
3) 6 రోజులు 4) 8 రోజులు



4) A మరియు B ఒక పనిని 3 రోజుల్లో పూర్తిచేస్తారు. B మరియు C అదే పనిని 9 రోజుల్లో పూర్తిచేస్తారు. అదే పనిని C మరియు A లు కలసి 12 రోజులో చేస్తే, ముగ్గురూ కలసి ఆ పనిని ఎన్ని రోజుల్లో పూర్తిచేయగలరు.
1) 3 15/19 రోజులు 2) 4 15/19 రోజులు
3) 4 1/2 రోజులు 4) 5 రోజులు

5) 6 మంది పురుషులు లేదా 8 మంది స్త్రీలు ఒక పనిని 86 రోజులలో పూర్తిచేయగలరు. అదే పనిని 14 మంది పురుషులు లేదా 10 మంది స్త్రీలు ఎన్ని రోజుల్లో పూర్తిచేయగలరు.
1) 12 రోజులు 2) 14 రోజులు
3) 15 రోజులు 4) 24 రోజులు

6) 5 మంది పురుషులు ఒక పనిని 2 రోజుల్లో మరియు ముగ్గురు బాలురు అదే పనిని 5 రోజుల్లో పూర్తిచేస్తే, 10 మంది పురుషులు మరియు ముగ్గురు బాలురు కలసి ఎన్ని రోజుల్లో ఆ పనిని పూర్తిచేయగలరు.
1) 5 రోజులు 2) 5/6 రోజులు
3) 4 రోజులు 4) 6 రోజులు

7) రెండు సంఖ్యల నిష్పత్తి 3:5. ఆ సంఖ్యలలో ప్రతి సంఖ్య నుండి 9ని తీసివేసిన ఆ సంఖ్యల నిష్పత్తి 12:23. అయిన ఆ సంఖ్యలలో పెద్ద సంఖ్య ఎంత
1) 44 2) 33 3) 66 4) 55

8) ఒక సంచిలో రూ.10, రూ.5, మరియు రూ.2, నోట్లు 2:3:5 నిష్పత్తిలో కలవు. ఆ సంచిలో మొత్తం 2025 రూ.లు వుండిన రూ.10 నోట్ల సంఖ్య ఎంత.
1) 60 2) 80 3) 75 4) 90

9) P:Q:R=2:3:4 అయిన P/Q : Q/R :R/P విలువ ఎంత
1) 8:9:24 2) 9:8:24 3) 24:8:9 4) 8:24:9

10) (a+b) : (a–b)= 5:3 అయిన $(a^2+b^2):(a^2-b^2)$ విలువ ఎంత
1) 17:15 2) 25:9 3) 4:1 4) 16:1

11) 4, 16 మరియు 7ల చతుర్థ అనుపాతం ఎంత
1) 28 2) 29 3) 22 4) 25

12) ఒక వ్యక్తి 30% ఓట్లను పొంది తన ప్రత్యర్థి చేతిలో 500 ఓట్లతో ఓడిపోయాడు. అయితే మొత్తం ఓటర్ల సంఖ్య ఎంత
1) 1100 2) 1200 3) 1250 4) 1500

13) ఒక పట్టణ జనాభా 352800. ఆ పట్టణ జనాభా సం.నకు 5% చొప్పున పెరిగితే రెండు సంవత్సరాల క్రితం ఆ పట్టణ జనాభా ఎంత
1) 320000
2) 340000
3) 360000
4) 380000

14) ఒక టేబుల్ ను 1500 రూ.లకు కొని 6% నష్టానికి అమ్మితే టేబుల్‌ని అమ్మిన వెల ఎంత
1) 1400 2) 1410 3) 1420 4) 1450

15) ఒక వ్యాపారి 1 రూ.కి 10 చాక్లెట్లను అమ్మితే 40% లాభం వచ్చును. అయితే అతడు ఆ చాక్లెట్లను 1 రూ.కి ఎన్ని కొన్నాడు
1) 12 2) 14 3) 16 4) 20

16) ఒక గడియారాన్ని 1440 రూ.కి అమ్మడం వలన 10% నష్టం వచ్చును.అదే గడియారం పై 10% లాభం రావాలంటే ఎంతకు అమ్మాలి (రూ.లలో)
1) 1760 2) 1800 3) 1600 4) 1850

17) విజయ్ 10 కలములను 11 రూ.కి కొని, 11 కలములను 10 రూ.కి అమ్మితే అతనికి వచ్చే లాభ / నష్ట శాతమెంత
1) 17 43/121 % 2) 18% 3) 17% 4)12%

18) ఒక వస్తువును రూ.2220కి అమ్మడం వల్ల 20% లాభమొస్తే అతడు ఆ వస్తువుని ఎంతకి కొన్నాడు
1) 1750 2) 1876 3) 1776 4) 1850

19) ఒక వస్తువును అమ్మిన వెలలో 2/3 వ వంతు కొన్న వెల అయితే ఆ వస్తువుపై వచ్చే లాభ/నష్ట శాతం ఎంత
1) 20% 2) 50% 3) 40% 4) 60%

20) 3 పంపులు రోజుకు 8 గంటల చొప్పున పనిచేసి ఒక ట్యాంక్‌ని 2 రోజుల్లో ఖాళీ చేయగలవు. నాలుగు పంపులు రోజుకు ఎన్ని గంటలు పనిచేసి ఒకరోజులో ఆ ట్యాంక్ ని ఖాళీ చేయగలవు
1) 9 2) 10 3) 11 4) 12

21) ఒక వ్యక్తి ప్రస్తుత వయస్సు అతని తల్లి వయస్సులో 2/5 వ వంతు.8 సంవత్సరాల తరువాత అతని వయస్సు అతని తల్లి వయస్సులో సగం అవుతుంది. ప్రస్తుతం అతని తల్లి వయస్సు ఎంత
1) 48 2) 40 3) 32 4) 36

22) 15 సంవత్సరాల తరువాత ఒక వ్యక్తి వయస్సు, 15 సం.రాల క్రితపు అతని వయస్సుకు 4 రెట్లు వుంటే అతని ప్రస్తుత వయస్సు ఎంత
1) 35 2) 30 3) 20 4) 25

23) రెండు చతురస్రముల చుట్టుకొలతలు 40 సెం.మీ. మరియు 32 సెం.మీ.. ఈ రెండు చతురస్రాల వైశాల్యముల బేధంనకు సమాన వైశాల్యము గల మూడవ చతురస్త్రం యొక్క చుట్టుకొలత ఎంత (సెం.లలో)
1) 24 2) 30 3) 16 4) 18

24) ఒక పాచికను దొర్లిస్తే 3 యొక్క గుణిజం రావడానికి సంభావ్యత ఎంత
1) 1/2 2) 1/3 3) 1/4 4) 1

25) రెండు పాచికలను ఒకేసారి దొర్లిస్తే వచ్చే సమన అంకెల జతల సంభావ్యత ఎంత
1) 1/(6) 2) 1/3 3) 1 4) 1/2

26) ఒక వృత్తం యొక్క వ్యాసం 12.5% పెరిగితే, ఆ వృత్త చుట్టుకొలతలో ఎంత శాతం పెరుగును.
1) 12.5% 2) 25% 3) 6.25% 4) 50%

27) 5 సెం.లు వ్యాసార్థం గల ఒక వృత్తంలో చతురస్రం వుంటే ఆ చతురస్ర వైశాల్యం ఎంత
1) 30 చ.సెం.లు 2) 40 చ.సెం.లు
3) 50 చ.సెం.లు 4) 60 చ.సెం.లు
(Hint: వృత్త వ్యాసము= చతురస్ర కర్ణం; చతురస్ర వైశాల్యం=1/2 x $(కర్ణం)^2$)

28) ఒక దీర్ఘచతురస్రాకారపు స్థలం యొక్క ఒక భుజం 15 మీ. మరియు ఒక కర్ణం 17 మీ. అయితే ఆ స్థలం యొక్క వైశాల్యం కనుగొనుము
1) 100 చ.మీ. 2) 140 చ.మీ.
3) 120 చ.మీ. 4) 150 చ.మీ.
(Hint: వెడల్పు= $\sqrt{కర్ణం^2-భుజం^2}$; వెడల్పు= 8 మీ.)

29) 6,8,4,7 మరియు 9లను ఉపయోగించి ఎన్ని 5 అంకెల సంఖ్యలను ఏర్పరవచ్చు
1) 60 2) 120 3) 240 4) 150
(Hint: 5!; 5 అంకెల సంఖ్యలు = 5 x 4 x 3 x 2 x 1 = 120)

సమాధానాలు: (1) 3, (2) 3, (3) 3, (4) 1, (5) 4, (6) 2, (7) 4, (8) 4, (9) 1, (10) 1, (11) 1, (12) 3, (13) 1, (14) 2, (15) 2, (16) 1, (17) 1, (18) 4, (19) 2, (20) 4, (21) 2, (22) 4, (23) 1, (24) 2, (25) 1, (26) 1, (27) 3, (28) 3, (29) 2.

– సి. జయప్రకాశ్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

మీలో సాధారణ స్కిల్స్ ఉన్నాయా..?

పోటీ ప్రపంచంలో ముందుకు దూసుకు వెళ్లాలంటే... ఉన్న అర్హతలే సరిపోవు. తాము న్న రంగం నుంచి గానీ, ఉద్యోగం నుంచి గానీ మారాల్సి వచ్చినప్పడో, ఏదైనా కారణాల వల్ల తొలగించబడితేనో ఇంకా ఉపాధికో, ఉద్యోగానికో అవసరమైన అర్హత, నైపుణ్యం కలిగి ఉండాలంటోంది నేటి యువత. అందుకోసం అవసరమైన ప్రణాళికను ముందుగానే రూపొందించుకుంటే మేలు చేకూరుతుందని అభిప్రాయపడుతోంది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో కొలువులూ, రంగాలూ మారుతున్న యువత సంఖ్య పెరుగుతోంది. అవసరాలో, ఆసక్తో వారిని ఆ విధంగా ప్రేరేపిస్తోంది. కొన్నిసార్లు అనివార్యంగానూ ఇతర సంస్థలోకో, రంగంలోకో జంప్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు చెబుతున్నారు.



అమెరికాలోని ఒక కంపెనీలో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి గతంలో ఫైనాన్స్ అడ్వయిజర్‌గా వుండేవాడు. ఆ మధ్య అక్కడ ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల వేతనం తగ్గించారు. అదీ సమయానికి అందక ఇబ్బంది పడాల్సొచ్చింది. ఆ కొద్దిపాటి వేతనంతో అక్కడ బతకడం కష్టం. అందుకే ఇక్కడే ఏదైనా ఉద్యోగం చూసుకుందామని ఇండియా వచ్చాడు. అయితే తన అర్హతకూ, స్కిల్స్‌కూ తగిన ఉద్యోగం ఇక్కడ దొరుకుతుందన్న నమ్మకం అతనికి కుదరలేదు. అందుకే ఐదారు రంగాలకు సంబంధించిన స్కిల్స్ పెంచుకునేందుకు అధ్యయనం చేశాడు. అయితే ఇలాంటి పరిస్థితి వస్తే ఎదుర్కోవడానికి ఈతరం యువత ముందు జాగ్రత్త తీసుకుంటోంది. తమ రంగంతో పాటు ఇతర రంగాల పట్ల కనీస పరిజ్ఞానమో, అవసరమైతే లోతైన అవగాహనో పెంచుకుంటోంది. అన్ని వృత్తుల్లోనూ, అన్ని రంగాల్లోనూ రాణించేందుకు అవసరమైన స్కిల్స్‌ను పెంచుకుంటున్నారు. దానికి ‘ట్రాన్స్‌ఫర్‌బుల్ స్కిల్’ అనే పేరు కూడా పెట్టారు.

ఇవన్నీ ఉండాలి..

కమ్యూనికేషన్ స్కిల్స్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ స్కిల్స్, పబ్లిక్ రిలేషన్ స్కిల్స్, టైమ్ మేనేజ్‌మెంట్ స్కిల్స్, టీచింగ్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్, మెయింటెన్స్ స్కిల్స్ అవసరాన్ని బట్టి ఇంకా ఇతర స్కిల్సూ అవసరమవుతాయి.

కమ్యూనికేషన్ స్కిల్స్

ఎవ్వరితోనైనా చక్కగా స్పష్టంగా, అర్థమయ్యేలా, ఆకట్టుకునేలా మాట్లాడగలిగే నైపుణ్యం ఉండాలి. ఎదుటివారు చెప్పేది ఎంత రిస్కుతో కూడినదైనా ఓపికగా, సహనంతో విని, వారిని మెప్పించే విధంగా సమాధానం ఇవ్వగలగాలి.

బడ్జెట్ మేనేజ్‌మెంట్ స్కిల్స్

పరిస్థితిని బట్టి, నష్టం చేకూరని విధంగా వనరులనూ, డబ్బులనూ ఎలా వినియోగించుకోవాలో దీని వల్ల తెలుస్తుంది. సంస్థగానీ, కంపెనీగానీ లాభాల్లో నడవడానికి ఇది ఎంతో అవసరం.

పబ్లిక్ రిలేషన్ స్కిల్స్

తాము న్న రంగంలో గానీ, ఉద్యోగంలో గానీ ప్రజాసంబంధ వ్యవహారాల గురించి అవగాహన కలిగి ఉండాలి. ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రణాళికలు రూపొందించాలి. నలుగురిలో కలిసిపోయే తత్వం అలవర్చుకోవాలి.

టైమ్ మేనేజ్‌మెంట్ స్కిల్స్

చేసిన పనికి సమయమూ, సందర్భమూ ఉండాలి. అలా లేకపోతే దానికంత ప్రాధాన్యం ఉండదు. అందుకే ఎంత హోం వర్క్ అయినా నిర్దేశిత సమయంలో, అవసరమైతే అంతకంటే ముందే పూర్తిచేసేలా ప్లాన్ చేయాలి. ఏ విషయాన్నయినా చక్కగా చెప్పే నైపుణ్యం, చేసే నైపుణ్యం అందకు ఆదరణ లభించేలా ప్రణాళికా తయారు చేసే నైపుణ్యంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా స్కిల్స్ డెవలప్ చేసుకోవాలి. అదే అన్నింటికీ అదనపు అర్హత చేకూరుస్తుంది.

రైటింగ్ స్కిల్స్

చక్కగానూ, తప్పుల్లేకుండానూ రాసే నైపుణ్యం ఉండాలి. సందర్భానికి తగ్గట్లుగా నివేదికలు రూపొందించే భాషా పరిజ్ఞానం ఉంటే అది సాధ్యమవతుంది. బ్రోచర్లకూ, వెబ్ పేజీలకూ, నివేదికలకూ, ప్రకటనలకూ ఇలా రాసే సబ్జెక్టును బట్టి కూడా అందులో నైపుణ్యమూ, సమయస్ఫూర్తి ప్రదర్శించాల్సి ఉంటుంది.

టీచింగ్ స్కిల్స్

నేర్చుకున్న విషయాలను ఇతరులకు వివరించాలి. కేవలం వివరణే కాదు అందులో ఎదుటి వారిని మెప్పించే గుణం ఉండాలి.

మెయింటెన్స్ స్కిల్స్

తమ వృత్తికి సంబంధించిన బాధ్యతలు అప్పగిస్తే వాటిని మెయింటెనెన్స్ చేసే సామర్థ్యం సంపాదించుకోవాలి. సమయస్ఫూర్తి ప్రదర్శించాలి. ఈ స్కిల్స్ అన్నీ మీలో వుంటే చాలు ఏ కెరీర్‌లోనైనా రాణించవచ్చు.

GENERAL MEDICINE & SURGERY

1. The simple most effective method for reducing the risks of stasis of pulmonary secretions is
a) Second hourly position change
b) Frequent suctioning
c) Chest physiotherapy
d) Deep coughing and breathing exercises

2. What is the effect of an antipyretic?
a) Reduce vomiting b) Reduces pain
c) Reduces fever d) Reduces allergies

3. The volume of blood pumped by the heart during one minute is called....
a) Cardiac output b) Stroke volume
c) Bread pressure d) Heart rate

4. What is the normal partial pressure of carbon dioxide in arterial blood? (mm Hg)
a) 25 – 35 b) 35 – 45
c) 45 – 55 d) 55 – 65

5. What is the equipment that indirectly measures arterial oxygen saturation?
a) Pulse Oximeter b) ABG analyzer
c) B.P cuff d) Monitor

6. What is the term used to denote regular, abnormally slow respirations?
a) Bradycardia b) Tachycardia
c) Tachypnea d) Bradypnea

7. How many drops in a standard drip set makes one ml.?
a) 10 b) 15 c) 20 d) 60

8. The prescription orders 0.125 mg digoxin orally. Tablets containing 0.25 mg is available. How many tablets will you administer?
a) 1/2 b) 1/3 c) 1/4 d) 1

9. A patient who is receiving intravenous fluids develops tenderness, warmth, erythema and pain at the infusion site. Which of the following conditions will you suspect?
a) Induration b) Extravasation
c) Embolism d) Phlebitis

10. Which of the following is intravascular fluid?
a) Lymph b) Pleural fluid
c) Plasma d) Synovial fluid

11. If the serum potassium level is less than normal, the condition is known as –
a) Hypokalemia b) Hyperkalemia
c) Hyponatremia d) Hypernatremia

12. How much sodium is normally present in the extra cellular fluid? (in MEq/L).
a) 125–135 b) 135–145
c) 145–155 d) 155–165

13. Which of the following is an isotonic solution?
a) Lactated Ringers
b) Half –Normal Saline
c) Onethird Normal Saline
d) Mannitol

14. Thousand ml. of Normal Saline is to be infused in 8 hours. What should be the rate of flow per minute?
FORMULA= Total volume to be infused X drops factor
Time in minutes
a) 35 b) 37 c) 40 d) 42

15. A patient admitted with vomiting, has the following arterial blood gas levelspH 7.30; PaCO2 36 mm Hg; Pa O2 92mm Hg; and HCO3 18; what is the acid base imbalance that is present?
a) Metabolic alkalosis
b) Metabolic acidosis
c) Respiratory alkalosis
d) Respiratory acidosis

16. Which of the following is a first line drug used for pain management?
a) Acetaminophen b) Clonidine
c) Morphine d) Ketamine

17. Which of the following is the organism that causes peptic ulcer disease?
a) Staphylococcus
b) Coryne bacterium
c) Helicobacter pylori
d) Streptococcus

18. Which of the following nutrients helps for tissue repair?
a) Vitamin b) Fat
c) Carbohydrate d) Protein

19. Which of the following patient activities helps to relax the external anal sphincter, while administering enema?
a) Separating the buttocks
b) Lubricating the catheter tip
c) Inserting the catheter slowly
d) Breathing out through the mouth

20. What length of the catheter tip should be inserted into the rectum, for giving enema to an adult patient?
a) 56 cm b) 67.5 cm c) 7.510 cm d) 1012cm

21. Which of the following is a common cause of orthostatic hypotension in a bedridden Patient?
a) Increased autonomic response
b) Decreased circulating blood volume
c) Increased cardiac output
d) Decreased blood pooling

22. Which of the following minerals should be taken by a child suffering from rickets?
a) Potassium b) Calcium c) Sodium d) Iron

23. Which of the following drugs will be administered to treat anaphylaxis?
a) Atropine b) Sodium bicarbonate
c) Digoxin d) Epinephrine

24. Which of the following symptoms should be watched for in a patient receiving a loop diuretic?
a) Restlessness and agitation
b) Paresthesias
c) Increased blood pressure
d) Weak irregular pulse.

25. Which of the following should be watched for in a patient who has just undergone a total thyroidectomy?

నర్సింగ్ పోటీ పరీక్షల కోసం

నర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షల కోసం ఈ ప్రశ్నలు తయారు చేయడమైనది. జనరల్ మెడిసిన్ & సర్జరీ విభాగం నుంచి ప్రశ్నలు, సమాధానాలు, ఇతర అబ్రివేషన్లు, టెర్మినాలజీ అందిస్తున్నాం.



a)Weight gain
b) Depressed reflexes
c) Positive chvostek sign
d) Personality changes.

26. Which of the following is an earliest manifestation of inadequate oxygenation?
a) Diaphoresis b) Cyanosis
c) Restlessness d) Hypotension

27. Which of the following helps to identify flail chest in a patient with chest trauma:
a) Multiple rib fractures seen in Xray
b) Decreased movement of chest wall
c) Tracheal deviation
d) Paradoxic chest movement during respiration.

28. Which of the following is an intervention for a patient with chronic obstructive pulmonary disease?
a) Pursedlip breathing
b) Chronic steroid therapy
c) High flow oxygen
d)High Carbohydrate diet

29. Which of the following conditions is caused by elevated intra ocular pressure?
a) Glaucoma b) Cataract
c) Strabismus d) Myopia.

30. Which of the following drugs provide relief of anxiety and decreases both preload and after load?
a) Amrinone b) Morphine sulphate
c) Furosemide d)Dobutamine

31. When caring for a client with continuous bladder irrigation, the nurse should.
a) Record output every hour
b) Monitor urinary speific gravity
c) Subtract irrigant from output to determine urine volume
d) Include irrigating solution in any 24 hour urine tests order

32. Which of the following drug may be given to reduce increase intracranial pressure?
a) Mannitol b) Scopalamine
c) Lanoxin d) Calmpose

33. The major treatment for ascities calls for:
a) Increased potassium
b) High protein c) Restricted fluids
d) Restricted sodium

34. A nurse is administering oxygen to apatient who has hypoxemia and hypercarbia. Which oxygen delivery system is appropriate for this patient?
a) Nonbreather mask
b) Nasal cannula at 2L/min
c) Nasal cannula at 2L/min
d) Simple facemask at 5L/min

35. The nurse is suctioning a patient with an endotracheal tube. Which of the following is a correct technique for this procedure?
a) Suction for 5 seconds
b) Apply suction during insertion
c) Suction the mouth before suctioning the airway
d) Hyperoxygenate before and after suctioning

36. A nurse is caring for a patient who had a surgical placement of a tracheostomy 48 hours ago. What should the nurses initial action be if tube dislodgment occurs?
a) Reinsert the tube and notify the physician
b) Place a 4x4 sterile gauze over the stoma to prevent infection
c) Obtain the patient's vital signs
d) Ventilate the patient using a manual resuscitation bag as another nurse notifies for help from the resuscitation team

37. A nurse is monitoring a patient who has a chest tube drainage system and notices that there is gentle bubbling in the suction control chamber. What is the appropriate nursing action for this scenario?
a) Document this finding.
b) Check to see if the chest tube is blocked or kinked
c) Check for an air leak
d) Notify the physician immediately

38. A patient diagnosed with brain tumor was scheduled for craniotomy. In preventing the development of cerebral edema after surgery, the nurse should expect the use of:
a) Diuretics b) Antihypertensive
c) Steroids d) Anticonvulsants

39. Halfway through the administration of blood, the female client complains of lumber pain. After stopping the nurse should:
a) Increase the flow of normal saline
b) Assess the pain further
c) Notify the blood bank
d) Obtain vital signs.

40. A nurse knows that the positive diagnosis foe HIV infection is made based on which of the following:
a) A history of high risk sexual behaviors.
b) Positive ELISA and western blot tests
c) Identification of an associated opportunistic infection
d) Evidence of extreme weight loss and high fever

41. A client is admitted to the hospital with Benign Prostate Hyperplasia, the nurse most relevant assessment would be:
a) Flank pain radiating in the groin
b) Distention of the lower abdomen
c) Perineal edema
d) Urethral discharge

42. Nurse receives emergency laboratory results foe a client with chest pain and immediately informs the physician. An increased myoglobin level suggests which of the following?
a) Liver disease b) Myocardial damage
c) Hypertension d) Cancer

43. A client has been diagnosed with hypertension. The nurse priority nursing diagnosis would be:
a) Ineffective health maintenance
b) Impaired skin integrity
c) Deficient fluid volume
d) Pain

44. The nurse teaches the client with angina about common expected side effects of nitroglycerin including:
a) High blood pressure
b) Stomach cramps
c) Headache d) Shortness of breath

45. The nurse monitors for changes in which of the following physiologic functions in a patient diagnosed with aplastic anemia?
a) Bowel function
b) Peripheral sensation
c) Bleeding tendencies
d) Intake and out put

46. Aplastic is scheduled for elective splenectomy. Before the clients goes to surgery, the nurse in charge final assessment would be:
a) Signed consent b) Vital signs
c) Name band d) Empty bladder

ANS: **1. A, 2. C, 3. A, 4. B, 5. A, 6. D, 7. C, 8. A, 9. D, 10. C, 11. A, 12. B, 13. A, 14. D, 15. B, 16. A, 17. C, 18. D, 19. D, 20. C, 21. B, 22. B, 23. D, 24. D, 25. C, 26. C, 27. D, 28. A, 29. A, 30. B, 31. C, 32. A, 33. D, 34. B, 35. D, 36. D, 37. A, 38. C, 39. A, 40. B, 41. B, 42. B, 43. A, 44. C, 45. C, 46. B**

(ఇంకా వుంది)



– స్వాతి శ్రీనివాస్
నర్స్ ఎడ్యుకేటర్,
కిమ్స్, కొండాపూర్

సింపుల్ మేకప్ కిట్

కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు రెండు మూడు పనులకు ఉపయోగపడే వస్తువులు మేకప్ కిట్‌లో ఉండేలా చూసుకోవాలి. అవేంటో తెలుసుకుందాం..

లిప్స్టిక్: బ్లష్‌గా కూడా ఉపయోగించేందుకు వీలుండే లిపిస్టిక్స్‌ని తీసుకెళ్లాలి. కళ్లు పెద్దవిగా కనిపించేందుకు కనుపాపలు, కళ్ల చుట్టూరా చక్కగా దిద్దుకోవాలి.

హైబ్రో పెన్సిల్: చివరలో బ్రష్ ఉన్న వాటర్ ప్రూఫ్ కనుబొమ్మల పెన్సిల్‌ను ఎంచుకోవాలి. దీన్ని కనుబొమ్మలను సరిదిద్దడానికి, కాటుక అద్దుకోడానికి కూడా వాడొచ్చు.

పెట్రోలియం జెల్లీ: ఇది కనుబొమ్మలకు జెల్‌గాను, చాప్‌స్టిక్‌గానూ ఉపయోగపడుతుంది.

కాటుక: దీన్ని లిక్విడ్ లైనర్‌గా కూడా వాడొచ్చు. బ్రష్ ఉన్న కళ్ల లైనర్‌ను తీసుకుంటే మంచిది.

రోజ్ వాటర్: మేకప్ వేసుకొనే ముందు రోజ్ వాటర్‌ను టోనర్‌గా ఉపయోగించండి. మేకప్ తీసేసేందుకు కూడా ఈ వాటర్‌ను వాడొచ్చు.



హై నెక్‌తో హైలుక్





చీరకు మ్యాచింగ్ జాకెట్టు మాత్రమే ఉంటే సరిపోదు. ఆ జాకెట్టు కుట్టు ఒద్దికగా, ఒంటికి హత్తుకున్నట్టు ఉండాలి. అంతకుమించి కొత్త మోడల్ ఉండి తీరాలి. అప్పుడే చీర కట్టు చూడముచ్చటగా ఉంటుంది. జాకెట్టు ఇలాగే కుట్టించుకోవాలనే సంప్రదాయానికి చెల్లుచీటీ ఇచ్చేయండి. అంతే కాకుండా పెళ్లిళ్ల సీజన్‌లో ఒక్కోసారి ఒక్కో ట్రెండ్ చక్కర్లు కొడతాయి. పట్టుచీరలు అనగానే బ్లౌజుపై మగ్గం వర్క్, మిర్రర్ వర్క్.. అంటూ రకరకాల ఎంబ్రాయిడరీలు గ్రాండ్‌గా హల్‌చల్ చేస్తుంటాయి. అవేవీ లేకుండా సింపుల్ హైనెక్‌తో ఇలా హైగా కనిపించవచ్చు.



చీర రంగులోనే బ్లౌజ్ ప్యాటర్న్ ఉండేలా చూసుకోవాలి. దీనికి హై నెక్ పెట్టించాలి. చేతులకు అంచు వేయిస్తే చాలు. చెవులకు పెద్ద పెద్ద జూకాలు, మెడలో ఒక చోకర్ హారం లేదంటే లాంగ్ హారం అదీ కాస్త వెడల్పుగా ఉండేది ధరిస్తే చాలు మహారాణి కళ వచ్చేస్తుంది. చీరకు పూర్తి కాంట్రాస్ట్ కలర్ ఫ్యాబ్రిక్ తీసుకొని హై నెక్‌తో డిజైన్ చేయించుకుంటే చాలు. వేరే ఎంబ్రాయిడరీ అవసరమే లేదు. చెవులకు పెద్ద పెద్ద హ్యాంగింగ్స్ లేదా బుట్టలు పెట్టేకుంటే మెడలో ఏం ధరించకపోయినా గ్రేస్‌గా కనిపిస్తారు.

గంధం రంగు చీరలకు ఎరుపు రంగు బెనారస్ క్లాత్ లేదా రా సిల్క్ క్లాత్‌తో డిజైన్ చేసిన హైనెక్ బ్లౌజ్ వేసుకుంటే చాలు. మెడలో





గ్రాండ్‌గా కనిపించే టెంపుల్ అభరణాలు అలాగే చెవులకు పెద్ద పెద్ద బుట్టాలు అలంకరించుకుంటే వివాహ వేడుకలో గ్రాండ్‌గా వెలిగిపోతారు. పట్టుచీర అంచు రంగులో గ్రాండ్‌గా కనిపించేందుకు బెనారస్ పట్టు ఫ్యాబ్రిక్ బాగుంటుంది. అలాగే కలంకారీ ఫ్యాబ్రిక్ బాగా నప్పుతాయి. హైనెక్ బ్లౌజ్‌తో ధరిస్తే సింపుల్ లుక్ అనిపిస్తూ హై ఫై ఫ్యాషన్ జాబితాలో ఉన్నారన్న కితాబు పొందవచ్చు. హై నెక్ వల్ల ఆభరణాల అలంకరణ అవసరం ఉండదు. నేటి తరం అమ్మాయిలు కోరుకునే గొప్ప స్టైల్‌గా హైనెక్ బ్లౌజ్ నిలిచియింది.









అందానికి కఫ్తాన్



పాత కొత్త కలయికలతో ఫ్యాషన్ ప్రపంచంలో రోజుకో వెరైటీ పుట్టుకొస్తోంది. కేవలం మనదేశ సంప్రదాయాలే కాకుండా వివిధ దేశాల ఫ్యాషన్‌ను కూడా అనుకరిస్తున్నారు. అందులో భాగంగానే టర్కీ స్టైల్‌ని ఫ్యాషన్‌గా అనుసరిస్తున్నారు. డ్రెస్ స్టైలిష్‌గా ఉంటూనే, సౌకర్యంగా ఉంటాయి. ఈ రెండు కఫ్తాన్ సొంతం. అందుకే యంగ్‌ఏజ్ వాళ్లే కాదు అమ్మలు కూడా కఫ్తాన్ని ఇష్టపడి ధరిస్తున్నారు. క్యాజువల్ వేర్ నుంచి కలర్‌ఫుల్ పార్టీ వరకు కఫ్తాన్ రాణిస్తుంది. పొడవు కఫ్తాన్ని కుట్టేస్తే పగలే కాదు రాత్రి పూట ధరించడానికి వీలుగా నైట్ వేర్ అవుతుంది. అంటే మ్యాక్సీ కఫ్తాన్ అన్నమాట. టర్కీలో కొన్నేళ్ల క్రితమే మొదలైన ఈ స్టైల్ ఇప్పుడు మన దగ్గర కొత్తగా రూపుకట్టింది. అతివలకు సౌకర్యవంతమైన డ్రెస్‌గా పేరొందింది. అందంలో అన్నింటా తానే ముందుంటానంటోంది కఫ్తాన్!













బామ్మ చిట్కాలు

- వంటగదిలో మూలలలో, అక్కడి అల్మారాల్లో కాస్త బోరిక్ పౌడరు చల్లితే బొద్దింకల బెడద తీరుతుంది.
- మీ ఇంట్లో బల్లుల బెడద ఉంటే ఒక్కో గదిలో ఒక నెమలి ఈకను వేలాడ కడితే బల్లులు పారిపోతాయి.
- పాల గిన్నెలో ఒక చెంచా వేసి సన్నని సెగ మీద కాస్తే పాలు అడుగంటవు.
- ఇంట్లో దోమలు ఎక్కువగా ఉంటే 5 పచ్చకర్పూరం బిళ్ళలను కప్పు నీళ్ళలో వేసి అన్ని గదుల్లో పెడితే దోమలు పారిపోతాయి.
- ఉల్లిపాయలు పాడు కాకుండా ఉండాలంటే ఒక్కో పాయను కాగితంలో చుట్టి గాలి, వెలుతురూ పడని చోట పెట్టాలి
- బియ్యం డబ్బాలో పేపరులో చుట్టిన బోరిక్ పౌడర్ ఉంచినా లేదా గుప్పెడు పుదీనా ఆకులు వేసినా ఆ బియ్యానికి పురుగు పట్టదు.
- బట్టల మీద పడిన టీ, కాఫీమరకలు పోవాలంటే ఆ మరకలను ఉప్పుతో రుద్ది ఉతకాలి.
- గుడ్డు పగిలి సొన కారితే వెంటనే దానిపై ఉప్పు చల్లి 2 నిమిషాలు ఆగి టిష్యుపేపర్ తో తుడిస్తే పూర్తిగా పోతుంది. వాసన కూడా రాదు.
- కార్పెట్ మీద మొక్కజొన్న పిండి చల్లి తరువాత వ్యాక్యూమ్ క్లినర్ తో శుభ్రం చేస్తే దుమ్ము పూర్తిగా పోయి కొత్తదానిలా మెరుస్తుంది.

మువన్నెల రుచులు

సమరయోధులు స్వాతంత్ర్యాన్ని తెచ్చారు. రాజనీతిజ్ఞులు రాజ్యాంగాన్నిచ్చారు. మన దేశం, మన పాలన, మన వేడుక. రేపు రిపబ్లిక్ డే. ప్రతి హృదయం నిండా... మూడు రంగులే. మనకు మాత్రం... మూడు రంగులతో పాటు... ఆరు రుచులు.

హ్యాపీ రిపబ్లిక్ డే!



తిరంగా పులావ్

మూడురంగుల వంటకాలు తయారు చేసుకుంటున్నాము కదా. మరి ఇవాళ ఏం చేద్దామంటారు?? అన్నం చేస్తే ఎలా ఉంటుంది.. ఇది కూడా చాలా ఈజీ .. మూడు ఆకర్షణీయమైన రంగులతో ఏంతో అందంగా ఉంటుంది..

కావలసిన పదార్ధములు

వండిన అన్నం 3 గ్లాసులు, ఉల్లిపాయ 2, పచ్చిమిర్చి 8, పుదీనా 1 కట్ట, టమాటాలు 2, పసుపు చిటికెడు, పుదీనా ఆకులు 8, యాలకులు 6, లవంగాలు 8, దాల్చిన చెక్క 2 అంగుళం సైజు ముక్కలు, షాజీరా 2 టీస్పూన్లు, అల్లం వెల్లుల్లి ముద్ద 1 టీస్పూన్, జీలకర్ర 1/4 టీస్పూన్, నూనె 4 టేబుల్ స్పూన్లు.

తయారు చేయు విధానం

- టమాటాలను చిన్నముక్కలుగా కట్ చేసుకుని మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. పుదీనా ఆకులు శుభ్రంగా కడిగి రెండు పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బుకోవాలి. అన్నాన్ని మూడు సమభాగాలుగా చేసుకోవాలి. ప్యాన్ లో కొద్దిగా నూనె వేడి చేసి సన్నగా తరిగిన ఉల్లిపాయలు కొన్ని వేసి మెత్తబడేవరకు వేయించాలి. ఇందులో సగం అల్లం వెల్లుల్లి ముద్ద, పుదీనా ఆకులు, పసుపు కొద్దిగా గరం మసాలా వేసి వేపాలి. ఇందులో టమాట రసం వేసి మరిగించాలి. తర్వాత ఒక భాగం అన్నం, తగినంత ఉప్పు వేసి కలిపి కొద్దిసేపు వేయించి తీసిపెట్టుకోవాలి. ఇది టమాటా రైస్.

ప్యాన్ శుభ్రం చేసుకుని వేడి చేసి కొద్దిగా నూనె వేసి వేడి చేయాలి. ఇందులో సన్నగా తరిగిన ఉల్లిపాయలు ముక్కలు,

- నిలువుగా కట్ చేసిన పచ్చిమిర్చి, సన్నగా కట్ చేసుకున్న అల్లం ముక్కలు, కొద్దిగా గరం మసాలా దినుసులు వేసి రెండు నిముషాలు వేపాలి. తర్వాత ఇందులో ఇంకో భాగం అన్నం, తగినంత ఉప్పు వేసి కలుపుతూ వేయించాలి. రెండు నిముషాలు వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. ఇది జీరా రైస్.
- ప్యాన్ శుభ్రం చేసి మిగిలిన నూనె వేసి ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేసి మెత్తబడేవరకు వేయించాలి. ఇందులోగరం మసాలా దినుసులు, అల్లం వెల్లుల్లి ముద్ద, పసుపు వేసి కొద్దిగా వేయించాలి. తర్వాత రుబ్బి పెట్టుకున్న పుదీనా ముద్దను వేసి రెండు నిముషాలు వేయించాలి. ఇప్పుడు మిగిలిన అన్నం, తగినంత ఉప్పు వేసి కలుపుతూ కొద్దిసేపు వేయించాలి. బాగా కలిసాక దింపేయాలి. ఇది పుదీనా రైస్. ఒక ప్లేటులో ముందుగా ఆకుపచ్చ పుదీనా రైస్, పక్కన జీరా రైస్, ఎర్రని టమాటా రైస్ పెట్టి నిమ్మకాయ, ఉల్లిపాయ చక్రాలతో అలంకరించి సర్వ్ చేయాలి.



మువన్నెల హల్వా

కావలసినవి పదార్ధములు

బొంబాయి రవ్వ 3 కప్పులు, పంచదార 4 కప్పులు, యాలకుల పొడి 1 టీస్పూన్, క్యారట్ రసం 2 టీస్పూన్లు, పాలకూర రసం లేదా పిస్తా రంగు చిటికెడు, పాలు 3 టీ స్పూన్లు, నెయ్యి 5 టీస్పూన్లు

తయారు చేసే విధానం :

సగం నెయ్యి వేడి చేసి రవ్వను దోరగా వేయించాలి. దానిని మూడు భాగాలుగా చేసుకోవాలి. పంచదార కూడా మూడు భాగాలు చేసుకోవాలి. ప్యాన్‌లో కొద్దిగా నెయ్యి వేడి చేసి ఒక భాగం రవ్వ వేసి వేయిస్తూ అరకప్పుడు నీళ్లు పోయాలి. రవ్వ ఉడుకుతుండగా పంచదార, పాలకూర రసం లేదా పిస్తా గ్రీన్ రంగు వేసి కలపాలి. రవ్వ మొత్తం ఉడికి దగ్గరపడ్డాక చిటికెడు యాలకుల పొడి కలిపి నెయ్యి రాసిన పళ్లెంలో వేసి వెడల్పుగా పరవాలి లేదా ఒక పక్కకు సర్ది పెట్టాలి. తర్వాత వేరే ప్యాన్‌లో మరి కొంచెం నెయ్యి వేడి చేసి ఇంకో భాగం రవ్వ వేసి అరకప్పుడు నీళ్లు పోసి ఉడికించాలి. రవ్వ ఉడుకుతుండగా పాలు, పంచదార వేసి కలపాలి. మొత్తం రవ్వ ఉడికాక చిటికెడు యాలకుల పొడి కలిపి ఇంతకు ముందు వేసిన రవ్వ పైన లేదా పక్కన సమానంగా సర్దాలి. ప్యాన్ కడిగి నెయ్యి వేడి చేసి మిగిలిన రవ్వ వేసి అరకప్పుడు నీళ్లు పోయాలి. ఉడుకుతుండగా క్యారట్ రసం లేదా కేసర్ రంగు, పంచదార వేసి కలపాలి. మొత్తం దగ్గరపడ్డాక యాలకుల పొడి కలిపి ఇంతకు ముందు వేసిన ప్లేట్లోనే తెల్లరంగు హల్వాపైన లేదా పక్కన ఈ ఎరుపు రంగు హల్వా వేయాలి. చల్లారాక ముక్కలుగా కట్ చేసుకోవచ్చు. ఈ హల్వాను పక్క పక్కన పెట్టొచ్చు లేదా ఒక రంగుపైన ఇంకో రంగు రవ్వను పరవొచ్చు. మధ్యలో పిస్తా లేదా జీడిపప్పు పొడితో చక్రంలా వేసి అలంకరించాలి.



రంగు రంగుల పూరీలు

మనం మువ్వన్నెల రుచులను ఆస్వాదిస్తున్నాం కదా. మరి ఇవాళ ఏం చేద్దామంటారు?? అందరికి ఇష్టమైన పూరీని రంగుల్లోకి మార్చేద్దామా?

కావలసిన పదార్ధములు

గోధుమ పిండి 3 కప్పులు, బీట్ రూట్ రసం 2 టీస్పూన్లు, పాలకూర రసం 2 టీస్పూన్లు, జీలకర్ర 1 టీస్పూన్, ఉప్పు తగినంత, నూనె వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం

గోధుమ పిండిలో కొద్దిగా ఉప్పు, జీలకర్ర వేసి కలిపి మూడు భాగాలు చేసుకోవాలి. ఒక దాంట్లో బీట్ రూట్ తురిమి గట్టిగా పిండితే వచ్చే రసం కలిపి, తగినన్ని నీళ్లు పోసి పూరీ పిండిలా తడుపుకోవాలి. ఒక భాగంలో ఏమీ కలపకుండా అలాగే నీళ్లు చల్లుకుంటూ పూరీపిండిలా తడుపుకోవాలి. మూడో భాగంలో పాలకూర వేడినీళ్లలో వేసి మెత్తగా గ్రైండ్ చేసి రసం తీసుకుని పిండిలో కలిపి కొద్దిగా నీళ్లు చల్లుకుంటూ తడిపి పెట్టుకోవాలి. అన్నీ పిండి ముద్దలు మూతపెట్టి అరగంట అలాగే ఉంచాలి. తర్వాత తీసి బాగా మర్ధనా చేసి చాలా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. ఒక్కో రంగు పిండి ముద్దను తీసుకుని మూడు రంగులు కలిపి ఒకే ఉండలా చేసి పూరీలా వత్తుకుని వేడి నూనెలోకాల్చుకోవాలి. ఈ రంగుల పూరీలను కుర్మా లేదా ఏదైనా కూరతో సర్వ్ చేయాలి.

బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు శ్రేష్టం

తల్లిపాలు శ్రేష్టమైనవి. ఎంతో ముఖ్యమైన సంపూర్ణ పౌష్టిక ఆహారం. తల్లికి బిడ్డకు ఆరోగ్యవంతమైనది. ఇద్దరి మధ్య మంచి అనుబంధాన్ని పెంచుతంది. శిశువు జన్మించాక మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. దీని వలన బిడ్డకు జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉండవు. జీర్ణకోశ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. చాలా తేలికగా అరుగుదల అవుతుంది. బిడ్డకు మలబద్దకం సమస్య ఉండదు. తల్లిపాల వలన ఆస్తమా, చెవికి సంబంధించిన వ్యాధులు రాకుండా కాపాడుతుంది. తల్లి పాల వలన స్థూలకాయం ఉండదని శాస్త్రవేత్తల పరిశోధన వలన తెలుస్తుంది.

తల్లి పాలు బాల్యం దశలో లుకేమియా వ్యాధి రాకుండా పెద్దవయస్సులో అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి రాకుండా కాపాడుతుంది. తల్లిపాలు పిల్లల తెలివి తేటలను పెంచుతంది. తల్లి పాలలో చాలా ఫాటీ ఆసిడ్స్ ఉన్నందున పిల్లలలో మెదడు పెరుగుదలకు ఉపయోగపడుతంది. తల్లి బిడ్డల మధ్య బాంధవ్యం పెరుగుతుంది. తల్లి ఒడిలో బిడ్డ ఉన్నందున బిడ్డ చాలా అనుకూలమైన స్థితిలో ఉంటుంది. అవసరమైన బరువుతో పెరగగలుగు తుంది. తల్లి పాలు పిల్లకు తొందరగా జీర్ణమవుతాయి. తల్లిపాలల్లో ప్రోటీన్లు, విటమిన్లు, కార్బోహైడ్రేట్లు, మినరల్స్, కాల్షియం, పొటాషి యం తదితరాలు అవసరమైన మేరకు ఉంటాయి. ఫలితంగా బిడ్డ ఆరోగ్యంగా పెరుగగలుగుతుంది. వైరస్ ఇన్ఫెక్షన్స్, అలర్జీ రాకుండా ఉంటాయి.

తల్లికి లాభాలు

తలి ్లపాలు ఇచ్చినందు వల్ల తల్లికి ప్రసవానంతర సమయంలో బరువు తగ్గుటకు దోహదపడుతుంది. మానసిక వత్తిడిని తగ్గించి బాలింత దశలో రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ లాంటివి రాకుండా కాపాడుతుంది. ఎంత ఎక్కువ కాలం తల్లి బిడ్డకు పాలు ఇస్తే అంత మంచిది. వ్యాధుల నుండి అంతే ఎక్కువ కాపాడుతుంది. ఆవు లేక గేదె పాలు తీసుకున్న పిల్లలు ఎక్కువ అలర్జీ సమస్యలకు గురి అవుతారు. రొమ్ము వాపు నొప్పిని తగ్గిస్తుంది.

ఎప్పుటి నుండి తల్లి పాలు మొదలు పెట్టాలి

ప్రసవం అయిన వెంటనే ఎంత తొందరగా మొదలు పెడితే అంతమంచిది. ప్రసవం అయిన వెంటనే శిశువును శుభ్ర పరిచిన వెంటనే తల్లి చర్మం తగులునట్లు, తల్లి రొమ్ములకు దగ్గరలో బిడ్డను ఉంచినచో బిడ్డ శరీర ఉష్ణోగ్రత పెంచుతుంది. తల్లి పాలు వచ్చుటకు ప్రేరేపణ జరుగుతుంది. తల్లి బిడ్డల మధ్య ప్రేమ పెరుగుతుంది. తల్లులు ఆపరేషన్ ద్వారా కానుపు అయినాకాని, తల్లి పాలు ప్రసవించిన 4 గంటల తరువాత ఇవ్వవచ్చు. తల్లిని ఒక ప్రక్కకు త్రిప్పి పాలు పట్టించవచ్చు.

ఎందుకు వెంటనే తల్లి పాలు ఇవ్వాలి? దానికి గల కారణాలు?

శిశువు పుట్టిన మొదటి 30 నుండి 60 నిమిషాలు చాలా ఉత్సాహంగా ఉంటుంది. ఈ సమయంలో పాలు చీకటానికి చాలా ఉత్సాహంగా ఉంటుంది. తల్లి నుంచి మొదటిసారి వచ్చే పాలలో కోలాస్ట్రం ఉంటుంది. ఇది త్రాగించటం వలన శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. శిశువు వ్యాధుల బారిన పడకుండా ఇది ఒక టానిక్ లా పనిచేస్తుంది.



ఎంతకాలం వరకు ఇవ్వవచ్చు?

మొదట 6నెలలు ప్రత్యేకం.ఆ తరువాత రెండు సంవత్సరాల వరకు ఆపైన కూడా ఇవ్వవచ్చు.

తల్లిపాలే శ్రేయస్కరం

శిశువుకు తల్లి పాలను మించిన ఆహారం లేదు. ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన తల్లిపాలను తాగించినప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పెరగగలుగుతుంది. కానీ కొందరు తల్లులు బ్రెస్ట్ ఫీడింగ్‌పై ఉన్న కొన్ని అపోహలతో పిల్లలకు పాలివ్వరు. దీంతో అటు శిశువు, ఇటు తల్లి కూడా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని శిశువు పుట్టిన కొంత సేపటి నుంచే తల్లి పాలివ్వడం అన్ని విధాలా శ్రేయస్కరం.

తల్లి పాలే ఆరోగ్యం

శిశువుకు జన్మనిచ్చిన కొంతసేపటి నుంచే తల్లి తన బిడ్డకు పాలివ్వడం ప్రారంభించడం శ్రేయస్క రం.సాధారణ కాన్పు జరిగిన వారు ఒకటి, రెండు గంటల్లోపే సిజేరియన్ జరిగిన వారికి నొప్పి తగ్గిన 4, 5 గంటల్లోపే బిడ్డకు పాలివ్వవచ్చు. దీంతో బిడ్డ ఆరోగ్యంగా, దీంతో పిల్లలకు విరోచనాలు సక్రమంగా జరగడమే కాకుండా ఎటువంటి ఆరోగ్య సమస్య లు ఎదురుకావు. తల్లి పాలు తాగే శిశువుకు ఎటువంటి ఇన్ఫెక్షన్లు రావు. కొందరు తల్లులకు సరిగ్గా పాలురావు. అటు వంటి వారు వచ్చినంత మేరకు తల్లి పాలిచ్చిన అనంతరం తక్కువ పడితే బాటిల్లో పాలు పట్ట వచ్చు.ఇక తల్లి అస్సలు పాలివ్వకపోతే శిశువుకు మోకాళ్ల వంకరతిరగడం వంటి సమస్యలు ఎదు రుకావచ్చు. శిశువు తల్లిపాలు తీసుకోవ డంతో ఈ పాలల్లో ప్రొటెక్టివ్ యాంటీబాడీస్ ఉంటాయి. దీం తో శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. బిడ్డ ఆకలితో ఏడ్చిన వెంటనే సులభంగా తల్లి తన పాలివ్వవచ్చు. అదే డబ్బా పాలివ్వడానికి సమయం పడుతుంది. బ్రెస్ట్ ఫీడింగ్ చేస్తుంటే స్త్రీలకు వెంటనే ప్రెగ్నెన్సీ రాకుండా ఉంటుంది. పాలివ్వడం మూలంగా తల్లిలో యూటెరస్ తిరిగి మామూలు సైజుకు చేరుకుంటుంది.

మానసికంగా సిద్ధం చేయాలి

మొదటి కాన్పు జరిగే గర్భిణులకు బిడ్డకు పాలిచ్చే విషయంలో ముందుగానే మానసికంగా సిద్ధం చేయాలి. 7, 8 నెలల గర్భంతో ఉన్నప్పుడే వారికి పుట్టిన వెంటనే శిశువుకు పాలివ్వాలని చెప్పాలి. దీనివల్ల ఉన్న అపోహలను తొలగిం చేందుకు ప్రయత్నించాలి. బిడ్డకు పాలిచ్చే బ్రెస్ట్ నిపుల్‌ను కరెక్ట్‌గా ఉండేటట్టు చూసుకోవాలి. నిపుల్ వెనక్కి ఉంటే పుట్టిన బిడ్డ పాలు తాగేందుకు ఇబ్బందులు ఎదురవు తాయన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని దీన్ని సరి చేయాలి. పాలిచ్చేటప్పుడు నిపుల్ చుట్టూ శుభ్ర పర్చుకోవాలని తల్లులకు చెప్పాలి.

ఆరు నెలల వరకు తప్పనిసరిగా..

తల్లి శిశువుకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా పాలివ్వాలి. శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తొమ్మిది నెలలవరకు పాలివ్వడం శ్రేయస్కరం. ఇక అయిదు నెలల నుంచి పాలతో పాటు పండ్లు, పిల్లలకు ఇచ్చే ఇతర పోషకాహారాన్ని అందజేయ డం మంచిది. ఇక బిడ్డకు ప్రతి రెండు, మూడు గంటలకొకసారి తప్పనిసరిగా తల్లి పాలివ్వాలి. ఒక వేళ శిశువు గాఢ నిద్రలోఉంటే నాలుగు గంటలకైనా పాలివ్వాలన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. తల్లి బిడ్డకు కనీసం అయిదు నిమిషాలైన పాలివ్వాలి. తల్లి పాలిచ్చినా ఇంకా ఏడుస్తుంటే బిడ్డకు పాలు సరిపోలేదన్న విషయాన్ని గమనించి బాటిల్‌తో పాలు తాగించాలి.

సిజేరియన్ ఆపరేషన్ జరిగినవారు ప్రారంభంలో పడుకొని పాలిచ్చిన నొప్పి తగ్గిన తర్వాత కూర్చొని పాలివ్వాలి. కూర్చొని పిల్లలకు పాలిస్తేనే మంచిదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. దీంతో శిశువు కడుపు నిండా పాలు తాగగలుగుతాడు. పాలు తాగిన తర్వాత బిడ్డను భుజంపై వేసుకొని కొద్దిగా జో కొడితే పాలతోపాటు వెళ్లే గాలి మూలంగా వాంతులు రాకుండా ఉంటాయి. ఈ విధంగా చేస్తే శిశువుకు పాలు వెంటనే జీర్ణం అవుతాయి.

పాలు సక్రమంగా రాకపోతే..

వయస్సు పెరిగిన తర్వాత డెలివరీ అయ్యే స్త్రీలల్లో పాలు రావడం తగ్గుతుంది. ముఖ్యంగా 35 సంవత్సరాల తర్వాత కాన్పు జరిగే వారిలో ఈ సమస్య అధికంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని తగిన వయస్సులో గర్భం ధరించడం శ్రేయస్కరం. పిల్లలకు పాలివ్వడంలో ఎటువంటి టెన్షన్ పడకూ డదు. ప్రశాంతంగా పాలిస్తేనే తల్లి బిడ్డకు సక్రమంగా పాలివ్వగల్గుతుంది.

కొందరు స్త్రీలలో కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో సరిగ్గా పాలు రావు. బిపి, గుండె సమస్యలు, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళల్లో ఈ సమస్య ఉంటుంది. పాలు సక్రమంగా రాని బాలింతలకు కాల్షియం, ఇతర మందులను అందజేస్తా రు. ఇలాంటి వారు ఎక్కువ క్యాలరీల తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన ఆహారంతోపాటు పాలు, బ్రెడ్, రొట్టెలు తీసుకోవాలి. తల్లికి తగినంత నిద్ర ఉండాలి. నీళ్లు బాగా తాగాలి. ఇవన్నీ సక్రమంగా ఉన్నప్పుడు తల్లి బిడ్డకు సక్రమంగా పాలివ్వగల్గుతుంది.

బ్రెస్ట్ ఇన్ఫెక్షన్, గడ్డలు ఉన్నప్పుడు తల్లి బిడ్డకు సరిగా పాలివ్వలేదు. ఇటువంటి సమస్యలు ఉన్నప్పుడే వెంటనే వైద్యునితో చికిత్స చేయించు కో వాలి. బిడ్డకు జలుబు ఉన్నప్పుడు ముక్కు పట్టేసి పాలు తాగడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. జలుబు ఉన్న పిల్లలకు వెంటనే వైద్యం చేయించాలి.

తల్లిలో ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే పాల ద్వారా అది బిడ్డకు సోకే ప్రమాదముంది. తీవ్రమైన గుండె వ్యాధితో బాధపడుతున్న తల్లులు బిడ్డకు పాలివ్వలేరు.

ఇక డెలివరీ సమయంలో షాక్‌తో సైకోగా మారిన వారు సైతం తమ పిల్లలకు సక్రమంగా పాలివ్వలేరు. ఇటు వంటి వారు కూడా వెంటనే వైద్యం చేయించుకోవాలి.



లావణ్య (ఆర్ఎన్, ఆర్ఎం)
రిజిస్టర్ నర్స్
రిజిస్టర్ మిడ్ వైఫ్



సహజ కాన్పుకు సులువైన మార్గాలు

గర్భాశయంలో బిడ్డ ఉమ్మ నీరు సంచి పొరలతో కూడి బిడ్డ చుట్టు కప్పబడి ఒక కుషన్ మాదిరిగా పని చేస్తుంది. బిడ్డ కూడా సులభంగా తిరగడానికి, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరణ చేయడానికి దోహదపడు తుంది. ఉమ్మనీరు పొరలు చీలగానే కొన్ని రసాయన హార్మోనుల విడుదలతో గర్భాశయ సంకోచాలు మొదలవుతాయి. బిడ్డ క్రిందికి జారడానికి సహాయపడుతుంది. తల్లి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవి ఉమ్మనీరు రంగును, వాసనను గుర్తించాలి. ఒక వేళ ఉమ్మ నీరు రంగు బిడ్డ మల విసర్జనతో కలిగి ఉంటే వెంటనే జాగ్రత్త పడాలి. డాక్టరును కలవాలి. మల విసర్జనతో కూడిన ఉమ్మనీరు బిడ్డకు ప్రమాదకర సూచన. బిడ్డను ప్రవసించే ప్రయత్నం చేయాలి. వెంటనే బిడ్డ హృదయ స్పందనలు చూడాలి. తక్షణ చర్యలు తీసుకో వాలి. సాధారణంగా ఉమ్మనీరు రంగు వాసన లేకుండా ఉంటుంది. వాసన ఉన్నచో ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించాలి. తగు చర్యలు తీసుకోవాలి. మూత్రాశయాన్ని ఖాళీ చేసి ఉమ్మ నీరు రంగును గమనించవచ్చు.



సల్వేర్ సుజాత
సంయుక్త కార్యదర్శి, సొసైటీ ఆఫ్ మిడ్‌వైవ్స్ ఇండియా (సోమి), అసోసియేట్ ప్రొఫెసర్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సోమాజీగూడ



దేవరకొండ దండయాత్ర

తెలుగు హీరోలు ఈమధ్య ఇతర భాషా మార్కెట్లపై ఫోకస్ చేయడం కాస్త ఎక్కువయింది. ప్రభాస్.. అల్లు అర్జున్.. మహేష్ బాబు.. లాంటి స్టార్లు ఇప్పుడు తమ సినిమాలు ఇతర భాషలను దృష్టిలో పెట్టుకునే ప్లాన్ చేసుకుంటున్నారు. ఇక టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ విజయ్ దేవరకొండ కూడా ఇప్పటికే తమిళ మార్కెట్ పై ఫోకస్ చేశాడు. ఆనంద్ శంకర్ దర్శకత్వంలో 'నోటా' అనే తమిళ తెలుగు ద్విభాషా చిత్రంతో తన లక్కును టెస్టు చేసుకున్నాడు కానీ సినిమా నిరాశపరిచింది.

అలా అని మన రౌడీగారు తన ప్రయత్నాలు ఆపడం లేదట. ప్రస్తుతానికి లైన్లో ఉన్న రెండు సినిమాలు 'డియర్ కామ్రేడ్'.. క్రాంతి మాధవ్ ప్రాజెక్ట్ మాత్రం తెలుగు మార్కెట్ కోసమే గానీ ఆ తర్వాత చేయబోయే సినిమా మాత్రం తమిళతెలుగు బై లింగువల్ అని సమాచారం.

ఈమధ్యే ఒక నూతన దర్శకుడు రెండు భాషల ఆడియన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఒక యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ చెప్పి విజయ్‌ను మెప్పించాడట. కథ బాగా నచ్చడంతో వెంటనే ఆ డెబ్యూ డైరెక్టర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. ప్రస్తుతం లైన్లో ఉన్న రెండు సినిమాలు పూర్తి కాగానే ఈ సినిమా సెట్స్ మీదకు తీసుకెళతాడట.


'నోటా' కోసం తమిళ భాషను నేర్చుకొనిమరీ స్వయంగా డబ్బింగ్ చెప్పుకున్న విజయ్ ఈ సారి తమిళభాషపై మరింతగా పట్టు సాధించేందుకు ప్లాన్ చేస్తున్నాడట. ఈ సారి డబ్బింగ్ వీలైనంత సహజంగా చెప్పి తమిళ ఆడియన్స్ ను బుట్టలో పడెయ్యాలని కంకణం కట్టుకున్నాడట.

తెలుగు సినిమాల్లో దేశభక్తి














బాలీవుడ్ తర్వాత సెకండ్ బిగ్గెస్ట్ సినీ ఇండస్ట్రీగా తన సత్తా చాటుతోంది టాలీవుడ్. తెలుగు సినిమా పరిశ్రమకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తెలుగు సినిమా పరిశ్రమ నుంచి ఇప్పటి వరకు ఎన్నో గర్వించ దగ్గ సినిమాలు వచ్చాయి, వస్తూనే ఉన్నాయి. అందులో దేశభక్తిని రగిలించే సినిమాలు ప్రతి ఏటా కనీసం ఒకటైనా తెరకెక్కుతూ ఉంటుంది. వందేమాతరమ్, నా దేశం, దేశద్రోహులు లాంటి దేశభక్తి సినిమాలు తొలినాళ్ల ప్రేక్షకులను అలరించాయి. అప్పట్లో ఎన్టీఆర్, ఏఎన్ఆర్ లాంటి స్టార్ హీరోలు తమ సినిమాల్లో దేశభక్తి అంశాల కథలను ఎంచుకునే వారు. సర్దార్ పాపారాయుడు లాంటి సినిమాలు ఆ కోవకు చెందినవే.

అల్లూరి సీతారామరాజు

సూపర్ స్టార్ కృష్ణ హీరోగా రూపొందిన 'అల్లూరి సీతారామరాజు' తెలుగు సినిమా చరిత్రలోనే ఒక అద్భుతమైన దేశభక్తి సినిమాగా చెప్పుకోవచ్చు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డు కూడా వచ్చింది. ఆ తర్వాతి కాలంలో కమల్ హాసన్ హీరోగా వచ్చిన 'భారతీయుడు', వెంకటేష్ హీరోగా వచ్చిన 'సుభాష్ చంద్రబోస్', బాలకృష్ణ నటించిన 'పరమ వీర చక్ర', శ్రీకాంత్ హీరోగా వచ్చిన 'మహాత్మా' లాంటి సినిమాలు కూడా దేశ భక్తి అంశాలను కలిగి ఉన్నాయి. చిరంజీవి హీరోగా వచ్చిన ఠాగూర్, స్టాలిన్, పవన్ కళ్యాణ్ నటించిన కొమురంపులి చిత్రాలను కూడా ఆకోవకు చెందినవిగానే చెప్పుకోవచ్చు. అల్లూరి సీతారామరాజు 1974లో రూపొందిన 'అల్లూరి సీతారామరాజు' చిత్రం ప్రముఖ స్వాంతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జీవితం ఆధారంగా తెరకెక్కించారు. బ్రిటిష్ పాలకుల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు సీతారామరాజు. సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ నటించిన 100వ సినిమా ఇది. ఈ చిత్రంలో ఆయన టైటిల్ రోల్ చేసి. ఈ చిత్రం ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది.వందేమాతరంవాహిని పిక్చర్స్ వారి మొదటి చిత్రం. ఈ చిత్రానికి మరో పేరు మంగళసూత్రం. ఈ చిత్రం 1939లో విడుదలైంది. చిత్తూరు నాగయ్య, కాంచనమాల ఈ చిత్రంలో ముఖ్య పాత్ర ధరించారు. నా దేశం ఎన్టీఆర్, జయసుద, జమున కథానాయికలుగా 1982లో వచ్చిన సినిమా 'నాదేశం'. యువ అనాధ చుట్టూ తిరిగే యాక్షన్ డ్రామా. ఈ చిత్రానికి కె.బాపయ్య దర్శకత్వం వహించారు. శ్రీ లలితా మూవీస్ సంస్థ ఈచిత్రాన్ని తెరకెక్కించింది. చక్రవర్తి సంగీతం అందించారు. దేశ ద్రోహులు ఎన్టీఆర్, కాంతారావు, దేవిక, జానకి, శోభన్ బాబు ప్రధాన తారగణంగా 1964లో తెరకెక్కిన చిత్రం 'దేశ ద్రోహులు'. బోళ్ల సుబ్బారావు దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని శ్రీరామా పిక్చర్స్ సంస్థ నిర్మించింది. సాలూరి రాజేశ్వరరావు సంగీతం అందించారు.

బొబ్బిలి పులి

బొబ్బిలి పులి 1982 లో విడుదలై ఘనవిజయం సాధించిన తెలుగు చిత్రం. దాసరి నారాయణరావు దర్వకత్వం వహించిన ఈచిత్రంలో ఎన్టీఆర్, శ్రీదేవి, మురళీమోహన్, జగ్గయ్య, కైకాల సత్యనారాయణ, రావుగోపాలరావు, జయచిత్రం ప్రభాకర్ రెడ్డి, అల్లురామలింగయ్య, ప్రసాద బాబు ముఖ్య తారాగణం.

సర్దార్ పాపారాయుడు

ఎన్.టి.రామారావు నటించిన సినిమాలలో ఇది ఒక ప్రఖ్యాతమైనది. దాసరి నారాయణరావు దర్శకత్వంలో 1980వ దశకం మొదట్లో నిర్మించిన ఈ చిత్రంలో రామారావు తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం ధరించి ప్రేక్షకులను అలరించాడు. దాసరి నారాయణరావు దర్శకత్వం వహించిన ఈచిత్రంలో ఎన్టీఆర్, శ్రీదేవి, శారద ముఖ్య తారాగణం, శ్రీ అన్నపూర్ణ ఇంటర్నేషనల్ సంస్థ ఈ చిత్రాన్ని తెరకెక్కించింది. చక్రవర్తి సంగీతం అందించారు. భారతీయుడు ప్రముఖ తమిళ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రంలో కమల్ హాసన్ ద్విపాత్రాభినయంలో నటించాడు. ఒక స్వాంతంత్ర సమరయోధుడు దేశంలో పెరిగిపోయిన లంచగొండితనాన్ని అరికట్టేందుకు ఏం చేసాడు అనేది కథాంశం. కమల్ హాసన్ సరసన మనీషా కొయిరాలా, ఊర్మిలా నటించారు. మహాత్మ శ్రీకాంత్ హీరోగా రూపొందిన పొలిటికల్ డ్రామా చిత్రం మహాత్మ. ఒక వీధి రౌడీ గాంధీ మార్గంలో ప్రయాణించి ఎలా మంచి వాడయ్యాడు అనే అంశాన్ని దర్శకుడు కృష్ణ వంశీ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా తెరకెక్కించారు. 2009లో ఈచిత్రం విడుదలైంది. సుభాష్ చంద్రబోస్ వెంకటేష్ హీరోగా రూపొందిన చిత్రం 'సుభాష్ చంద్రబోస్'. స్వాతంత్ర్యం రాకముందు చోటు చేసుకున్న పరిణామాలను బేస్ చేసుకుని ఈచిత్రం తెరకెక్కింది. రాఘవేంద్రరావు దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రంలో బాక్సాఫీసు వద్ద బొల్తాపడింది.

పరమవీరచక్ర

బాలకృష్ణ హీరోగా దర్శకుడు దాసరి నారాయణరావు దర్శకత్వంలో రూపొందిన దేశభక్తి చిత్రం పరమ వీర చక్ర. 2011లో విడుదలైన ఈచిత్రం బాక్సాఫీసు వద్ద ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. కొమురంపులి పవన్ కళ్యాణ్ హీరోగా ఎస్.జె. సూర్య దర్శకత్వంలో రూపొందిన చిత్రం కొమురంపులి. ఈచిత్రంలో పవన్ కళ్యాన్ దేశభక్తి కలిగిన పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలోనటించారు. ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద బొల్తా పడింది. ఖడ్గం కృష్ణ వంశీ దర్శకత్వంలో శ్రీకాంత్, రవితేజ, ప్రకాష్ రాజ్ ముఖ్య తారాగణంగా దేశభక్తిని పెంపొందించే అంశాలతో తెరక్కిచన 'ఖడ్గం' చిత్రం 2002లో విడుదలై బాక్సాఫీసు వద్ద మంచి ఫలితాలు సాధించింది. చిరంజీవి 'స్టాలిన్' 2006లో రూపొందిన స్టాలిన్ చిత్రానికి ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించారు. ప్రతి మనిషి సమాజం కోసం, సాటి మనిషి కోసం తన వంతు సాయం చేయాలి అనే ఒక సందేశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఠాగూర్ దేశంలో పెరిగిపోయిన లంచగొండి తనంపై యుద్ధం చేసేందుకు ఒక వ్యక్తి ఎలాంటి మార్గాన్ని ఎంచుకున్నాడు. అవినీతికి వ్యతిరేకంగా భారీ నెట్వర్కు ఎలా ఏర్పాటు చేసుకున్నాడు అనే కథాంశంతో రూపొందిన ఈచిత్రానికి వివి వినాయక్ దర్శకుడు. ఘాజీ 1971లో భారత్, పాకిస్థాన్ల మధ్య జరిగిన యుద్ధం నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహించారు. సబ్ మేరిన్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న తొలి ఇండియాన్ మూవీ ఘాజీ. దేశ భక్తిని రగల్చిన సినిమాల్లో ఇదీ ఒకటి.

చిరంజీవి మేనల్లుడు సాయి ధరం తేజ్ కెరీర్‌లో స్టార్టింగ్ అద్భుతంగా ఆరంభం అయినా సుప్రీమ్ తో బ్లాక్ బస్టర్ కొట్టినా తర్వాత చేసిన తిక్క మరియు విన్నర్ సినిమాలు అంచనాలను అందుకోవడంలో విఫలం అయ్యాయి. 63వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ భాషా చిత్రాల విభాగంలో ఉత్తమ తెలుగు చిత్రంగా 'కంచె' ఎంపికైంది. క్రిష్ దర్శకత్వంలో వరుణ్‌తేజ్, ప్రజ్ఞాజైశ్వాల్ ప్రధాన పాత్రల్లో ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్ పై'కంచె చిత్రం తెరకెక్కింది.రెండో ప్రపంచ యుద్ధం నేపథ్యంగా తెరకెక్కిన ఈ చిత్రంలో వరుణ్తేజ్ ఓ సైనికుడి పాత్రలో కన్పించారు. ఈ చిత్రాన్ని ఇప్పుడు బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ చూస్తున్నారు.

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వక్కంతం వంశీని దర్శకుడిగా పరిచయం చేస్తూ తెరకెక్కించిన సినిమా నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా. ఈ సినిమాలో బన్నీ డిఫరెంట్ మేకోవర్లో.. డిఫరెంట్ మేనరిజమ్స్‌తో సోల్జర్ పాత్రలో కనిపించారు. ఈ చిత్రం విడుదలై మంచి ఫాంలో ఉన్న బన్నీ మరోసారి తన స్టామినా ప్రూవ్ చేసుకున్నాడు. ఎన్నో విజయవంతమైన కథలు అందించిన వక్కంతం వంశీ దర్శకుడిగా తొలి ప్రయత్నంలో విజయం సాధించారు. దేశం కోసం ప్రాణమిచ్చే దేశ భక్తుడి షేడ్స్ ఆకట్టుకున్నాడు. రొమాంటిక్ సీన్స్ లోనూ తన మార్క్ చూపించాడు. బన్నీ స్టైలిష్ డాన్స్ మూమెంట్స్ సినిమాకు హైలెట్ గా నిలిచాయి.


ఈ ఏడాది వచ్చిన మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్సలో 'మణికర్ణిక' ఒకటి. కంగనా రనౌత్..ఝాన్సీ లక్ష్మీ భాయి పాత్రలో నటించింది. రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చారిత్రక బయోపిక్‌ను క్రిష్‌తో కలిసి కంగనా రనౌత్ డైరెక్ట్ చేసింది. ఇప్పటికే భారత రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు ఈ చిత్ర బృందం ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు.


వాళ్లందరు ఈచిత్రాన్ని చూసి అభినందించారు. ఈ సినిమకు రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ కథ సహకారం అందించారు. ఈ సినిమాలో భారత వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయిగా కంగనా ఆహార్యం బాగుంది. ఈ సినిమాను హిందీతో పాటు తెలుగు, తమిళంలో 50 దేశాల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని బాలీవుడ్ ట్రేడ్ అనలిస్ట్ తరుణ్ ఆదర్శ్ ట్వీట్ చేసాడు.

లోక నాయకుడు కమల్ హాసన్, గ్రేట్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కిన సూపర్ హిట్ సినిమా భారతీయుడు. తమిళ్‌తో పాటు తెలుగు, హిందీ భాషల్లో ఘన విజయం సాధించిన ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్‌ను తెరకెక్కిస్తున్నారు. మరోసారి కమల్, శంకర్ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా కావటంతో భారతీయుడు 2పై భారీ హైప్ క్రియేట్ అయ్యింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఇంట్రస్టింగ్ అప్‌డేట్ హల్చల్ చేస్తోంది. ఈ సీక్వెల్లోనూ కమల్ ద్విపాత్రాభినయం చేయనున్నారట. తొలి భాగంలోనూ కమల్ డ్యూయల్ రోల్లో నటించాడు.అయితే ఆ సినిమా క్లైమాక్స్‌లో ఒక కమల్ హాసన్ చనిపోతాడు. మరి సీక్వెల్లో ఇద్దరిని ఎలా చూపిస్తారో చూడాలి.

– పర్వీన్ బాబీ













'యమ్6' ద్వారా హీరోగా పరిచయం కావడం హ్యాపీగా ఉంది

విశ్వనాథ్ ఫిలిం ఫ్యాక్టరీ పతాకంపై జైరామ్‌వర్మ దర్శకత్వంలో విశ్వనాథ్ తన్నీరు నిర్మిస్తున్న హారర్ సస్పెన్స్ థ్రిల్లర్ 'యమ్6'. ఫిబ్రవరి రెండో వారంలో ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా ధ్రువ హీరోగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం గురించి హీరో ధ్రువ మాట్లాడుతూ "యమ్6 వంటి మంచి సినిమా ద్వారా హీరోగా పరిచయం అవడం ఎంతో ఆనందంగా ఉంది. నటుడిగా నాకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలన్నది నా చిరకాల కోరిక. నిర్మాత విశ్వనాథ్‌గారు అంతా కొత్తవారితో ఓ సినిమా నిర్మించబోతున్నారని తెలిసి ఆయన్ని కలిశాను. ఫోటో షూట్ చేసి వారం రోజుల్లో ఫోన్ చేస్తామని చెప్పారు. నెలరోజులు దాటినా నాకు ఎలాంటి ఫోన్ రాలేదు. ఇక నాకు ఈ సినిమాలో అవకాశం రాదులే అనుకుంటున్న టైమ్లో విశ్వనాథ్‌గారు ఫోన్ చేసి 'నువ్వు మా సినిమాలో హీరోగా సెలెక్ట్ అయ్యావు. నెక్స్ట్ వీక్ షూటింగ్‌కి వెళ్తున్నాం' అని చెప్పారు. నేను ఆశ్చర్యపోయాను. ఆయన చెప్పిన టైమ్‌కే షూటింగ్ స్టార్ట్ చేశారు. నన్ను ఓ కొత్త హీరోలా కాకుండా సొంత తమ్ముడిలా చూసుకున్నారు. అలాగే డైరెక్టర్ జైరామ్‌వర్మగారు నాకు అన్ని విషయాల్లో సహకారం అందించారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతోనే ఎక్కడా ఇబ్బంది పడకుండా నటించగలిగాను. మంచి కథ, కథనాలతో వర్మగారు చాలా అద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా ఇది. నా మొదటి సినిమాలోనే ఓ విభిన్నమైన క్యారెక్టర్ చేయడం హ్యాపీగా ఉంది. ఇలాగే ఇకపై కూడా డిఫరెంట్ సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలనుకుంటున్నాను. నేను నటించిన ఈ మొదటి సినిమా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకులు వి.వి.వినాయక్‌గారు విడుదల చేయడం మరచిపోలేని అనుభూతిని కలిగించింది. 'యమ్6' చిత్రాన్ని, హీరోగా నన్ను ప్రేక్షక దేవుళ్ళు ఆదరిస్తారని ఆశిస్తున్నాను. ఇంత మంచి అవకాశం ఇచ్చిన నిర్మాత విశ్వనాథ్ తన్నీరుగారికి, దర్శకుడు జైరామ్‌వర్మగారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అన్నారు.



ఎఫ్2 సక్సెస్

విక్టరీ వెంకటేష్ , వరుణ్ తేజ్‌ల మల్టీ స్టారర్ ఎఫ్ 2 రేర్ ఫీట్ ను సాధించింది. మల్టీ స్టారర్ చిత్రాల్లో 100కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టిన తొలి చిత్రంగా రికార్డు సృష్టించింది ఈచిత్రం. అలాగే ఈ ఏడాది సంక్రాంతి విన్నర్‌గా నిలిచి మొదటి బ్లాక్ బ్లాస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రంలో మరో ఐదు సీన్లను యాడ్ చేసి రేపటి నుంచి మళ్ళీ థియేటర్లలో సందడి పెంచనున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో

నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ... ఎఫ్2 విడుదలై అయి పెద్ద సక్సెస్‌కి కారణమైన యూనిట్‌కి నా కృతజ్ఞతలు. రెండు వారాల్లో వంద కోట్ల గ్రాస్ అవ్వడం మా యూనిట్ అందరికీ చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాలో అనిల్ గారు చాలా సీన్లు రాశారు. వాటిలో కొన్నిటిని తొలిగించిన కారణంగా రేపటి నుంచి ఐదు సీన్లను అదనంగా పెంచి మళ్ళీ విడుదల చేయబోతున్నాం. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నంతసేపు నాకు అసలు టెన్షన్ లేదు చాలా కూల్‌గా చేసుకు వెళ్ళాం అని అన్నారు.

దర్శకుడు అనిల్ మాట్లాడుతూ... ప్రతి ఒక్క డైరెక్టర్‌కి ఒక కల లాంటిది ఇలాంటి సక్సెస్ మమ్మల్ని వరించడం మా అదృష్టం. రేపటి నుంచి ఇంకా కొన్ని కొత్త సీన్స్ యాడ్ అవుతున్నాయి. అవి చూసి మీరు మరింత కామెడీని ఎంజాయ్ చేస్తారు. ఇందులో పనిచేసిన మా టీమ్ అందరికీ నా కృతజ్ఞతలు. ఈ చిత్ర యూనిట్ మొయిన్ పిల్లర్స్ వి2 వెంకటేష్‌గారు, వరుణ్‌గారు ఇద్దరూ చాలా బాగా చేశారు. ఈ చిత్రం అందరికీ ఒక విధంగా మంచి కిక్ ఇచ్చిన సినిమా. ఒక్కో యాక్టర్‌కి ఒక్కో విధంగా కిక్ ఇచ్చింది అని అన్నారు.



గొంతునొప్పికి మిరియాలు..


- గొంతునొప్పికి మిరియాల వైద్యం ఉపకరిస్తుంది. మిరియాలని, ఉల్లిపాయల్ని కలిపి తీసుకుంటే జలుబు, దగ్గు నయం అవుతాయి. నేతితో మిరియాలని వేయించుకుని పొడి చేసుకుని తింటే గొంతు బాధలు తగ్గుతాయి. తీవ్రమైన జలుబుకు, దగ్గుకు మిరియాల పొడి చారుకి మించిన గొప్ప వైద్యం లేదు.
- మిరియాలు, వెల్లుల్లిని నీటిలో వేసి బాగా ఉడికించుకుని ఆ నీటిలో తేనె కలుపుకుని, అప్పుడప్పుడూ తాగుతుంటే శరీరంలోని వేడి తగ్గుతుంది.
- అజీర్ణవ్యాధితో బాధపడేవారికి కూడా ఇవి మేలుచేస్తాయి. మూత్ర సంబంధ వ్యాధులు గలవారికి మిరియాలు మంచి ఔషధం.
- తినే పదార్థాలపై మిరియాల పొడిని చల్లుకుని తినడం వలన రుచితో పాటు ఆరోగ్యమూ కలుగుతుంది. మతిభ్రమ, మూర్ఛ, హిస్టీరియా లాంటి వ్యాధులు ఉన్నవారు మిరియాల ఘాటును పీల్చితే మంచిది.
- మిరియాల పొడి, ఉప్పు పొడి సమంగా కలిపి, ఆ పొడిని కొండనాలుకకు బాగా అద్దుకుంటే కొండనాలుక తగ్గి, విపరీతంగా వచ్చే దగ్గు నివారణమవుతుంది.



సాధారణంగా అబ్బాయిలు తమ మనసులోని భావాలను ప్రియురాలికి వ్యక్తపరచడానికి రకరకాల పద్ధతులను అనుసరిస్తారు. ప్రియురాలు ఎక్కడికి వెళితే అక్కడికి వెళ్లడం, ప్రతి రోజూ ఆమెను వెంబడించడం, ప్రేమ లేఖలు రాయడం, తనకు నచ్చిన గిఫ్టలు, గులాబీలు ఇవ్వడం, లవ్ గ్రీటింగ్స్ ఇవ్వడం ఇలా రకరకాల మార్గాలను ఉపయోగిస్తుంటారు. కానీ నేరుగా చెప్పడానికి కొంత భయానికి లోనవుతుంటారు. మరి అలా భయపడకుండా ధైర్యంగానే మనసులోని మాటలను ఇష్టపడుతున్న వారికి ఎలా చెప్పాలో చూసేయండి.

అబ్బాయిలూ.. భావాలను వ్యక్తపరచండి..

కొంత మంది అబ్బాయిలు తమకు నచ్చిన అమ్మాయిలకు తమలోని ప్రేమ భావనలు వ్యక్తపరచడానికి ఎవ్వరూ అనుసరించని ప్రత్యేక పద్ధతులను పాటించడానికి ప్రయత్నిస్తారు. మరి కొంతమంది సినీ



హీరోల్లాగా డైలాగ్స్ చెప్పి ప్రపోజ్ చేయడం చేస్తుంటారు. మరి కొంతమంది ఎవ్వరూ చేయని పిచ్చి పిచ్చి పద్ధతులతో విసుగు తెప్పిస్తుంటారు. ఇలా చేయడం వల్ల ఉపయోగమేమీ ఉండదు. నిజమైన ప్రేమను వ్యక్తపరచేందుకు మీకు మీరుగానే ప్రయత్నించాలి. కానీ వేరే వాళ్ల స్టైల్‌ను అనుసరించొద్దు.

సమయం వృధా..

చాలా మంది అబ్బాయిలు నచ్చిన అమ్మాయికి ప్రపోజ్ ఎలా చేయాలి. అన్న ఆలోచనలోనే కాలాన్ని వృధా చేస్తుంటారు. ఇలా చేస్తే ఏ ప్రయోజనం దక్కదు. మీకు నచ్చిన అమ్మాయి మిమ్మల్ని ప్రేమించాలంటే.. మీరు ప్రేమిస్తున్నట్టు ఆ అమ్మాయికి కూడా తెలిసేలా చేయాలి. అప్పుడే ఏదైనా ఒక రిజల్ట్ బయటపడుతుంది. అలా అని నేరుగా వెళ్లి "ఐ లవ్ యూ" అని కూడా చెప్పకూడదు. తను కూడా మీమీద చొరవ చూపిస్తేనే మీ మాటలను చెప్పేందుకు వీలుంటుంది.

ప్రపోజ్ చేసే ముందు..

నచ్చిన అమ్మాయికి మనసులోని మాటలను చెప్పే ముందు తన మనసులో కూడా ఎవరైన వున్నారా? లేదా? అనే విషయాన్ని తెలుసుకుంటే బాధపడే అవసరం ఉండదు. ఒకవేళ ఉంటే ముందుగానే డ్రాప్ అవ్వొచ్చు. లేదంటే ప్రపోజ్ చేసే ఛాన్స్ ఉంటుంది. అంతే గానీ తొందరపడి చెప్పేయకండి.

నేరుగా చెప్పేయొద్దు..

అమ్మాయి నచ్చింది కదా అని నేరుగా వెళ్లి ఐ లవ్ యూ చెప్పకూడదు. అలా చేస్తే అమ్మాయి మిమ్మల్ని పిచ్చివాడిలా ట్రీట్ చేసి, చెంప ఛెళ్లుమని పగలగొట్టొచ్చు. ఎదుటి వాళ్ల మనసుని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. కానీ మీ మాటలతో అమ్మాయిలను ఇబ్బంది పడకూడదు.

ఇష్టాలేంటో తెలుసుకోవాలి..

ప్రేమించాక అమ్మాయికి సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకోవాలి. ఇష్టాలేంటో అడిగి మరీ తెలుసుకొని, తీర్చాలి. దానికి తగ్గట్టుగానే అమ్మాయిలకు కొన్ని సందర్భాలలో వారి ఇష్టాలను నెరవేరిస్తే హ్యాప్పీగా ఫీల్ అవుతారు. నమ్మకం కూడా ఏర్పడుతుంది.



సమస్యలెదురైతే..

తను ఏదైనా ఒక సమస్యలో వుండి, బాధపడుతుంటే తోడుగా నిలిచి, ధైర్యం చెప్పాలి. వీలైతే సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. లేదా సమస్య తగ్గేందుకు సలహాలైనా ఇవ్వాలి. బాగున్నప్పటికంటే ఇబ్బందిలో ఉన్నప్పుడు ఆదుకున్నవారి మీద ప్రేమ, గౌరవం ఎక్కువగా ఏర్పడుతాయి. మీరు సమస్యల్లో కూరుకున్నప్పుడు తను కూడా సహకరిస్తుంది.

ప్రేమ మొదలయ్యాక ఇలా...

నచ్చే ప్రతి చిన్న విషయాన్ని ప్రియురాలితో పంచుకుంటే తను కూడా హ్యాప్పీగా ఫీల్ అవుతుంది. మీ ఆలోచనలకు తగ్గట్టుగానే నడుచుకోడానికి సిద్ధపడుతుంది. ప్రేమలో దాపరికాలు ఉండకూడదు. కాబట్టి ప్రతి విషయాన్ని స్వేచ్ఛగా చెప్పుకుంటే మీ ఆలోచనలను అర్థం చేసుకుంటుంది. వృధా ఖర్చులు మాని, ఓవర్ యాక్షన్ చేయకుండా నువ్వు నువ్వుగా సహజంగా ఉంటే నిజాయితీ గుర్తిస్తుంది. దాంతో ఆ అమ్మాయి మనసులో మీపై ప్రేమను పెంచుకోవచ్చు. అమ్మాయి మీపట్ల ఎక్కువ ఇంట్రస్ట్ చూపిస్తూ, మీకు నచ్చినట్లుగా నడుచుకుంటే తను కూడా మిమ్మల్ని ఇష్టపడుతున్నట్లే. ప్రియురాలు తన మనసులో వున్న భావాలను నేరుగా కాకుండా మీనుంచే చెప్పించడానికి ప్రయత్నిస్తుంది. అలాంటి సమయాల్లో మీరు ప్రపోజ్ చేస్తే చాలు. తను మీ ప్రేమను అంగీకరించేందుకు ఎదురుచూస్తుంటుంది.

వంటింటి నేస్తం..



వంటకు కిచెన్ మూలమైతే, కూరలకు ఉల్లిపాయలు ప్రధానం. వాటిని కోసేవాళ్లు ఏడ్చినా, కూరకు కమ్మటి రుచిని ఇచ్చేవి మాత్రం ఉల్లిపాయలే. అలాంటి ఉల్లిపాయల పెంపకం గురించి చాలా మందికి తెలీదు. మొక్కల ప్రేమికులు ఎలాంటి మొక్కలైనా పెంచాలనుకుంటారు. అయితే అలాంటి వారు ఉల్లిపాయలతో పాటు వంటింటికి సంబంధించిన చిన్నపాటి కూరగాయల మొక్కలను ఏ విధంగా పెంచాలో చూద్దాం.

పల్లెటూరులో అయితే ఇంటి ఆవరణలో ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటుంది. అదే పట్టణాల్లో అయితే ఇరుకైన ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు లేక ఇబ్బందులు పడుతుంటారు. ఉన్న కొద్ది స్థలంలోనే నచ్చిన మొక్కలను పెంచుతారు. రసాయనిక ఎరువులు లేకుండా సేంద్రియ పద్ధతిలోనే కూరగాయలు, పూలు, పండ్ల మొక్కలు పెంచుతుంటారు. ఇంటి ఆవరణలో టమాట, వంకాయ, సొరకాయ, కాకరకాయ, బీరకాయ, నిమ్మ వంటివి సులభంగా సాగుచేసుకోవచ్చు. పుదీనా, కరివేపాకు, పాలకూర, తోటకూర, ఉల్లి దాదాపు పూలకుండీల్లో పెంచుకునేవే. ఇలాంటి చిన్నపాటి మొక్కల పెంపకంలో ఇబ్బందులు ఉండవు. ఇంటి అవరణలో పండిన తాజా కూరగాయలతో పౌష్టికాహారం అందుతుంది. గార్డెనింగ్ హాబీగానే కాకుండా, ఆర్థికపరమైన ఇబ్బందులను కూడా దూరం చేస్తుంది. బయటనుండి తెచ్చుకునే కూరగాయలకు ఎక్కువ మోతాదులో రసాయనాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వీటన్నింటకీ చెక్ పెట్టాలంటే కిచెన్ గార్డెన్‌ని ఎంచుకోవడమే బెస్ట్ ఆప్షన్. కొన్ని రకాల కూరగాయల మొక్కలను ఎలా పెంచుకోవాలో తెలుసు కానీ, ఉల్లిపాయల పెంపకం చాలా మందికి తెలియదు. మరి మన కిచెన్ గార్డెన్‌లో ఉల్లిపాయను ఏ విధంగా సాగుచేయాలో తెలుసుకందాం...

ఉల్లిపాయల రకాలు..



ఎలాంటి ఉల్లిపాయలు కావాలో వాటినే ఎంపిక చేసుకోవాలి. ఉల్లిపాయల్లో రెడ్, వైట్, ఎల్లో ఆనియన్స్ ఉంటాయి. వీటిలో ఎలాంటివి మంచిగా పెరుగుతాయి. లేదా రుచిని ఇచ్చే వాటిని ఎంపిక చేసుకోవాలి.

గ్రీన్ ఆనియన్స్ పెంపకం..



గ్రీన్ ఆనియన్స్‌ను పాట్స్ లేదా బాటిల్లో పెంచుకోవచ్చు. సౌకర్యాన్ని, స్థలాన్ని బట్టి వీటిని పెంచుకోవచ్చు. పాట్‌లో పెంచడానికి ఎరువు అవసరం. బాటిల్‌ల్లో అయితే నీటిలోనే వీటి ఎదుగుదల బాగుంటుంది. వీటి ఆధారంగా వీలును బట్టి గ్రీన్ ఆనియన్స్‌ను పెంచుకోవచ్చు.

ఎరువు తయారీ..

కంపోస్ట్ చేర్చిన ఎరువును తయారు చేసుకోవడం వల్ల మొక్కలు బాగా పెరుగుతాయి. ఎరువును కుంపటిలో నింపి నీటిని పోస్తే మొక్కలకు హైడ్రేషన్ బాగా అందుతుంది. కుంపటిలో పెంచే మొక్కలకు నీరు చాలా అవసరం అవుతుంది. కుంపటిని ఎంపిక చేసుకుంటే పెద్ద సైజ్‌లో ఉండే విధంగా చూసుకోవాలి. లేదంటే మొక్కలు సరిగా పెరగవు.



ప్లాంట్ సెట్స్..

ఉల్లిపాయ వేర్లు లోతుగా ఉండేట్లు చూసుకోవాలి. ఆనియన్స్ నిండుగా చక్కగా ఉండేలా మొక్కను నాటాలి. అలాగే మొక్కలు నాటడంలో ఒక దానికొకటి 11/2 నుండి 2 ఇంచుల దూరంలో ఉండేలా చూసుకోవాలి. అప్పుడే బాగా పెరుగుతాయి. పాట్స్‌కు ఎండ తగిలేలా అమర్చాలి.

టాజిల్ టై బ్యాక్స్...

టాజిల్ టై బ్యాక్స్ అంటే కర్టెన్లను ఒక పక్కకు పట్టి ఉంచే పట్టుతాళ్లు. ఇంటి అలంకరణలో అట్రాక్ట్‌గా ఉండి అందాన్నిస్తాయి. సింపుల్‌గా, ఎలిగెంట్‌గా ఉండే ఈ టాజిల్ టై బ్యాక్స్‌తో ఇంటి అలంకరణకు రాయల్ లుక్ వస్తుంది. కిటికీ కర్టెన్లకు, గదుల మధ్య ద్వారాలకు వేసిన కర్టెన్లకు, విశాలమైన హాలులో డైనింగ్ ప్లేస్‌ని వేరు చేస్తూ వేసిన కర్టెన్లకు, వేటికైనా సరే టై బ్యాక్స్ కొత్త లుక్‌ని ఇస్తాయి. ఈ టైబ్యాక్స్‌కి పట్టుకుచ్చుల్లాంటి టాజిల్స్ ఉంటే ఆ అందం మరింతగా ఇనుమడిస్తుంది. కర్టెన్‌ని ఒక పక్కగా పట్టి ఉంచడమే వీటి పని. దీంతో బయటి వెలుతురు గదిలోకి రావడానికి వీలుంటుంది. పెద్ద హాల్‌ని పూర్తిగా కర్టెన్ వేసి విడదీయడం నచ్చకున్నా.. మరీ హాలు పెద్దగా కన్పించడం కూడా నచ్చకపోతే, కర్టెన్ వేసి దాన్ని టైబ్యాక్స్‌తో పక్కకి కట్టేయండి. ఇలా చేస్తే ఇంకాస్త డిఫరెంట్‌గా మరో లుక్ వస్తుంది. ఇక డెకరేటివ్ టై బ్యాక్స్ చాలా రకాలు లభిస్తున్నాయి. కాటన్, సిల్క్ రకరకాల మెటీరియల్‌తో తయారైన బీడెడ్, సీక్వెన్డ్ టాజిల్స్‌తో ఉన్నవి కూడా అందుబాటులోనే ఉన్నాయి. గది అలంకరణ, సైజు, కర్టెన్ల రంగు, డిజైన్ వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని టైబ్యాక్స్ ఎంచుకోవాలి. వీటిల్లోనూ మళ్లీ ప్యాటర్న్స్, సైజులు కూడా ఉంటాయి తెలుసుకుని కొనాలి.










'చిటికె'లో సాధ్యం..!

- ఇడ్లీ పిండి తొందరగా పులవాలంటే ప్రెషర్ కుక్కర్‌లో గాలి తగిలేట్టుగా మూతపెట్టి ఉంచాలి.
- తలుపులు గోడల మీద అంటించిన స్టిక్కర్ల వల్ల మరకలు కనిపిస్తున్నాయా? అయితే యూకలిప్టస్ ఆయిల్ రాసి ఆ తర్వాత మెత్తటి బట్టతో తుడిస్తే సరి.
- కాలీఫ్లవర్ ఉడికించేటపుడు రంగు మారకుండా ఉండాలంటే నిమ్మబద్ద వేయాలి.
- చపాతి పిండిలో ఉడికిన బంగాళదుంపను వేసి ఆ పిండితో చపాతీలు చేస్తే ఎక్కువసేపు మృదువుగా ఉంటాయి.

మాటే మంత్రం..

నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు..
జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు..



కోడిగుడ్లు
రిటైల్ ధర (100కు)

హైదరాబాద్	398	విజయవాడ	417
ముంబయి	457	ఢిల్లీ	430
చెన్నై	430	బెంగళూరు	420



బ్రాయిలర్ చికెన్
ఫామ్‌గేట్ ధర (కిలో) రూ.

హైదరాబాద్	120	ఢిల్లీ	130
కరీంనగర్	120	ముంబయి	125
వరంగల్	120	చెన్నై	135



సెన్సెక్స్ –169.56
36,025



నిఫ్టీ –69.25
10,780

రూపాయి
₹71.17
(ఒక అమెరికా డాలర్‌కు)



పసిడి
32,486
(హైదరాబాద్‌లో) 24 క్యా..10 (గ్రాములకు/(రూ.)లలో

కొత్త ప్లాన్స్‌ను ప్రకటించిన వొడాఫోన్, ఐడియా

ముంబై: దేశీయ టెలికాం సంస్థలు వినియోగదారులకు మినిమం రీచార్జ్ ప్లాన్‌లను పరిచయం చేస్తున్నాయి. ఎయిర్‌టెల్ తరహాలో వోడాఫోన్ ఇండియా కొత్త మినిమం ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ ప్రకటించింది. రూ.24 ప్లాన్‌ను వొడాఫోన్ ఇండియా తీసుకొచ్చింది. ఇందులో ఖాతా కాలపరిమితి ముగిసిపోకముందే.. వొడాఫోన్ ఐడియా ఖాతాను కొనసాగించదలుచుకున్న వినియోగదారులు కనీసం రూ.24 ప్యాక్‌ను రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందన్న మాట. ఈ ప్లాన్ వొడాఫోన్, ఐడియా యూజర్లు ఇద్దరికీ వర్తిస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది.

ఈ ప్లాన్ వాలిడిటీ 28 రోజులు. ఇందులో రాత్రి 11 గంటలనుంచి ఉదయం 6 గంటలవరకు 100 ఫ్రీ కాల్స్‌ను ఆఫర్ చేస్తోంది. సెకనుకు (లోకల్ అండ్ ఎస్టీడీ) 2.5పైసా చార్జ్ చేస్తుంది. అయితే ఎస్ఎంఎస్‌కు రూపాయి వసులు చేస్తుంది. మై వోడాఫోన్ యాప్ ద్వారా ఈ ప్లాన్‌ను పొందవచ్చని కంపెనీ తెలిపింది. టాక్ టైం, డేటా ప్రయోజనాలకంటే.. ప్లాన్ వాలిడిటీకే కంపెనీ ప్రాధాన్యత ఇచ్చినట్టు కనిపిస్తోంది. కాగా ఎయిర్‌టెల్, టాటా డొకోమో వంటి ఇతర టెలికాం ఆపరేటర్లు తమ కనీస రీఛార్జ్ ప్రణాళికలను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

కొత్త కాంబో.. ఎస్టీవీని ప్రకటించిన బీఎస్ఎన్ఎల్

ఢిల్లీ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ తమ ప్రీపెయిడ్ ఖాతాదారుల కోసం సరికొత్త కాంబో ఎస్టీవీని ప్రకటించింది. ఎస్టీవీ 269 పేరుతో ఒక ప్యాక్‌ను లాంచ్ చేసింది. ఈ ప్యాక్‌లో ఏ నెట్‌వర్క్ అయినా 2600 నిమిషాల టాక్‌టైం, 260 మెసేజ్‌లు, 2.6 జీబీ డేటా వంటి ప్రయోజనాలను అందిస్తోంది. ప్లాన్ వాలిడిటీ 26 రోజులు.దేశ వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు ఈ ప్యాక్ అందుబాటులో ఉంటుందని బీఎస్ఎన్ఎల్ వెల్లడించింది. 70వ రిపబ్లిక్ డే సందర్భంగా వినియోగదారులకు శుభాకాంక్షలు అందిస్తూ బీఎస్ఎన్ఎల్ ఛైర్మన్, ఎండీ అనుపమ శ్రీవాస్తవ మీడియా ప్రకటన జారీ చేశారు.

వారాంతం.. నష్టాలతో ముగింపు

- కుప్పకూలిన దలాల్ స్ట్రీట్
- 169 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్



ముంబయి: దేశీయ మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. మీడియా, ఆటోమొబైల్ రంగ షేర్లలో అమ్మకాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఫలితంగా ఆరంభంలో జోరు మీదున్న సూచీలు క్రమంగా నష్టాల్లోకి జారుకున్నాయి.

కంపెనీల త్రైమాసిక ఫలితాలు, కొనుగోళ్ల అండతో శుక్రవారం ఉదయం మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మార్కెట్ ఆరంభంలో సెన్సెక్స్ 250 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడ్ అయ్యింది. నిఫ్టీ కూడా 10,900 మార్క్ పైన కదలాడింది. యెస్ బ్యాంక్, రిలయన్స్ లాంటి షేర్లు రాణించడంతో తొలి సెషన్‌లో సూచీలు జోరుగా సాగాయి. అయితే ఆ తర్వాత మారుతి సుజుకీ, జీ ఎంటర్‌టైన్‌మెంట్, డిష్ టీవీ వంటి భారీ షేర్ల కౌంటర్లలో వెల్లువెత్తిన అమ్మకాల ముందు సూచీల జోరు నిలువలేదు.దీంతో ఒత్తిడికి గురైన సూచీలు మెల్లగా లాభాలను కోల్పోయి నష్టాల్లోకి జారుకున్నాయి. శుక్రవారం నాటి మార్కెట్ సెషన్ ముగిసే సమయానికి 169 పాయింట్లు దిగజారి 36,025 వద్ద, నిఫ్టీ 69 పాయింట్ల నష్టంతో 10,780 వద్ద ముగిశాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 71.19గా కొనసాగుతోంది.ఎన్ఎస్ఈలో భారతీ ఇన్‌ఫ్రాటెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యస్ బ్యాంక్, సిప్లా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు స్వల్పంగా లాభపడ్డాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లు భారీగా పతనమయ్యాయి. నిన్నటి ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేరు ధర 31 శాతం నష్టపోయింది. హీరోమోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు కుదేలయ్యాయి. అల్ట్రాటెక్ షేర్లు కూడా 6శాతానికి పైగా పతనమయ్యాయి.

కుప్పకూలిన జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లు

జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లు శుక్రవారం ఒక్కసారిగా కుప్పకూలాయి. ఆ కంపెనీ షేరు విలువ 30 శాతం పడిపోయి రూ. 326కు చేరుకుంది. జీ ప్రమోటర్ సుభాష్ చంద్ర తన వాటాను విక్రయించారన్న వార్తలే ఈ పరిస్థితికి కారణం. మీడియా వర్గాల కథనం ప్ర కారం.. కంపెనీలో సగం వాటాలను విక్రయించడం కోసం సోనీ పిక్చర్స్‌లో జీ ఎంటర్‌టైన్‌మెంట్ చర్చలు జరుపుతోంది. ఆ సంస్థ ప్రమోటర్, ఛైర్మన్ సుభాష్ ఈ వాటా అమ్మకంపై ఇప్పటికే యూకే, యూఎస్ కంపెనీలతో చర్చలు జరిపారు. ఆ వాటాను కొనుగోలు చేయడానికి మూడు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని సమాచారం. 2020 ఆర్థిక సంవత్సరం నాటికి జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఓవర్ ది టాప్(ఓటీటీ) సేవలను ప్రపంచ వ్యాప్తంగా అందించాలని భావిస్తోంది. ఇతర మార్కెట్లలోకి ప్రవేశించడాని కంటే ముందే జీ 5 ను పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో బలోపేతం చేయాలనుకుంటుంది. అయితే ఆ కంపెనీ షేర్లతో పాటు అనుబంధ కంపెనీలైన డిష్ టీవీ(17 శాతం), జీ మీడియా(11శాతం) షేర్లు కూడా పడిపోయాయి.

కొనసాగిన యస్ బ్యాంక్ షేర్ హవా...

ముంబయి: యస్ బ్యాంక్ షేర్ శుక్రవారం కూడా ర్యాలీని కొనసాగించింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే మరో 10శాతం పెరిగింది. అత్యధికంగా రూ.234 వద్దకు చేరింది. దీంతో మదుపరులు ఈ షేరు కౌంటర్లో లాభాల స్వీకరించడంతో షేరు ధర మళ్లీ నెమ్మదిగా తగ్గి మధ్యాహ్నం 2.35 సమయానికి 4.3శాతంతో రూ.224 వద్దకు చేరింది. గురువారం యెస్ బ్యాంక్ వారసుడిగా గిల్ నియామకం నేపథ్యంలో బ్యాంక్ షేరు దూసుకెళ్లింది. గురువారం ఒక్క రోజే ఇంట్రాడేలో 19 శాతం దూసుకెళ్లిన షేరు రూ.234.90 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 8.39 శాతం లాభంతో రూ.213.85 దగ్గర స్థిరపడింది. బ్యాంక్ మార్కెట్ విలువ రూ.3,839.42 కోట్లు పెరిగి రూ.49,460.42 కోట్లకు చేరింది.

కుప్పకూలిన మారుతీ సుజికీ షేర్లు



ముంబయి: కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ డిసెంబర్ త్రైమాసికానికి నిరాశజనక ఫలితాలను ప్రకటించింది. దీంతో శుక్రవారం ట్రేడింగ్‌లో షేరు ధర కుంగింది. శుక్రవారం ఈ సంస్థ రూ.1,489 కోట్ల లాభాన్ని ప్రకటించింది. గతేడాదితో పోలిస్తే ఇది 17శాతం తక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2018–19) మూడో త్రైమాసిక ఫలితాలను ఆటో రంగ దిగ్గజం మారుతీ సుజుకీ శుక్రవారం ప్రకటించింది. గత ఏడాది ఇదే క్వార్టర్‌లో ఆర్జించిన 17,99 కోట్ల రూపాయలతో పోలిస్తే ఈ క్యూ3లో రూ. 1489 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. దాదాపు రూ.1799కోట్ల లాభాలను ఆర్జించనుందని విశ్లేషకులు అంచనా వేశారు.

ఆదాయం మాత్రం చాలా నామామాత్రంగా 2 శాతమే పెరిగి రూ.19,668 కోట్లను నమోదు చేసింది. నిర్వహణ లాభం(ఇబిటా) 36 శాతం పడిపోయి రూ. 1930 కోట్లకు పరిమితమైంది. మార్జిన్‌లు 15.7 శాతం నుంచి 9.8 శాతానికి బలహీనపడ్డాయి. కమోడిటీల ధ రలు పెరగడం, ఫారెక్స్ నష్టాలు, మార్కెటింగ్ వ్యయాలు వంటి అంశాలు తమ లాభాలను దెబ్బతీసినట్లు కంపెనీ మార్కెట్ సమాచారంలో వెల్లడించింది. ఈ ఫలితాల నేపథ్యంలో మారుతీ షేరు దాదాపు 8 శాతం కుప్పకూలి 52 వారాల కనిష్టాన్ని నమోదు చేసింది.

ఆర్‌బీఐకి నోటీసులు ఇచ్చిన అత్యున్నత న్యాయస్థానం

ఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఆర్టీఐ దరఖాస్తు కింద కోరిన సమాచారం ఇవ్వకపోవడమే కోర్టు ఆగ్రహానికి కారణమైంది. కొన్ని బ్యాంకుల్లో జరిపిన తనిఖీలు, సహారా గ్రూపునకు చెందిన కంపెనీల్లో జరిగిన అవకతవలకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద ఓ దరఖాస్తుదారుడు కోరిన నివేదికలను ఇవ్వడానికి ఆర్‌బీఐ నిరాకరించింది. కోరిన సమాచారం ఇవ్వడానికి కేంద్ర బ్యాంకు నిరాకరించిందని దరఖాస్తుదారుడు వేసిన పిటిషన్ ఆధారంగా జస్టిస్ నాగేశ్వర్ రావు నేతృత్వంలోని ధర్మాసనం ఆర్బీఐకి నోటీసులు జారీ చేసింది.



ఏప్రిల్, 2011 నుంచి ఐసీఐసీఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐల్లో చేపడుతున్న తనిఖీల వివరాలను వెల్లడించాలంటూ 2015లో ముంబయికి చెందిన గిరిష్ మిట్టల్ తన దరఖాస్తులో కోరారు. అలాగే సహారా గ్రూప్, బ్యాంక్ ఆఫ్ రాజస్థాన్‌లో ఆర్బీఐ గుర్తించిన అవకతవకలకు సంబంధించిన కాపీలు ఇవ్వాలని కోరారు. అయితే అందుకు ఆర్బీఐ నిరాకరించింది. ఇది 'సమాచార నిరాకరణ' కిందికే వస్తుందని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన బ్యాంకులతో కేంద్ర బ్యాంకు ఎటువంటి అనుచితమైన సంబంధాలు నెరపరాదని గతంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన రూలింగ్ను పిటిషనర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

స్పోర్ట్స్

ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్స్‌లో స్పెయిన్ బుల్‌ను 'ఢీ' కొట్టనున్న జకోవిచ్



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్‌లో సెర్బియా ఆటగాడు నొవాక్ జకోవిచ్ ఫైనల్‌కు చేరుకున్నాడు. టాప్ సీడ్ జకోవిచ్ అద్భుతమైన ఆటతీరుతో ఫ్రెంచ్ ఆటగాడు 10 సీడ్ లూకస్ పౌలీపై తుఫానులా చెలరేగిపోయాడు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్స్‌లో జకోవిచ్ 6–0, 6–2, 6–2 తేడాతో పౌలీని ఓడించి ఫైనల్‌కు చేరువయ్యాడు. ఆదివారం జరుగనున్న ఫైనల్‌లో సెర్బియా ఆటగాడు జకోవిచ్ స్పెయిన్ బుల్‌ను ఢీకొట్టనున్నాడు. ఆరు సార్లు ఛాంపియన్ అయిన జకొవిచ్ సుమారు గంట 23 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో పూర్తిస్థాయి ఆధిపత్యం ప్రదర్శించాడు. కోర్టులో పాదరసంలా కదులుతూ ఎటాకింగ్ ఆట తీరుతో జకోవిచ్ పైచేయి సాధించాడు. జకోవిచ్ సెకండ్ మ్యాచ్ పాయింట్‌లో పౌలీని కోర్టులో ఫోర్ హ్యాండ్ షాట్లతో వరుస పాయింట్లు తెస్తూ కోలుకోనీయకుండా చేశాడు. . జకోవిచ్ ఏడోసారి మెల్‌బోర్న్ వేదికగా నాదల్‌ను ఢీ కొట్టనున్నాడు. గతంలో పోల్చితే సెమీఫైనల్‌తో పోలిస్తే మెరుగైన ప్రదర్శనను కనబర్చాడు. తన కెరీర్‌లో ఈ మ్యాచ్ గొప్ప మ్యాచ్‌లలో ఒకటిగా నిలుస్తుందని మ్యాచ్ అనంతరం జకోవిచ్ అన్నాడు. ఏడు సంవత్సరాల అనంతరం జకోవిచ్ 2వ సీడ్ నాదల్‌తో ఆదివారం జరుగనున్న ఫైనల్స్‌లో తలపడనున్నాడు. 2012లో జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్‌లో జరిగిన మ్యాచ్‌లో జకోవిచ్, నాదల్ తలపడ్డారు. ఈ మ్యాచ్ 5 గంటల 53 నిమిషాల పాటు జరిగింది. టెన్నిస్ చరిత్రలో ఇప్పటివరకూ ఇదే అత్యధిక సమయం పాటు జరిగిన మ్యాచ్‌గా రికార్డుల్లోకెక్కింది. ఈమ్యాచ్‌లో జకోవిచ్ , నాదల్‌ను ఓడించాడు. 2012లో జరిగిన ఫైనల్ మ్యాచ్ మళ్లీ పునరావృతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశాడు జకోవిచ్ . ఇప్పటి వరకూ జకోవిచ్ ఆడిన 27 మ్యాచ్‌ల్లో ఫ్రెంచ్‌కు చెందిన ఏ ఆటగాడి చేతిలో ఓటమి చెందలేదు. 2010లో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో ఫ్రెంచ్‌కు ఆటగాడు జో విల్‌ఫ్రైడ్ సోంగాను చివరిసారిగా జకోవిచ్ ఓడించాడు. పౌలీ రెండు బ్రేక్ పాయింట్లు సేవ్ చేసుకుని డబుల్స్ ఫాల్స్ చేసి 2–0 తో వెనుకబడ్డాడు. మెదటి సెట్‌ను 6–0తో ఓడించిన జకోవిచ్ రెండోసెట్‌లో 3–1 తో పోటీనిచ్చాడు. తర్వాత సర్వీస్ చేజిక్కించుకున్న పౌలీ 4–2తో చెలరేగాడు. సెకండ్‌సెట్ 33 నిమిషాల పాటు జరిగిన రెండోసెట్‌లో 6–2తో ఓడిపోయాడు. రెండు సెట్‌లు గెలిచి లీడ్‌లో ఉన్న జకోవిచ్ ఆఖరి సెట్‌లో విధ్వంసకర ఆటతో పౌలీని 6–2తో చిత్తుచేశాడు.

రెండో వన్డేలోనూ.. జోరు కొనసాగించేనా..?

- నేడు కివీస్‌తో భారత్ ఢీ
- స్పిన్ పిచ్‌పై తిప్పేదెవరు...
- ఫుల్ జోష్‌లో భారత్
- పట్టుదలతో బరిలోకి కివీస్
- జట్టులోకి రవీంద్ర జడేజా





మౌంట్ మాంగనూయి: కివీస్‌తో జరుగుతున్న 5 వన్డేల సిరీస్ లో భాగంగా నేడు భారత్, న్యూజిలాండ్‌తో రెండో వన్డే ఆడనుంది. మొదటి వన్డేలో ఘనవిజయం సాధించి మంచి జోష్‌లో ఉన్న భారత్ అదే ఉత్సాహంతో రెండో వన్డేలో బరిలోకి దిగబోతోంది. తొలి వన్డేలో బ్యాటింగ్‌లోనూ, బౌలింగ్‌లోనూ అద్భుతంగా రాణించిన కోహ్లి సేన రెండో వన్డేలో కూడా ఫార్ములా పునరావృతం చేయాలని భావిస్తోంది. ఇక భారత్ తో పోల్చుకుంటే కివీస్ జట్టు కాస్త బలహీనంగా కనిపిస్తోంది. ఎందుకంటే తొలి వన్డేలో బ్యాటింగ్‌లోనూ, బౌలింగ్‌లోనూ ధారుణంగా విఫలమైంది. దీంతో రెండో వన్డేలో ఎలాగైన గెలిచి పోరులో నిలవాలని పట్టుదలతో ఉంది.

పటిష్టంగా భారత్..

రెండో వన్డేకు భారత్ పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యింది, బే ఓవల్ మైదానం పూర్తిగా స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత యువ స్పిన్ ద్వయం యోజేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్‌లపై మరోసారి భారీ ఆశలు పెట్టుకుంది. ఎందుకంటే ఈ జోడీ సౌత్ ఆఫ్రికా సిరీస్‌ను గెలవడంతో కీలక పాత్ర పోషించారు. అందుకే ఈ ఇద్దరిని మ్యాచ్‌లో భారత్ తమ తురుపుముక్కగా వినియోగించకోనున్నారు. ఇక తొలి వన్డేలో రాణించి మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శిఖర్ ధావన్ ఈ మ్యాచ్‌లో కూడా రాణించాలనే పట్టుదలతో ఉన్నాడు. రోహిత్ శర్మ విఫలమైనా. బే ఓవల్ మైదానం చాలా చిన్నది కాబట్టి హిట్ మ్యాన్ 5 ఓవర్ల పాటు క్రీజులో నిలిస్తే కివీస్‌కు కష్టాలు తప్పవు, అంబటి రాయుడు కూడా పరుగుల వేటలో పడాలనే ఉత్సుకతతో ఉన్నాడు. దీనికి రెండో వన్డేని వేధికగా చేసుకోవాలని ఎదురు చూస్తున్నాడు. తర్వాతి స్థానాల్లో వచ్చే కోహ్లీ, ధోనీలు మంచి ఫామ్ లో ఉన్నారు కాబట్టి కివీస్‌తో పోల్చుకుంటే భారత్ చాలా ధృఢంగా గా కనిపిస్తోంది. స్పిన్‌కు అనుకూటించే పిచ్ కాబట్టి ఈ మ్యాచ్‌లో విజయ్ శంకర్‌ని పక్కన పెట్టి ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను బరిలోకి దింపనున్నాడు కోహ్లీ.



గెలవాలనే పట్టుదలతో కివీస్..

న్యూజిలాండ్ తొలి వన్డేలో తమ సొంత మైదానం, సొంత ప్రేక్షకుల మధ్య జరిగినా .. అన్ని విభాల్లోనూ..చతికిల పడి విమర్శలు ఎదుర్కొంది. చాలా చిన్నవిగా ఉండే మైదనాల్లో కివీస్ బ్యాట్స్‌మెన్స్ ఎప్పుడూ ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తూ ఉండే వారు. కానీ భారత్ రెండు విభాగాల్లోనూ వైఫల్యం చెందారు న్యూజిలాండ్ ఆటగాళ్లు. దీంతో రెండో వన్డేలో అన్ని విభాగాల్లోనూ రాణించి సీరీస్‌లో నిలవాలనే కసితో బరిలోకి దిగుతోంది కివీస్ జట్టు, ఓపెనర్‌గా మార్టిన్ గుప్టిల్. కొలిన్ మున్రో, సీనియర్ బ్యాట్స్‌మెన్ రాస్ టేలర్ రాణింపుపై గంపెడాశలు పెట్టుకుంది విలియమ్సన్ సేన . తొలి వన్డేలో కేన్ విలియమ్సన్ ఒంటరి పోరాటం చేసినా మిగతా బ్యాట్స్‌మెన్స్ నుంచి సహకారం లేకపోవడంతో స్వల్ప పరుగులకే కివీస్ చాపచుట్టేసింది. దీంతో ఈ మ్యాచ్‌లో తొలి వన్డేలో జరిగిన పొరపాట్లను మరోసారి పునరావృతం చేయకూడదని కివీస్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఈ మ్యాచ్‌లో కొలిన్ డి గ్రాండ్‌హోమ్‌ని ఆల్ రౌండర్‌గా రాణిస్తాడనే ఆశలో న్యూజిలాండ్ జట్టు ఉంది.

ఇండోనేషియా మాస్టర్స్ టోర్నీ సెమీస్‌లో సైనా నెహ్వాల్



- క్వార్టర్స్ నుంచి నిష్క్రమించిన సింధు, శ్రీకాంత్

జకార్తా: ఇండోనేషియా మాస్టర్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ సెమీఫైనల్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ విభాగంలో 8వ సీడ్ సైనా నెహ్వాల్ 21–7, 21–18 తేడాతో చో చువాంగ్‌ను మట్టికరిపించింది. సైనా మ్యాచ్‌ను జోరుగా ఆరంభించి విరామం సమయానికి 11–4 తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సెకండ్ గేమ్‌లో చో చువాంగ్ 8–4తో లీడ్ సాధించడంతో ఒక్కసారిగా పుంజుకున్న సైనా 12–12తో స్కోరును సమం చేసింది. తదుపరి జరగబోయే మ్యాచ్‌లో రెండుసార్లు కామన్ వెల్త్ గేమ్స్ ఛాంపియన్, చైనాకు చెందిన బింగ్‌జియావోతో తలపడనుంది. మరోవైపు మహిళల సింగిల్స్ విభాగంలో పీవీ సింధు ఈసీజన్‌లో తన తొలి టోర్నమెంటులో పాల్గొంది. స్పెయిన్‌కు చెందిన కరోలినా మారిన్ చేతిలో 11–21, 12–21 తేడాతో ఓటమి పాలైంది. ఒలింపిక్ ఛాంపియన్ మారిన్ 37 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో పీవీ సింధుకు అవకాశం ఇవ్వకుండా గట్టిపోటీనిచ్చింది. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగం రెండో క్వార్టర్ ఫైనల్స్‌లో కిడాంబి శ్రీకాంత్ ఏషియన్ గేమ్స్ ఛాంపియన్ జొనాథన్ క్రిస్టి చేతిలో 18–21, 19–21 తేడాతో పరాజయం పాలయ్యాడు.

మా దృష్టి ఆ ముగ్గురి పైనే: కివీస్ బౌలర్



మౌంట్ మాంగనూయి: శనివారం జరు గనున్న రెండో వన్డేలో టీమిండియా టాప్ ఆర్డర్‌ను త్వరగా పెవిలియన్ పంపించడమే తమ ప్రధాన లక్ష్యమని న్యూజిలాండ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ అన్నాడు. శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ఫార్మాట్లలో ఎలాంటి విధ్వంసం సృష్టించగలరో అందరికీ తెలుసని బౌల్ట్ చెప్పాడు. ఒక బౌలింగ్ విభాగంగా మేం ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను కకావికలం చేసి భారత మిడిలార్డర్స్‌పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నిస్తామని తెలిపాడు. బహుశా వారి రహస్యమూ ఇదే కావొచ్చునని చెప్పాడు. పది ఓవర్లలోపే మూడు వికెట్లు పడగొడితే టీమిండియా శిబిరంలో ఎంత ఒత్తిడి ఉంటుందో మాకు తెలుసన్నాడు. తొలి వన్డేలో ఓటమి తర్వాత మేమెక్కడ పొరపాటు చేశామో తెలుసుకున్నామన్నాడు. కొన్ని తప్పులను దిద్దుకునేందుకు బ్యాట్స్‌మెన్ ప్రయత్నిస్తున్నారు. బ్యాట్స్‌మెన్ వచ్చి నిలదొక్కుకొని భారీ లక్ష్యాలను నిర్దేశిస్తే ఆ తర్వాత ఏం జరుగుతుందో చూడొచ్చు అని బౌల్ట్ అన్నాడు. గతంలో తమ బ్యాట్స్‌మెన్ క్రీజులో నిలిస్తే భారీ స్కోర్లు చేశారని బౌల్ట్ గుర్తు చేశాడు. ఈ ఫార్మాట్లో ముందుగానే వికెట్లు చేజార్చుకుంటే పరిస్థితి ఘోరంగా ఉంటుందన్నాడు. మంచి భాగస్వామ్యాలు లభిస్తేనే చివరి ఓవర్లలో భారీ పరుగులు చేయొచ్చని వెల్లడించాడు. భారత జట్టులో అద్భుతమైన ఆటగాళ్లుఉన్నారని వారిని త్వరగా ఔట్ చేయడం కష్టమేనని పేర్కొన్నాడు. కాగా అందరూ మనుషులే కాబట్టి ఎక్కడో ఓ చోట తప్పు చేయకపోరని బౌల్ట్ తెలిపాడు.

Printed and Published By Chilappagari Laxmi Rajam, on behalf of Intercontinental Publications Private Limited, Printed at Intercontinental Publications Private Limited, Survey No .713/P, Dundigal Grama Panchayat, Qutubullapur Mandal, Medchal - Malkajgiri District 500043, Published at Plot No. 1267/A, Road No. 63/A, Jubilee Hills, HYDERABAD-500033, Telangana State. Editor: Chilappagari Laxmi Rajam, RNI NO: TELTEL /2018/75203, Ph: +91 40 2355 6603, Fax No. +91 4023556604, Toll Free: 1800 599 3399.